
గురువారం 23 ఏప్రిల్ 2026
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

కుల విద్వేషాలను రెచ్చగొట్టేలా
## సాక్షి ప్రసారాలు
కాపు సంఘాల ఆగ్రహం
కాకినాడ, కోనసీమ జిల్లాల ఎస్పీలకు ఫిర్యాదు
రాజమండ్రి పోలీస్ స్టేషన్‌లోనూ చర్యలు తీసుకోవాలని వినతి
- వివరాలు 11 లో..

# ఉత్తరాంధ్రకు మరో భారీ ప్రాజెక్ట్



గత ఏడాది నవంబర్‌లో విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రెన్యూ సంస్థతో ఎంఓయూ (ఫైల్ ఫోటో)

- రాంబిల్లిలో రెన్యువబుల్ విప్లవం
- రూ.5,400 కోట్లతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్
- 2,100 మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్
- నేడు శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు


ReNew

కూటమి ప్రభుత్వం రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీ ఉత్పత్తి సంస్థలకు పెద్దపీట వేస్తోంది. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకు స్థాపనతో ఉత్తరాంధ్రపై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పారి శ్రామిక వర్గాల్లో చర్చ జరిగింది. ఇప్పుడు అనకాపల్లి జిల్లా పేరు మరోసారి మార్మోగనుంది. రెన్యూవబుల్ రంగంలో భారీ పెట్టు బడులతో ఎనర్జీ ప్లాంట్ స్థాపించేందుకు ప్రముఖ రెన్యూ ఎనర్జ్ గ్లోబల్ సంస్థ ముందుకొచ్చింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో 6 గిగా వాట్లకు పైగా ఉత్పత్తి సామర్థ్యంతో రూ.5,400 కోట్ల పెట్టు బడులతో క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. సీఎం చంద్రబాబు గురువారం భూమి పూజ చేయనున్నారు.

3

# నెలరోజుల్లో పట్టాలెక్కాలి

- పీపీపీ మెడికల్ కాలేజీలు వేగవంతం కావాలి
- మొదటి దశ, రెండో దశలో 10 పూర్తికావాలి
- త్వరలో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ
- రాష్ట్రమంతటా శరవేగంగా సంజీవని ప్రాజెక్టు
- సంజీవని సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం
- అమరావతిలో నేచురోపతి సంస్థ కోసం
- కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయం





రాష్ట్రంలో పీపీపీ విధానంలో నిర్మించతలపెట్టిన మెడికల్ కాలేజీల పనులు నెలరోజుల్లో ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో బుధవారం సంజీవని ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సంజీవని ప్రాజెక్టు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

2

## శ్రీసిటీలో మరో లక్షన్నర మందికి ఉపాధి
విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
పారిశ్రామికవేత్తలతో సమావేశం
4



హత్యలు చేయడం, సాక్షుల మాయం
## వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య
- జగన్‌రెడ్డి రక్తచరిత్రకు మరో బీసీ బిడ్డ దస్తగిరి బలి
- వివేకా హత్య తరహాలోనే డ్రైవర్ చేసేందుకు కుట్ర
- బీసీ సంక్షేమ మంత్రి సవిత ధ్వజం

- వివరాలు 5 లో..



ఉద్యోగుల పాలిట
## రాక్షసుడు జగన్‌రెడ్డి
- ఆయన పాలనలోనే వెంకట్రామిరెడ్డి సస్పెండ్
- వైసీపీ జెండా పట్టుకుని ప్రచారం
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అశోక్‌బాబు

- వివరాలు 6 లో..

# కుటుంబ వ్యవస్థను కాపాడుకుందాం



- సంతానోత్పత్తి పెరిగేలా కార్యాచరణ
- 2.1 శాతం లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలి
- ఉమ్మడి-పెద్ద కుటుంబాలకు ప్రోత్సాహకాలు
- పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై సమీక్షలో చంద్రబాబు

సంతానోత్పత్తి రేటు 2.1 శాతానికి పెంచడానికి తగిన కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ విధానం అమలుపై అధికారులతో సమీక్షించారు. మన దేశ కుటుంబవ్యవస్థ పటిష్టంగా ఉంది..దీనిని కాపాడుకునేలా ఉమ్మడి-పెద్ద కుటుంబాలకు అధిక ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. జనాభా నిర్వహణ అంశాన్ని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు.

2

# సింగపూర్‌లో మంత్రుల బృందం పర్యటన

రాష్ట్ర అభివృద్ధి, సుపరిపాలనే ధ్యేయంగా సింగపూర్‌లో రెండోరోజు మంత్రుల బృందం పర్యటన కొనసాగింది. పాలనలో జవాబు దారీతనం, అత్యాధునిక నగరాల నిర్మాణం, శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై మంత్రులు లోతైన అధ్యయనం చేశారు. సింగపూర్ హోంమంత్రి షణ్ముగంతో భేటీ అయ్యారు. నేషన్ ఫస్ట్ గవర్నెన్స్, రాజకీయ జవాబుదారీతనంపై నిర్వహించిన శిక్షణలో పాల్గొన్నారు.



2



తూర్పు తీరానికి
## కార్గో రైల్ టెర్మినల్
- రామాయపట్నం పోర్టు సమీపంలో ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి
- రవాణా 45 శాతానికి పెంపే లక్ష్యం
- రైలు-రోడ్డు మార్గాల అనుసంధానంతో సరకు రవాణా సులభతరం

- వివరాలు 10 లో..



హంతకులకు రెడ్ కార్పెట్
## దళిత ద్రోహి జగన్‌రెడ్డి
- కాకినాడ వైసీపీ ఆఫీస్ ఎదుట దళిత సంఘాల ఆందోళన
- సుబ్రహ్మణ్యం హత్యకేసు నిందితులకు కొమ్ముకాస్తున్నారు
- సాక్షులను బెదిరిస్తున్న అనంతబాబు అరెస్టుకు డిమాండ్

- వివరాలు 10 లో..

చైతన్యరథం

# సంతానోత్పత్తి పెరిగేలా కార్యాచరణ

- 2.1 శాతం లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలి
- ఉమ్మడి-పెద్ద కుటుంబాలకు ప్రోత్సాహకాలు
- కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలి
- పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై సమీక్షలో చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): జనాభా నియంత్రణ నుంచి జనాభా సంరక్షణ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ విధానం అమలుపై అధికారులతో బుధవారం సమీక్షించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 2.1 శాతం నుంచి 1.5కి తగ్గిందని అధికారులు వివరించారు. అత్యధికంగా కడప జిల్లాలో 1.99 ఫెర్టిలిటీ రేటు ఉంటే, అత్యల్పంగా 1.32 విశాఖపట్నంలో నమోదైందని ముఖ్యమంత్రికి వివరించారు. సంతానోత్పత్తి రేటు 2.1 శాతానికి పెంచడానికి తగిన కార్యాచరణ చేపట్టాలని, ఆ దిశగా లక్ష్యం పెట్టుకుని ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా చంద్రబా బు దిశానిర్దేశం చేశారు. తల్లికి వందనం పాపులేషన్ మేనేజ్‌మెంట్ కార్యక్రమంలో భాగమేనని చెప్పారు. మన దేశ కుటుంబవ్యవస్థ పటిష్టంగా ఉంది..దీనిని కాపాడుకునేం దుకు మైక్రో ఫ్యామిలీ సంస్కృతి విస్తరించకుండా చూడాలని సూచించారు. ఉమ్మడి-పెద్ద కుటుంబాలకు అధిక ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. జనాభా నిర్వహణ అంశాన్ని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్‌తో పాటు.. ప్రజారోగ్య రక్షణకు కార్యాచరణ చేపట్టాలన్నారు. అలాగే సమతుల్య ఆహారం తీసుకోకపోవ డం వల్ల ఎక్కువ మంది అనారోగ్యం పాలవుతున్నారని, పోషకాహారం-ప్రివెంటివ్ హెల్త్‌పై దృష్టి పెట్టేలా చూడాలని సూచించారు. ఆయుర్వేద, నేచురోపతి చికిత్సా విధానాలను కూడా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా ఆస్పత్రులకు వచ్చిన రోగులకు వారి రికార్డుల ఆధారంగా డైట్ ప్యాట్రన్, పోషకాహారం అందించా లని స్పష్టం చేశారు. ఈ సమీక్షకు వైద్య ఆరోగ్య శాఖ, ఆర్థిక, స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు శాఖ, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## నెలరోజుల్లో పట్టాలెక్కాలి



- పీపీపీ మెడికల్ కాలేజీలు వేగవంతం కావాలి
- మొదటి దశ, రెండో దశలో 10 పూర్తికావాలి
- త్వరలో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ
- రాష్ట్రమంతటా శరవేగంగా సంజీవని ప్రాజెక్టు
- సంజీవని సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం
- అమరావతిలో నేచురోపతి సంస్థ కోసం
- కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన మెడకల్ కాలేజీల పనులు నెలరోజుల్లో ప్రారంభించేలా ఆయా సంస్థలకు అప్పగించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో బుధవారం సంజీవని ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వ హించారు. ముందుగా ఫేజ్ 1లోని నాలుగు మెడికల్ కాలేజీలు మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని పనులు మొదలు పెట్టాలని స్పష్టం చేశారు. అలాగే ఫేజ్ 2లో అమలాపురం, బాపట్ల,పెనుకొండ,నర్సీపట్నం, పాలకొల్లు, పార్వతీపురం మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే 7 పిల్లర్లతో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ 2026-31 త్వరలోనే తీసుకురావాలని నిర్దేశించారు. ఇందులో భాగంగా మెడికల్ కాలేజీలు, మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్,మెడ్‌టెక్ ఉత్పాదనలు, స్టార్టప్-ఇన్నోవేషన్, మెడికల్ టూరిజం కింద ఇంటిగ్రేటెడ్ వెల్‌నెస్ ఫెసిలిటీస్ అందించడం, స్కిల్లింగ్, అమరావతి-వీఈఆర్‌లో మెడిసిటీలు ఏర్పాటు చేయాలన్నారు. అమరావతిలో నేచరోపతి సంస్థ కేంద్ర నెలకొల్పేలా ఆయుష్‌శాఖ మంత్రిత్వశాఖకు లేఖ రాయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు.

### సంజీవని ప్రాజెక్టు ద్వారా లక్ష మందికి పైగా సేవలు

ప్రజలకు వైద్య ఖర్చులు భారం తగ్గించేలా ప్రివెంటివ్ హెల్త్ విధానం, సిటిజెన్ హెల్త్ స్క్రీనింగ్‌పై దృష్టిపెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. ఇందుకోసం పబ్లిక్ హెల్త్ డేటాను వినియోగించుకోవాలన్నరు. సంజీవని ప్రాజెక్టు కింద ఇప్పటి వరకు 1.08 లక్షల మందికి వైద్య సేవలు పొందారని, 2.8 లక్షల మందికి మందులు పంపిణీ చేయగా, 19వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సంజీవని ప్రాజెక్టు వేగంగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ సేవలు డిజిటలైజ్ చేసినా క్షేత్రస్థాయిలో సిబ్బంది ఆశించిన స్థాయిలో పనిచేయకుంటే ఫలితాలు రావని తెలిపారు. దీనిపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజారోగ్య రక్షణకు సంబంధించి ప్రచారం జరగడం లేదని.. ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గించుకునేందుకు అవకాశం కలుగుతుందని స్పష్టం చేశారు. అనీమియా, డయాబెటిస్ వంటి వ్యాధులు నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షలో వైద్య ఆరోగ్యశాఖ, ఆర్థిక, స్వర్ణ గ్రామ- స్వర్ణ వార్డు శాఖ, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నాదెండ్ల భాస్కరరావు మృతి
## సీఎం చంద్రబాబు, పవన్, లోకేష్ సంతాపం



అమరావతి(చైతన్యరథం): మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు కన్నుమూశారు. నెలరోజులుగా ఆయన హైదరాబాద్ కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సంతాపం తెలిపారు. నాదెండ్ల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భవవంతుణ్ని ప్రార్థించారు. సీఎం చంద్రబాబు భాస్కరరావు తనయుడు, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు.

## సింగపూర్‌లో రెండోరోజు మంత్రుల బృందం

- ఆ దేశ హెూంమంత్రి షణ్ముగంతో భేటీ
- నేషన్ ఫస్ట్ గవర్నెన్స్‌పై శిక్షణకు హాజరు
- సుపరిపాలన, ఆధునిక నగరాలపై అధ్యయనం

సింగపూర్: రాష్ట్ర అభివృద్ధి, సుపరిపాలనే ధ్యేయంగా సింగపూర్‌లో పర్యటిస్తున్న రాష్ట్ర మంత్రుల బృందం రెండో రోజు పర్యటన అత్యంత కీలకమైన అంశాల చుట్టూ సాగింది.పాలనలో జవాబుదారీతనం, అత్యాధునిక నగరాల నిర్మాణం, శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై మంత్రులు లోతైన అధ్యయనం చేశారు. ముందుగా మంత్రులు నారాయణ,అచ్చెన్నాయుడు,అనిత, బి.సి. జనార్ధన్‌రెడ్డి,అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్‌ల బృందం ఉదయం సింగపూర్ హోంమంత్రి షణ్ముగంతో భేటీ అయ్యారు. దేశ ప్రయోజనాలే పరమావధిగా సాగే పాలన (నేషన్ ఫస్ట్ గవర్నెన్స్), రాజకీయ జవాబుదారీతనంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అంతా ఒకే తాటిపైకి వచ్చి సమన్వయంతో ప్రజలకు సేవలను ఎలా అందించాలనే అంశంపై చర్చించారు.

### 'సింగపూర్ సిటీ గ్యాలరీ' సందర్శన

మధ్యాహ్నం మంత్రుల బృందం 'సింగపూర్ సిటీ గ్యాలరీ'ని సందర్శించింది. కేవలం 50 ఏళ్ల కాలంలో సింగపూర్ ఒక చిన్న ద్వీపం నుండి గ్లోబల్ సిటీగా ఎలా రూపాంతరం చెందిందో తెలియజేసే మోడల్స్, భవిష్యత్తు ప్రణాళికలను వారు ఆసక్తిగా గమనించారు. అనంతరం 'సింగపూర్ కో-ఆపరేషన్ ఎంటర్‌ప్రైజ్' ఆధ్వర్యంలో గవర్నెన్స్ ఎక్సలెన్స్ ప్రోగ్రాంపై మంత్రులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అలాగే సింగపూర్ ప్రధాని స్ట్రాటజీ గ్రూపులో భాగమైన 'సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ ఫ్యూచర్స్' సంస్థను సందర్శించి భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ముందే అంచనా వేసి విధానాల ను ఎలా రూపొందించాలో తెలుసుకున్నారు. చివరగా నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ (ఎన్‌యూఎస్) విభాగంలో మంత్రు లు పర్యటించారు. సింగపూర్‌లో ఆధునిక నగరాల అభివృద్ధి, భవిష్యత్తు సవాళ్లపై సింగపూర్ సిటీస్ పనిచేస్తోంది. ఆధునిక నగరాల అభివృద్ధి, భూ వినియోగం, పట్టణ ప్రణాళికలో పాటించా ల్సిన దీర్ఘకాలిక వ్యూహాలపై అక్కడి ప్రతినిధులు మంత్రులకు వివరించారు.



# ఉత్తరాంధ్రకు మరో భారీ ప్రాజెక్ట్

- రాంబిల్లిలో రెన్యువబుల్ విప్లవం
- రూ.5,400 కోట్లతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్
- 2,100 మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్
- నేడు శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): పారిశ్రామిక రంగంలో అనకాపల్లి జిల్లా పేరు మరోసారి మార్మోగనుంది. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనతో ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామిక వర్గాల్లో జిల్లాపై జరిగిన చర్చ ఇప్పుడు మరోసారి ప్రస్తావనకు రానుంది. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు రెన్యూవబు ల్ ఎనర్జీ ఉత్పత్తిపై ఫోకస్ పెడుతున్న క్రమంలో ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీ ఉత్పత్తి సంస్థలకు పెద్దపీట వేస్తోం ది. ఈ క్రమంలో రెన్యూవబుల్ రంగంలో భారీ పెట్టుబడులతో ఎనర్జీ ప్లాంట్ స్థాపించేందుకు ప్రముఖ రెన్యూ ఎనర్జ్ గ్లోబల్ సంస్థ ముందుకొచ్చింది. క్లీన్ ఎనర్జీ రంగంలోని ప్రధాన సంస్థల్లో ఒకటి గా ఉన్న రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఇప్పటికే దేశంలో 19.2 గిగావాట్ల సామర్థ్యంతో వివిధ ప్రాంతాల్లో క్లీన్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రముఖ స్థానంలో ఉంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ 6 గిగా వాట్లకు పైగా ఉత్పత్తి సామర్థ్యంతో క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. దీంట్లో భాగంగా ఆ ప్లాంట్‌కు భూమిపూజ గురువారం జరగనుం ది. ముఖ్యమంత్రి చంద్రబాబు భూమిపూజ చేయనున్నారు. మొత్తం గా రూ.5,400 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేయబోయే సంస్థ కు భూమిపూజ చేపట్టడంతో అనకాపల్లి జిల్లా అభివృద్ధికి కీలక అడుగులు పడనున్నాయి. డీకార్బనైజేషన్ రంగంలో ముందంజలో ఉన్న ఈ సంస్థ.. సుమారు రూ.4,200 కోట్ల పెట్టుబడితో 6 గిగా వాట్ల సామర్థ్యం గల సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. దీంతో పాటు మరో రూ. 1,200 కోట్ల వ్యయంతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూ వబుల్ పవర్ ప్రాజెక్ట్‌ను నిర్మించనుంది. ఈ రెండు ప్రాజెక్టులు వచ్చే రెండేళ్లలో పూర్తి కానున్నాయి.




### త్వరలో రాయలసీమలో మరో భారీ ప్లాంట్

రెన్యూ సంస్థ నిర్మించే సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్టుల ద్వారా సుమారు 2,100 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. దీంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు లభించనున్నా యి. రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీని భారీఎత్తున ఉత్పత్తి చేయాలనే లక్ష్యం తో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళు తున్నారు. ఇంధన రంగం బలోపేతమైతే పారిశ్రామిక, వ్యవసాయ, సేవా రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఏపీని రెన్యువబుల్ ఎనర్జీకి కేంద్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారు. గతేడాది నవంబర్‌లో విశాఖపట్నంలో జరిగిన సీఐఐ పార్టనర్ సమ్మిట్‌కు హాజరైన రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రాష్ట్రంలో దశలవారీగా రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెడతామని ప్రకటించింది. దీంట్లో భాగంగా అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు పనులను ప్రారంభించ నుండగా... త్వరలోనే సుమారుగా రూ.22,000 కోట్లతో దేశం లోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులలో ఒకదాన్ని అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ప్రక్రియ చేపట్టనుంది. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడే 2015లో కళ్యాణదుర్గంలో విండ్ ప్రాజెక్ట్‌తో రాష్ట్రంలోకి రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ అడుగుపెట్టింది. 717 మెగావాట్ల విండ్, 60 మెగావాట్ల సోలార్ ఎనర్జీ సామర్థ్యంతో ఏపీలోని రెన్యూ ఎనర్జీ గ్లోబల్ ప్లాంట్లు ఇప్పటికే పని చేస్తున్నాయి.

### ఉత్తరాంధ్రలో అభివృద్ధి జోరు.. పెట్టుబడుల హోరు

కూటమి ప్రభుత్వం వచ్చాక ఉత్తరాంధ్రకు పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే ఆర్సెలార్ మిట్టల్, కాగ్నిజెంట్‌కు వంటి ప్రముఖ సంస్థలకు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభమ య్యాయి. టీసీఎస్ ఇప్పటికే కార్యకలాపాలను ప్రారంభించింది. ఈ నెలలోనే అతిపెద్ద అంతర్జాతీయ పెట్టుబడి గూగుల్ సంస్థకు శంకుస్థాపన చేయనున్నారు. సాఫ్ట్‌వేర్, ఎనర్జీ, స్టీల్, మెడ్ టెక్, ఫార్మా వంటి రంగాల్లో ఉత్తరాంధ్ర ప్రాంతం భారీగా పెట్టుబడు లను ఆకర్షిస్తోంది. అలాగే భోగాపురం ఎయిర్‌పోర్టు త్వరలో అందుబాటులోకి రానుంది. మరోవైపు పర్యాటకంగా.. ఆధ్యాత్మి కంగా కూడా ఉత్తరాంధ్రలో అభివృద్ధి పెద్దఎత్తున చోటు చేసుకుంటోంది.

### నేడు ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి జెడ్.చింతువకు బయలుదేరి వెళతారు. 11.10 గంటలకు రెన్యూ గ్లోబల్ ఎనర్జీ సంస్థ శంకుస్థాపనలో కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమాన్ని ముగించుకుని మధ్యా హ్నం 02.35 గంటలకు అమరావతి చేరుకుంటారు.

# కంచాలమ్మ గండి చెరువు పునరుద్ధరించాలి

- జలధార జలహారతితో చర్యలు చేపట్టాలి
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశం
- మాండవ్య నది అభివృద్ధిపై దిశానిర్దేశం



రాయచోటి(చైతన్యరథం): జిల్లాలో జలవనరుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "జలధార జలహారతి" కార్యక్రమానికి భాగంగా రాయచోటిమండలం ఎగువ అబ్బవరం వద్ద ఉన్న కంచాలమ్మ గండి చెరువును బుధవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఇరిగేషన్, డ్వామా అధికారులతో కలిసి సందర్శించారు. మాండవ్య నది నుంచి చెరువుకు వచ్చే నీటి ప్రవాహ మార్గాన్ని పరిశీలించి ప్రస్తుత పరిస్థితులపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాండవ్య నదిని పూర్తిగా శుభ్రపరిచి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టా లని సూచించారు. నదిలో అవసరమైన ప్రదేశాల్లో కొత్త చెక్ డ్యాములు నిర్మించడం, ఇప్పటికే దెబ్బతిన్న చెక్‌డ్యామ్‌లను మరమ్మతులు చేయడం ద్వారా నీటి నిల్వ పెంపుతో పాటు భూగర్భ జలాల స్థాయిని గణనీయంగా పెంచవచ్చని పేర్కొన్నారు. కంచా లమ్మ గండి చెరువుకు నీరు చేరే సప్లై ఛానల్‌ను సరిచేసి ఎక్కడైనా అడ్డంకులు ఉన్నా తొలగించి నీటి ప్రవాహం నిరంతరంగా ఉండే లా చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువు పునరుద్ధరణతో పరిస ర ప్రాంతాల్లో వ్యవసాయానికి ఊతం లభించడంతో పాటు తాగు నీటి సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా మాండవ్య నదిని కేవలం నీటి వనరుగా మాత్రమే కాకుండా అందంగా తీర్చిదిద్దేలా బ్యూటిఫికేషన్ కార్యక్ర మాలు చేపట్టాలని మంత్రి సూచించారు. గాలివీడు రింగ్ రోడ్ సమీపంలో ఉన్న ట్యాంకును కూడా కలెక్టర్‌తో కలిసి మంత్రి పరిశీలించి, నీటి ప్రవాహ పరిస్థితులను అంచనా వేసి తీసుకోవా ల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. మంత్రి సూచనల మేరకు చేపట్టాల్సిన అన్ని పనులపై సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసి తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జలధార కార్యక్రమాన్ని ఫలితాల ఆధారితంగా విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో ఇరిగేషన్, డ్వామా, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# శ్రీసిటీలో మరో లక్షన్నర మందికి ఉపాధి

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పారిశ్రామికవేత్తలతో సమావేశం

సత్యవేడు/శ్రీకాళహస్తి(చైతన్యరథం): రానున్న రోజుల్లో శ్రీసిటీ లో మరో 1.50 లక్షల మందికి ప్రత్యక్షంగానే ఉపాధి అవకాశాలు వస్తాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నా రు. నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాతోనే పారిశ్రా మికాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పరిశ్రమలను ప్రోత్సహిం చడంతో పాటు వాటికి అవసరమైన సరిపడా విద్యుత్‌ను అంది స్తోందని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రెండురోజుల పర్యటనలో భాగంగా బుధవారం ముందుగా సత్యవేడు నియోజక వర్గంలోని రాచెర్ల, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తూకివాకంలో సబ్‌స్టేషన్లను ప్రారంభించారు. శ్రీసిటీలో పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తూ వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో దేశంలోనే ప్రసిద్ధ పారిశ్రామిక హబ్‌గా శ్రీసిటీ అభి



వృద్ధి చెందుతుండటంపై హర్షం వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో శ్రీసిటీలో వచ్చిన కొత్త పరిశ్రమలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం 31 దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు ఇక్కడ పెట్టుబ డులు పెట్టారని, తద్వారా 70 వేల మందికి పైగా ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో శ్రీసిటీ ద్వారా సుమారు 1.50 లక్షల మందికి ప్రత్యక్షంగానే ఉపాధి లభిస్తుందని వెల్లడించారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం విద్యుత్ రాయితీలను ఇస్తుం దని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో దేశంలోనే తొలిసారిగా విద్యుత్ చార్జీలను 'ట్రూ డౌన్' చేశామని గుర్తుచేశారు. ట్రూ అప్ అనేది లేకుండా వచ్చే ఎన్నికలకు ముందే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని, ఆ తర్వాతే ఎన్నికలకు వెళతామని తెలిపారు. విద్యుత్ శాఖ నుంచి ఎలాంటి మద్దతు కావాలన్నా అందిస్తామని భరోసా ఇచ్చారు. శ్రీసిటీకి కొత్త సబ్‌స్టేషన్ కేటా యించడంపై పారిశ్రామికవేత్తలు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీసిటీ పరిధిలో నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేస్తున్నామని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశం కర్ లోతేటి వెల్లడించారు. శ్రీసిటీకి అంతరాయం లేని విద్యుత్తును సరఫరా చేయడమే ధ్యేయంగా చర్యలు చేపడుతున్నామని వివరిం చారు. అంతేకాకుండా శ్రీసిటీలో నూతనంగా మరో సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి, సత్యవేడు టీడీపీ ఇన్‌చార్జ్ కూరపాటి శంకర్‌రెడ్డి, విద్యుత్‌శాఖ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఐదు లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే లక్ష్యం



- ఎస్‌హెచ్‌జీ సభ్యులందరికీ బీమా భరోసా
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి (చైతన్యరథం): 2026-27 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో ఐదు లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. విజయవాడలోని 'సెర్ప్' రాష్ట్ర కార్యాలయంలో 'సెర్ప్' కార్యక్రమాల అమలుపై బుధవారం సాయంత్రం జరిగిన సమీక్షలో మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం గ్రామస్థాయిలో ఈనారీలు, వీవోఏల ద్వారా ప్రతి సంఘ సభ్యురాలు చేపట్టబోయే జీవనోపాధి కార్యక్రమ వివరాలు, దానికి అవసరమైన పెట్టుబడి వివరాల సేకరణ ప్రక్రియ త్వరగా పూర్తిచేసి ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన వారికి చేయూత ఇచ్చేలా ప్రణాళిక రచించాలని సూచించారు. ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన పెట్టుబడిని బ్యాంకులు స్త్రీ నిధి, ఉన్నతి, సీఐఎఫ్, పీఎఫ్ఎంఈ, పీఎంఈజీపీ ద్వారా సమకూర్చేలా వార్షిక రుణ, పెట్టుబడి ప్రణాళిక తయారు చేయాలని మంత్రి ఆదేశాలిచ్చారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (SERP), స్వయం సహాయక సంఘాల (SHG) సభ్యులు, వారి కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా 'ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన' (PMJJB), ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన' (PMSBY) మరింత వేగంగా అమలు చేయాలన్నారు. ప్రస్తుతం గ్రామ సంఘాల సహాయకులు నమోదు చేస్తున్న డేటాలో స్పష్టత పెంచేందుకు, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి నుంచి అధికారిక సమాచారాన్ని సేకరించి సెర్ప్ పోర్టల్‌తో అనుసంధా నం చేయాలని మంత్రి సూచించారు. ఈ ప్రక్రియలో బీమా గురించి పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయన్నా రు. సభ్యులు మృతిచెందినప్పుడు అవ గాహన లేక కుటుంబాలు క్లెయిమ్ పొందలేక పోతున్నాయన్నారు. ఇకపై ఎవరైనా సభ్యులు మృతి చెందితే గ్రామ సంఘం ప్రతినిధులు, వీవోఏ వెంటనే ఆ ఇంటిని సందర్శించి బ్యాంకులో క్లెయివమ్ దరఖాస్తు చేసి ఆ కుటుం బానికి సాయం అందేలా చర్యలు తీసు కోవాలన్నారు. బీమా ప్రయోజనాలు లబ్ధిదారులకు సకాలంలోఅందేలా సెర్ప్ ప్రత్యేక ప్రామాణిక విధానం రూపొం దించి క్లెయిమ్ పోజిషన్‌ను పర్యవేక్షించా లన్నారు.ఈ పద్ధతిలో ప్రతి పేద కుటుం బానికి బీమా రక్షణ కల్పించడంతోపాటు ఆపదలో వారికి ఆర్థికంగా అండగా నిలవాలన్నారు. ఎన్‌పీఎస్ లైట్-స్వావ లంబన్ పథకంలో సభ్యులుగా ఉండి, 60ఏళ్లు నిండిన చందాదారులకు పెన్షన్ నిధుల రీఫండ్ వేగంగా ఇచ్చేలా చూడాలని సెర్ప్ అధి కారులకు మంత్రి సూచించారు. గత సంవత్సరం లక్ష్యాలు సాధించిన సిబ్బం దిని ఆయన అభినందించారు. వార్షిక రుణ, పెట్టుబడి ప్రణాళిక పోస్టర్‌ను మంత్రి శ్రీనివాస్ ఆవిష్కరించారు. సమా వేశంలో సెర్ప్‌సెక్రటరీ-సీఈవో వాకాటి అరుణ, అడిషనల్ సీఈవో శ్రీరాములు నాయుడు, స్త్రీ నిధి ఎండీ హరిప్రసాద్, ఇతర డైరెక్టర్లు, అడిషనల్ డీపీఎంలు, స్త్రీ నిధి డీజీఎంలు పాల్గొన్నారు.

### బాలల హక్కుల పరిరక్షణలో కమిషన్‌కు

# పూర్తిస్థాయి సహకారం అందిస్తాం

### మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



అమరావతి (చైతన్యరథం): బాలల హక్కుల పరిరక్షణలో కమిషన్‌కు పూర్తి స్థాయి సహాయసహకారాలు అందిస్తామని మహిళ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. నూతనం గా బాధ్యతలు స్వీకరించిన ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్, సభ్యులు మంత్రిని బుధవారం అమరావతి సచివాలయంలో కలిశారు. ఈసందర్భంగా కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు... సభ్యులు పి.నాగమానస, కేజీ పద్మలత, మందాల గంగ సూర్యనారాయణ, చల్లా మధుసూదనరావులను మంత్రికి పరిచయం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ హక్కుల కోసం అడగ లేని బాలల తరపున కమిషన్ నిస్వార్థంగా పనిచేయాల ని సూచించారు. ప్రభుత్వం బాలల సంక్షేమానికి, హక్కుల రక్షణకు ఎనలేని కృషి చేస్తోందని తెలిపారు. కమిషన్ విధి నిర్వహణకు ప్రభుత్వపరంగా అన్ని విధాలా సాయం అందిస్తామన్నారు. ఈ భేటీలో శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి సూర్యకుమారి, కమిషన్ సెక్రటరీ ఉమాదేవి పాల్గొన్నారు.

## సంద్రంలోకి తాబేలు పిల్లల విడుదల

సూళ్లూరుపేట(చైతన్యరథం): శ్రీహరికోట తీరానికి సమీపం లో నవాబుపేట వద్ద ఆలివ్ రిడ్లీ తాబేళ్ల పిల్లలను సముద్రంలోకి విడుదల చేశారు. తిరుపతి అటవీ సంరక్షణ అధికారి సి.సెల్వం, సూళ్లూరుపేట డీఎఫ్‌వో హారిక ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించే అలీవ్ రిడ్లీ సముద్ర తాబేళ్ల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శ్రీనివాసపురం, వైట్‌కుప్పం, పూడి కుప్పం, నవాబు పేట, కొండూరుపాలెం ప్రాంతాల్లో మొత్తం 5 సముద్ర తాబేళ్ల రక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ తాబేళ్లు తీర ప్రాంతాల్లో పెట్టే గుడ్లను సేకరించి రక్షణ కేంద్రాల్లో కృత్రిమంగా పొదిగించి సముద్రంలో పిల్లలను వదులుతున్నట్లు తెలిపారు. షార్ కంట్రోలర్ రమేష్‌బాబు, ఫారెస్ట్ అధికారి అమితన్ మోహంతి, పులికాట్ రేంజర్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## హత్యలు చేయడం, సాక్షులను మాయం చేయడం

# వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య

- జగన్‌రెడ్డి రక్త చరిత్ర రాజకీయాలకు మరో బీసీ బిడ్డ దస్తగిరి బలి
- నమ్మిన వారినే బలి తీసుకోవడంలో జగన్ రెడ్డి పాత్రే ప్రథమం
- జగన్ మేనమామకు ప్యాలెస్ కట్టించి ఇచ్చినందుకే దస్తగిరిని హతమార్చారు
- వివేకా హత్య కేసు తరహాలోనే దస్తగిరి హత్యను కూడా డైవర్ట్ చేసే కుట్ర
- మహిళల పసుపు, కుంకుమలతో ఆడుకోవడం జగన్‌రెడ్డికి అలవాటుగా మారింది
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

మంగళగిరి (చైతన్యరథం): గత మూడు రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది... అధికారం కోసం జగన్మోహన్ రెడ్డి ఎంతటి దారుణానికైనా ఒడిగడతాడని మరోసారి రుజువైంది... అని బీసీ సంక్షేమ, చేనేత, టెక్స్‌టైల్స్ శాఖల మంత్రి సవిత అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. .. 'పెద్ద దస్తగిరి బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి. అత్యంత సన్నిహితుడిగా, బినామీగా ఉన్న దస్తగిరిని ఈ రోజు జగన్‌రెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం బలి తీసుకున్నాడు. తన అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి, అధికారాన్ని నిలబెట్టుకోవడానికి జగన్ రెడ్డి సొంత మనుషులనే వాడుకుని వదిలేస్తారనే దానికి ఈ హత్యే నిదర్శనం. గతంలో తండ్రి శవం పక్కన ఉండగానే ముఖ్యమంత్రి కుర్చీ కోసం సంతకాలు చేయించుకున్న చరిత్ర జగన్‌ది. గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించి సొంత బాబాయినే హతమార్చారు. ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి 'డోర్ డెలివరీ' చేసిన అరాచకాన్ని రాష్ట్రం మర్చిపోలేదు. దళిత వ్యక్తి సింగయ్య కూడా జగన్ కారు కిందే బలైపోయారు. అమర్నాథ్ గౌడ్ నుంచి దస్తగిరి వరకు.. బీసీలను కేవలం తమ అక్రమాలకు వాడుకుని, అవసరం తీరాక అడ్డుతొలగించుకోవడం జగన్ రెడ్డికి అలవాటుగా మారింద'ని విమర్శించారు.

### జగన్‌కు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఏమీ తెలియదు

'శివుని ఆజ్ఞ లేనిదే చీమ కూడా కుట్టదు అంటారు.. అలాగే తాడేపల్లి ప్యాలెస్ ఆదేశం లేనిదే ఈ హత్య జరగదు. జగన్ రెడ్డి మేనమామకు భూములను గిఫ్ట్‌గా ఇచ్చిన చోటే దస్తగిరి బలి కావడం వెనుక పెద్ద కుట్ర ఉంది. అక్రమ లే-అవుట్లు, ప్రభుత్వ భూముల కబ్జాల్లో జగన్ రెడ్డి పాత్ర ప్రథమం. ఈ హత్య కేసులో ఎంతటి పెద్దవారన్నా సరే వదిలే ప్రసక్తే లేదు. వైసీపీ కార్యకర్తలారా.. మీరు ఒక విషనాగు పడగ నీడలో ఉన్నారు. మీ పార్టీ గుర్తు ఇప్పుడు 'ఫ్యాన్' కాదు, అది 'గొడ్డలి'గా మారిపోయింది. జగన్ రెడ్డికి కుర్చీ దోచుకోవడం, దాచుకోవడం తప్ప మరేమీ తెలియదు. రేపు మీ పరిస్థితి కూడా ఇంతే కావచ్చు, కాబట్టి ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించండి. జగన్మోహన్ రెడ్డి తన అధికారం కోసం, అక్రమ ఆస్తుల కోసం సొంత మనుషులనే బలిపీఠం ఎక్కిస్తున్నారు' అని మంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



దస్తగిరి హత్య వెనుక ఉన్న దారుణాలను, జగన్ రెడ్డి అనుసరిస్తున్న 'శవ రాజకీయాలను' ఎండగట్టారు. దస్తగిరి భార్య రమణమ్మ ఈరోజు కన్నీరుమున్నీరవుతోంది. 'జగన్ రెడ్డి ఏ అరాచకం చేయమంటే అది చేశాం, వందల కోట్లు దోచిపెట్టాం.. కానీ చివరికి నా భర్త శవాన్ని నాకు గిఫ్ట్‌గా పంపాడు ఈ నీచుడు' అని ఆమె అంటుంటే వినేవారికి కడుపు తరుక్కుపోతోంది. జగన్ రెడ్డికి నమ్మిన బంటుగా ఉండి వివేకా హత్య కేసులో కీలక సాక్షిగా ఉన్న దస్తగిరిని అడ్డుతొలగించుకోవడం వెనుక ఉన్న కుట్ర ఏంటో అందరికీ అర్థమవుతోంది. దస్తగిరి ఇంట్లో తనిఖీలు చేస్తే సుమారు 100 కోట్ల అక్రమ ఆస్తులు బయటపడ్డాయి. ఒక సామాన్య బీసీ వ్యక్తికి ఇన్ని వందల కోట్లు ఎక్కడివి? అవన్నీ జగన్ రెడ్డి చేసిన భూ కబ్జాలు, అక్రమాల్లో భాగం కాదా? దస్తగిరిని పావుగా వాడుకుని ఈ ఆస్తులన్నీ వెనకేసింది జగన్ రెడ్డి కాదా? ఇప్పుడు ఆ పాపం ఎక్కడ బయటపడుతుందో అని భయంతోనే దస్తగిరిని అంతం చేశారు.

### శవరాజకీయలు జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య

మహిళల జీవితాలతో ఆడుకోవడం జగన్ రెడ్డికి అలవాటుగా మారింది. గతంలో సొంత పిన్నమ్మ సౌభాగ్యమ్మ పసుపు కుంకాన్ని తుడిచేశారు. ఈరోజు మరో బీసీ మహిళ రమణమ్మ సౌభాగ్యాన్ని తీసేశారు. పసుపు కుంకుమలతో ఆడుకునే ఈ 'సైకో' మనస్తత్వం రాష్ట్రానికి ప్రమాదకరం. కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి శవ రాజకీయం చేయడం జగన్ కు వెన్నుతో పెట్టిన విద్య. జగన్ రెడ్డీ... మీరు ఈరోజు కడప జిల్లాలోనే ఉన్నారు కదా! మరి మీ కోసం ప్రాణాలకు తెగించి అరాచకాలు చేసిన దస్తగిరి కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు? శవాలను పెట్టుకుని రాజకీయం చేయడం మీకు అలవాటే కదా. మరి ఇప్పుడు ఎందుకు మొహం చాటేస్తున్నారు? ఎందుకంటే ఆ హత్య చేయించింది మీరే కాబట్టి, ఆ పాపం మీదే కాబట్టి మీరు అక్కడికి వెళ్లలేకపోతున్నారు. వైసీపీ పాలనలోను, ఆ పార్టీ విపక్షంలో ఉన్నప్పుడు కూడా బలి అవుతున్నది కేవలం బీసీ, ఎస్సీ, ఎస్టీలే'నని మంత్రి మండిపడ్డారు. శవ రాజకీయాలు చేయడంలో ఆరితేరిన జగన్ రెడ్డి తన కోసం అరాచకాలు చేసిన దస్తగిరి ప్రాణాలు పోతే ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.

### నమ్మిన వారిని బలి చేయడం మీ నైజం

'జగన్ రెడ్డి గారూ... ఒక బీసీ మహిళగా, మంత్రిగా నేను మిమ్మల్ని నిలదీస్తున్నాను. గంజాయి కేసులో చనిపోయిన వారి మీద కూడా శవ రాజకీయం చేసే మీకు మీ కోసం అక్రమ ఆస్తులు వెనకేసి, మీరు చెప్పిన ప్రతి అరాచకం చేసిన దస్తగిరి చనిపోతే పరామర్శించే తీరిక లేదా? ఒకసాటి మహిళగా రమణమ్మ పడుతున్న ఆవేదన చూస్తుంటే కడుపు తరుక్కుపో తోంది. నమ్మిన వారిని వాడుకుని వదిలేయడం మీకు వెన్నుతో పెట్టిన విద్య. 'నా బీసీలు, నా ఎస్సీలు' అని పదేపదే చెప్పే మీరు.. వారిని బలిపీఠం ఎక్కించడానికే ఆ మాటలు వాడుతున్నారని ఈరోజు రాష్ట్రానికి అర్థమైంది. వైసీపీ కార్యకర్తలకు నేను ఒకటే హెచ్చరిక చేస్తున్నాను. మీరు ఒక విషపూరితమైన తాచుపాము పడగ కింద ఉన్నారు. అవసరం తీరాక ఆ పడగ గొడ్డలిగా మారి మీ ప్రాణాలనే తీస్తుంది. దస్తగిరి ఒక బీసీ బిడ్డ కాదా? అమర్నాథ్ గౌడ్ బీసీ కాదా? జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు బీసీలు, దళితుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇప్పటికైనా ఆ పార్టీలోని అట్టడుగు వర్గాల వారు మేల్కోవాలి. ఈ హత్య వెనుక ఉన్నది తాడేపల్లి ప్యాలెస్ పెద్దలే. దస్తగిరి హత్య కేసులో ఇప్పటికే 11 మందిని లోపలికి పంపించాం. నిత్యానంద రెడ్డితో పాటు ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ అరెస్ట్ చేస్తాం. ఎవరు ఎంతటి బడా నాయకులైనా, వారు తాడేపల్లి ప్యాలెస్‌లో దాక్కున్నా సరే.. లాగి బయటపడేస్తాం. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరు. గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు చేసిన భూ కబ్జాలు, దోపిడీల వల్లే నేడు గ్రీవెన్స్ సెల్స్ కిక్కిరిసిపోతున్నాయి. ప్రతి సమస్యను మా ప్రభుత్వం పరిష్కరిస్తోంది. దస్తగిరి వెనకేసిన వందల కోట్ల అక్రమ ఆస్తుల వెనుక ఉన్న అసలు సూత్రధారులను త్వరలోనే బయటపెడతాం. ప్రజల సొమ్మును దోచుకున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు.

జగన్మోహన్ రెడ్డి తన బినామీలను వాడుకుని వందల కోట్లు దోచుకోవడమే కాకుండా, సాక్ష్యాలు బయటపడతాయనే భయంతో వారిని అడ్డుతొలగించుకుంటున్నారని రాష్ట్ర మంత్రి సవిత తీవ్రంగా విమర్శించారు. దస్తగిరి హత్య వెనుక ఉన్న ఆర్థిక మూలాలను, జగన్ బంధువుల ప్రమేయాన్ని ఆమె ఎండగట్టారు. దస్తగిరి చనిపోయిన తర్వాత తనిఖీలు చేస్తే దాదాపు 100 కోట్ల అక్రమ ఆస్తులు దొరికాయి. ఇవన్నీ ఎక్కడివి? ప్రభుత్వ భూమిని దౌర్జన్యంగా కబ్జా చేసి, అందులో లే-అవుట్లు వేసి అమ్మగా వచ్చిన సొమ్ము ఇది. ఆ కబ్జా చేసిన స్థలంలోనే జగన్మోహన్ రెడ్డి మేనమామ కోసం అన్ని హంగులతో ఒక పెద్ద ప్యాలెస్ కట్టించి గిఫ్ట్‌గా ఇచ్చారు. అంటే బీసీలతో అరాచకాలు చేయించి, ఆస్తులు దోచుకుని, ప్యాలెస్‌లు కట్టించుకుని, చివరికి వారినే బలి తీసుకుంటారా? జగన్ రెడ్డి అక్రమ సామ్రాజ్యంలో ఇంకా ఇలాంటి ప్యాలెస్‌లు ఎన్ని ఉన్నాయో ఒక్కొక్కటిగా బయటకు తీస్తున్నాం. డ్రైవర్ సుబ్రహ్మణ్యం కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు ఏ విధంగా సాక్షులను బెదిరిస్తున్నారో రాష్ట్రమంతా చూస్తోంది.

వివేకా హత్య కేసులోనూ సాక్షులను బెదిరించి, 'అవసరమైతే రఫారఫా నరుకుతాం' అని హెచ్చరించిన చరిత్ర వీరిది. దస్తగిరి హత్యను కూడా ఏదో ఆస్తుల తగాదాగా చిత్రీకరించి డైవర్ట్ చేయాలని చూశారు. కానీ మా ప్రభుత్వం, పోలీసులు చాలా అప్రమత్తంగా ఉన్నారు. నేరస్తులు ఎక్కడ దాక్కున్నా, ఎవరి వెనుక ఉన్నా పట్టుకుని తీరుతాం. జగన్ రెడ్డి ఆదేశం లేనిదే ఈ హత్యలు జరగవు, సాక్షుల బెదిరింపులు సాగవు. ఈ కుట్రల వెనుక ఉన్న అసలు వ్యక్తులు ఎవరో ప్రజలందరికీ తెలుసు. దస్తగిరి భార్య రమణమ్మ ఈరోజు అడుగుతున్న ప్రశ్నలకు జగన్ జవాబు చెప్పాలి. నీ కోసం ఊడిగం చేస్తే, నువ్వు మాకు ఇచ్చే బహుమతి శవాలా? జగన్ రెడ్డి గారు, మీ ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లింది. చట్టం తన పని తాను చేస్తోంది. దస్తగిరి మరణానికి కారణమైన 11 మందిని ఇప్పటికే అరెస్ట్ చేశాం. నిత్యానంద రెడ్డితో పాటు ఈ కుట్రలో భాగమైన ప్రతి ఒక్కరినీ, వారు ఎంతటి బడా నాయకులైనా సరే, కచ్చితంగా లోపలికి పంపిస్తాం. బీసీల రక్తం తాగే ఈ వైసీపీ రాక్షస రాజకీయాన్ని అంతం చేసే వరకు విశ్రమించేది లేదు' అని మంత్రి చెప్పారు.

## సింగపూర్‌లో మారిటైమ్ వీక్ సందర్శించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి




సింగపూర్: సింగపూర్ మారిటైం వీక్ – 2026ను పెట్టు బడులు మౌలిక సదుపాయాల మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి బుధవా రం సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఇండియన్ పెవిలి యన్‌ను ప్రత్యేకంగా పరిశీలించారు. కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్/ జలమార్గాల మంత్రిత్వ శాఖ సెక్రటరీ విజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ వెంకటేశపతి, ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ ఎండీ నీలాభ్ర దాస్‌గుప్తా, ఏపీ మారిటైమ్ బోర్డు సీఈవో అభిషేక్ కుమార్, ఏపీ మారిటైమ్ బోర్డు ఈడీ ప్రతాపరెడ్డి, ఇతర ఉన్నతా ధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న సింగపూర్ మారిటైమ్ వీక్ 2026లో ఇండియన్ పెవిలియన్ ప్రత్యేక ఆకర్షణగా నిలవడంపై అభినందన లు తెలిపారు. ఇండియన్ పెవిలియన్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో మారిటైమ్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టుల అభివృద్ధి, పెట్టు బడులకు ఉన్న అవకాశాలను ప్రమోట్ చేస్తున్న విధానాన్ని తెలు సుకున్నారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రస్తుతం నెలకొన్న అనుకూల వాతావరణంపై మరింత విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా మారిటైం, లాజిస్టిక్ రంగంలో వేగంగా వస్తున్న మార్పులు, పోర్టుల మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మే షన్ వంటి అంశాలపై ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించారు.

చైతన్యరథం

# ఉద్యోగుల పాలిట నరరూప రాక్షసుడు జగన్

- వెంకట్రామిరెడ్డి జగన్ హయాంలోనే సస్పెండ్ అయ్యాడు
- కాండక్ట్ రూల్స్ బ్రేక్ చేస్తే ఏ ఉద్యోగికైనా ఇదే వర్తిస్తుంది
- జగన్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి
- ఉద్యోగులకు జగన్ రూ.30 వేల కోట్లు బకాయిలు పెడితే... రూ.22 వేల కోట్లు మేం చెల్లించాం
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు



మంగళగిరి (చైతన్యరథం): ఎన్నికల కోడ్ ఉల్లంఘిచినందుకు కాకర్ల వెంకట్రామిరెడ్డిని జగన్ ప్రభుత్వంలోనే సస్పెండ్ చేస్తే... ఇన్ని రోజులూ గాల్లో తేలియాడుతున్న జగన్మోహన్ రెడ్డి ఒక్కసారిగా వాస్తవంలోకి వచ్చి మాట్లాడుతున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'చంద్రబాబు మీరు తప్పు చేశారంటూ జగన్ రెడ్డి మాట్లాడుతున్నాడు... జగన్ నిజం ఒప్పుకున్నాడు... జగన్ చేసిన తప్పులకు జైల్లో పెట్టకుండా చంద్రబాబు తప్పు చేశారు. ఆయన ఆ తప్పు చేయడం వల్లే నువ్వు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నావు. 2-4-2024లో ప్రభుత్వంలో ఉండి ఎన్నికల కోడ్ ఉన్నా కాండక్ట్ రూల్స్‌ను బ్రేక్ చేసి కాకర్ల వెంకట్రామిరెడ్డి, చల్లా చంద్రయ్య వైసీపీ జెండాలు పట్టుకుని కడప జిల్లాలోని నాలుగు ఆర్టీసీ డిపోల్లో వైసీపీకి అనుకూలంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అవినీతి, పనిపట్ల నిబద్ధత లేకపోవడం, పనిచేయకపోవడం వంటి వాటికి కాండక్ట్ రూల్స్ ప్రకారం చర్యలుంటాయి. 2024 ఏప్రిల్ 2న బద్వేల్ రిటర్నింగ్ అధికారి కలెక్టర్‌కు రిపోర్ట్ పెట్టారు. అదే రోజున 137/2024, 81/2024, 116/2024, 166/2024 ఎఫ్ఐఆర్‌లు కాకర్ల వెంకట్రామిరెడ్డి, చల్లా చంద్రయ్యలపై నమోదయ్యాయి. బద్వేల్, మైదుకూరు, ప్రొద్దుటూరు, కడప డిపోల్లో వైసీపీ యూనియన్ నాయకుడు చల్లా చంద్రయ్యతో కలిసి వెంకట్రామిరెడ్డి వీసీకి అనుకూలంగా జెండాలు పట్టుకుని ప్రచారం చేశాడు కాబట్టే నాలుగు చోట్ల ఎఫ్ఐఆర్ నమోదైంది. 2024 ఏప్రిల్ 2న జగన్ ప్రభుత్వమే ఉంది. ఎన్నికల కోడ్ అమలులో ఉంది. సచివాలయ ఉద్యోగిగా ఆ మాత్రం తెలియకుండా వెంకట్రామిరెడ్డి ఉద్యోగిగా ఉన్నాడా! ఎక్కడా టీడీపీ కంప్లేట్ చేయలేదు. బద్వేల్ రిటర్నింగ్ అధికారి ఫిర్యాదు చేశాడు. ఇది వాస్తవం అని జగన్ తెలుసుకోవాలి.' అన్నారు.

జీవో నెం.464లో ఈ వివరాలు అన్నీ ఉన్నాయి. కానీ ఎన్నికల సమయంలో కడప కలెక్టర్ వీళ్లందరూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని నివేదిక ఇచ్చారు. ఎన్నికల అనంతరం వారు 11 సీట్లకే మీరు పరిమితం అయ్యారు. మా ప్రభుత్వంలో రిపోర్ట్ ఆధారంగా విచారణ జరిపించాం. 18-4-2024లోనే రిపోర్ట్ వస్తే మీ ప్రభుత్వంలోనే వెంకట్రామిరెడ్డిని పంచాయితీ రాజ్ సెక్రటరీ సస్పెండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగి చల్లా చంద్రయ్యను కూడా సస్పెండ్ చేశారు. అప్పుడు అధికారంలో ఉన్నది జగన్ రెడ్డి అనేది గుర్తుంచుకోవాలి. మా ప్రభుత్వం వచ్చాక దీనిపై అనేక రకాలైన పిటిషన్ల వివరాలు ఇచ్చారు. వైసీపీ తప్పు చేసింది కాబట్టే మీ ప్రభుత్వంలోనే వెంకట్రామిరెడ్డిపై చర్యలు మొదలుపెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఆగస్టులో విచారణ వేశాం. ఇది వాస్తవమా కాదా అనే వివరాలు తీశాం. ఏ కారణాలతో సస్పెండ్ చేశారో తెలుసుకునేందుకు ఎంక్వైరీ వేశాం. తప్పుడు చేశాడని తేలింది డిస్మిస్ చేశాం.

'ఒక సెక్షన్ అధికారిని సస్పెండ్ చేస్తే చంద్రబాబు నువ్వు తప్పు చేస్తున్నావని జగన్ మాట్లాడి వాస్తవాలు చెప్పారు. మీకు వెంకట్రామిరెడ్డి ఒక్కడే రాష్ట్ర ఉద్యోగినా.. రామకృష్ణను సస్పెండ్ చేసి జైల్లో పెట్టారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో చాలా మందిని సస్పెండ్ చేశారు. ఏబీ వేంకటేశ్వరరావు, ఎల్వీ సుబ్రహ్మణంలను ఇబ్బందులకు గురి చేశారు. మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్‌ను వేధించి చంపేశారు. ప్రశ్నించిన పాపానికి దళిత కానిస్టేబుల్‌ను వేధించారు. ఇవన్నీ మా హయాంలో జరగలేదు. జగన్ పాలనలో జరిగాయి. వెంకట్రామిరెడ్డిని డిస్మిస్ చేస్తే అంతా అధర్మం అయినట్టు మాట్లాడుతున్నాడు. వెంకట్రామిరెడ్డిని అడ్డుపెట్టుకుని బీఆర్టీఎస్ ఉద్యమంలో ఉద్యోగులను బెదిరించి రివర్స్ పీఆర్సీ ఇచ్చావు. దేశంలో నువ్వొక్కడివే ఉద్యోగులకు రివర్స్ పీఆర్సీ ఇచ్చి చరిత్రలో నిలిచిపోయావు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సక్రమంగా ఇవ్వలేదు. ఉద్యోగుల గురించి మాట్లాడే హక్కు లేదు' అని జగన్‌పై ధ్వజమెత్తారు.

'దళితుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేస్తే వాడిని పక్కన పెట్టుకున్నావ్. చంద్రబాబు ఇలాంటి రాజకీయాలు చేయరు. నన్ను సీఐడీ కేసు పెట్టి వేధించావు. గచ్చిబౌలిలో ఉన్న సెక్రటేరియట్ హౌసింగ్ కాలనీలో డైరెక్టర్‌గా మారి... అప్పుడు ఉన్న వ్యక్తిని దించేసి ప్రెసిడెంట్ అయ్యాడు. ఖాళీ స్థలాలను ప్లాట్లుగా ఇచ్చేసి పబ్లిక్ స్పేస్ అమ్మేసుకున్నాడు. విచారణ చేస్తే మొత్తం సొసైటీని రద్దు చేసే పరిస్థితిని తీసుకొచ్చిన వాడు వెంకట్రామిరెడ్డి. మీ హస్తంతోనే సెక్రటేరియట్ ప్రెసిడెంట్ అయ్యాడు. ఉద్యోగులకు ఏమైనా మంచి చేశాడా లేదు. ఉద్యోగులను బెదిరించి భయపెట్టడం వెంకట్రామిరెడ్డి చేసిన పని. వేల మంది ఉద్యోగులు కరోనా సమయంలో నష్టపోయారు. చనిపోయారు. ఒక్కరికైనా సాయం చేశావా? ఉద్యోగుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు. ఉద్యోగుల పాలిట నరకాసురుడు జగన్. రాష్ట్రంలో 50 ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉన్నాయి. కనీసం ఒక్క సంఘమైనా ఉద్యోగులకు జగన్ మంచి చేశాడని చెప్తారా.. చెప్పరు. వెంకట్రామిరెడ్డి భార్యకు ముషీరాబాద్ వైసీపీ టికెట్ అడిగింది నిజం. వెంకట్రామిరెడ్డి జగన్‌కు దగ్గరి బంధువు. కాండక్ట్ రూల్స్‌లో ఏ ప్రభుత్వ ఉద్యోగీ కూడా ఎన్నికల సమయంలో కోడ్‌ను ఉల్లంఘించకూడదు. అవి ఉద్యోగులకు ఉన్న రూల్స్. వాటిని వెంకట్రామిరెడ్డి బ్రేక్ చేశాడు. అందుకే డిస్మిస్ అయ్యాడు.'

'ప్రభుత్వ ఉద్యోగులకు రూ.30వేల కోట్లు బాకీలు పెట్టావు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే రూ.22వేల కోట్లు చెల్లించాం. సీపీఎస్ అప్‌గ్రేడ్ చేయడంలో ఏపీ ఫస్ట్‌లో ఉంది. చంద్రబాబు ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తున్నారు. పేపర్, టీవీ ఉందని ఏది పడితే అది మాట్లాడితే జనం అంగీకరించరు. మీ ప్రభుత్వంలోనే వెంకట్రామిరెడ్డి సస్పెండ్ అయ్యాడు. వెంకట్రామిరెడ్డి జగన్ కంటే ఎక్కువ అరాచకాలు చేశాడు. వెంకట్రామిరెడ్డి డిస్మిస్ ఏ సందర్భంలో జరిగిందో వివరణ ఇస్తాం. వెంకట్రామిరెడ్డి కుటుంబంలో అంతా వైసీపీ కార్యకర్తలే. ప్రభుత్వ ఉద్యోగుల కాండక్ట్ రూల్స్ ప్రకారమే ప్రభుత్వం చర్యలు తీసుకుంది' అని అకోశ్‌బాబు చెప్పారు.

## మహిళా కమిషన్‌కు మెయిల్

### స్పందించిన చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

### ఆయుర్వేద కళాశాలలో వేధింపులపై విచారణ



మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాల యానికి ఈమెయిల్ ద్వారా విజయవాడలోని నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో విద్యార్థినులపై ఫ్యాకల్టీ లైంగిక వేధింపుల ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదుపై మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ స్పందించి బుధవారం కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలపై విడివిడి గా విద్యార్థినులు, ఫ్యాకల్టీతో మాట్లాడారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక విద్యార్థిని కమిషన్ కార్యాలయానికి లేఖ రాశారు. ఆ లేఖలో కళాశాలలో లైంగిక వేధింపులు జరుగుతున్నాయన్న ఫిర్యాదుపై విచారణ జరిగింది. అయితే ఆ విచారణ సరిగ్గా జరగలేదని తమకు పంపిన ఈ మెయిల్‌లో తెలిపారని పేర్కొన్నారు. వేధింపులపై ఫిర్యాదు చేసిన వారిని పరీక్షల్లో ఇబ్బందులు పెడతామని బెదిరింపులకు పాల్పడు తున్నారని లేఖలో తెలిపినట్లు చెప్పారు. వేధింపులకు పాల్పడు తున్నారని మార్చి 1న ఫిర్యాదు చేస్తే కళాశాల ఏప్రిల్ 2న ఐసీసీ కమిటీని ఏర్పాటు చేసిందని.. కమిటీ రిపోర్ట్‌ను తెప్పించి చూశా మని తెలిపారు. పోస్ట్ యాక్ట్ ప్రకారం ఎక్స్‌టర్నల్, ఇంటర్నల్ సభ్యులు ఉండవలసిన ఐసీసీలో కేవలం ఇంటర్నల్ సభ్యులు మాత్రమే ఉన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సెలవుల్లో ఉండటం వల్ల విద్యార్థినులను పిలిచి మెయిల్లో వచ్చిన ఆరోపణలపై విచారిం చగా నిజమేనని చెప్పారు. వేధింపులకు పాల్పడిన వారిని తొలగిం చి విద్యార్థులు స్వేచ్ఛ పూరిత వాతావరణంలో చదువుకునే వాతా వరణం కల్పించి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

## ఉత్సాహంగా మంగళగిరి వాలీబాల్ లీగ్



- మూడోరోజు 12 జట్ల మధ్య 6 మ్యాచ్‌లు
- లోకేష్ సహకారంతో క్రీడాఉత్సవం

మంగళగిరి(చైతన్యరథం): తాడేపల్లిలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో కొనసాగుతున్న మంగళగిరి వాలీబాల్ లీగ్-4 టోర్నమెంట్ మూడో రోజు పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. మొత్తం 12 జట్ల మధ్య 6 మ్యాచ్‌లు జరగ్గా ప్రేక్షకులను అల రించేలా ఉత్కంఠభరితంగా జరిగాయి. మూడోరోజు జరిగిన మ్యాచ్‌లలో వీటీజేఎం/ఐవీటీఆర్ డిగ్రీ కాలేజ్ టీమ్, హరిదాసు యూత్ నిడమర్రు, సూపర్ స్పైకర్స్ మంగళగిరి, గ్రీన్ చిల్లీస్ కొలనుకొండ, జెడ్పీహెచ్ఎస్ వడ్డేశ్వరం, గొడవర్రు రెబల్స్ జట్లు అద్భుత ప్రదర్శన కనబరిచి విజేతలుగా నిలిచాయి. చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని లోకేష్ సహకారంతో ఈ ఎలీబాల్ లీగ్‌ను ఘనంగా నిర్వహిస్తున్నారు.



చైతన్యరథం

# ప్రభుత్వ భూమిని ఆక్రమించారు

- వైసీపీ నేతలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరుడి భూ దందా.. న్యాయం చేయాలంటూ వినతి
- వైసీపీ నాయకుల అండతో బరితెగింపు.. సర్టిఫికెట్లు లాక్కుని వేధింపులు
- సింహాచలంలో చీటీల పేరుతో భారీ మోసం.. వడ్డీ ఆశ చూపి రూ.18 లక్షలు స్వాహా
- అర్జీలు స్వీకరించిన బీసీ సంక్షేమ, చేనేత, టెక్స్‌టైల్స్ శాఖల మంత్రి సవిత, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్
- సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి బీసీ సంక్షేమ, చేనేత, టెక్స్‌టైల్స్ శాఖల మంత్రి సవిత, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కొవ్వూరు మండలం పడుగుపాడు గ్రామానికి చెందిన మురళీకృష్ణ అర్జీ.... ఇనమడుగు సెంటర్ పరిధిలో ఇటీవల డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టారు. అభివృద్ధి పనుల కోసం అక్కడ ప్రభుత్వ స్థలంలో నివసిస్తున్న పేద ప్రజలను అధికారులు ఖాళీ చేయించారు. ఖాళీ చేసిన వారికి గత ప్రభుత్వాలు 2015, 2022ల్లో సమ్మళ్ళదిబ్బ, నందలగంట ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు మంజూరు చేసి వారిని అక్కడికి తరలించారు. పేద ప్రజలు ఆ స్థలాలను ఖాళీ చేసి వెళ్లడమే అదునుగా భావించిన స్థానిక రాజకీయ నాయకులైన వైసీపీ యువజన విభాగం కోవూరు అధ్యక్షుడు మల్లవరపు చిరంజీవి, మల్లవరపు ప్రసాద్, ఇతరులు ఆ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించారు. ఖాళీగా ఉన్న ఆ ప్రదేశంలో ఇప్పుడు వారు నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లు, షాపులు నిర్మిస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు.

కృష్ణా జిల్లా కంకిపాడు మండలం గొల్లగూడేనికి చెందిన చిట్టిబాబు వినతి... బందారుగూడెం గ్రామంలో సర్వే నెం.39-1 లోని 0.59 సెంట్ల భూమిని ప్రభుత్వం నా మామ పావులూరి సుబ్బారావుకు సాగు నిమిత్తం కేటాయించింది. దశాబ్దాలుగా ఈ భూమి ఆయన ఆధీనంలోనే ఉంది. పొరుగు భూస్వామి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరుడు వింతా శంకరరెడ్డి రాజకీయ పలుకుబడిని ఉపయోగించి 2022 మార్చిలో అనుమతి లేకుండా ఆ పొలంలో దౌర్జన్యంగా రోడ్డు వేశారు. గతంలో అడంగల్ రికార్డుల్లో పావులూరి సుబ్బారావు పేరు ఉండగా, ఇటీవల రెవెన్యూ అధికారులు భూస్వామితో కుమ్మక్కై రికార్డుల నుంచి ఆయన పేరును తొలగించారు. గుడివాడ ఆర్డీవో కార్యాలయం (06-02-2026) నివేదిక ప్రకారం అడంగల్‌లో సుబ్బారావు పేరు అనుభవదారుగా ఉంది. కానీ కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన ఎండార్స్‌మెంట్ (13-02-2026) లో సదరు భూమి వేరొకరి స్వాధీనంలో ఉన్నట్టు చూపించి, ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన మౌనిక వినతి... ప్రభుత్వ ఉద్యోగం కోసం కోచింగ్ తీసుకుంటున్నాను. ఈ క్రమంలో గుంటూరు పట్టాభిపురానికి చెందిన పాలపాటి రఘు, శ్రీనివాసరెడ్డి నాకు ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి ఫోను నెంబరు తీసుకున్నారు. ఉద్యోగం ఇప్పించాలంటే శారీరకంగా లొంగాలని వారు నన్ను తీవ్రంగా వేధిస్తున్నారు. గత రెండు రోజులుగా మా నాన్నకి ఫోన్ చేసి నన్ను వారి వద్దకు పంపాలని అసభ్యంగా మాట్లాడుతున్నారు. మా తండ్రి వయసు 66 సంవత్సరాలు. ఆయన బీపీ, షుగర్‌తో బాధపడుతున్నారు. వారి ఫోన్ కాల్స్ వల్ల ఆయన మానసికంగా కుంగిపోతున్నారు. గతంలో నేను వారి ఆఫీసుకు నా సర్టిఫికెట్లు అడగడానికి వెళ్ళినప్పుడు వారు నా పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. నేను ప్రతిఘటించి వచ్చే క్రమంలో వారు పక్కా పథకం ప్రకారం నా బ్యాగులో నాకు తెలియకుండా కొన్ని వస్తువులు, బంగారం వేసి దొంగతనం చేసినట్టు చిత్రీకరిస్తూ పోలీసులతో ఫోన్లు చేయించి భయపెడుతున్నారు. "మా వద్దకు రాకపోతే నీ జీవితాన్ని నాశనం చేస్తాం, దొంగతనం కేసులో ఇరికిస్తాం" అని మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. వైసీపీ వారితో పలుకుబడి ఉందని చెప్పుకుంటూ పోలీసుల ద్వారా కూడా ఒత్తిడి తెస్తున్నారు. నా సర్టిఫికెట్లను వారి వద్దే ఉంచుకుని నన్ను లొంగదీసుకోవాలని చూస్తున్నారు.

విశాఖపట్నానికి చెందిన రామలక్ష్మి అర్జీ... నా భర్త భీమవరపు అప్పారావు సింహాచలం దేవస్థానంలో ఉద్యోగి కావడంతో కొంతకాలంగా వారితో పరిచయం ఉంది. ఈ పరిచయాన్ని ఆసరాగా చేసుకుని అప్పారావు భార్య భీమవరపు రామలక్ష్మి ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా చీటీలు, డిపాజిట్లు నిర్వహిస్తూ ఉండేవారు. ఆమె మాటలను నమ్మి నేను 2023 నుంచి ఆమె వద్ద చీటీలు కట్టడం ప్రారంభించాను. 2023లో రూ.5లక్షలు విలువైన రెండు చీటీలు వేశాను. అవి 2024 జులై నాటికి పూర్తయ్యాయి. వాటి సొమ్ము చెల్లించారు. ఆ నమ్మకంతో 2024 నవంబరులో రూ.6లక్షలు విలువైన మూడు చీటీలు (మొత్తం రూ.18,00,000) వేశాను. ఇవి 2025 డిసెంబరుకు పూర్తయ్యాయి. కానీ ఈ 18 లక్షల రూపాయలను ఆమె నేటికీ తిరిగి చెల్లించలేదు. అడిగితే వడ్డీతో కలిపి ఇస్తానని కాలయాపన చేస్తూ వచ్చారు. ఆ తర్వాత కూడా మరో 5 చీటీలు నా పేరున రాసి, పాత బాకీలను కొత్త వాటికి జమ చేస్తానని నమ్మబలికారు. నేను పాడుకున్న చీటీల సొమ్ము అడిగినా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేశారు. ఆమె భర్త అప్పారావు... నేను 2025 డిసెంబరులో రిటైరవుతున్నానని, వచ్చే డబ్బుతో నా బాకీ మొత్తం తీరుస్తానని హామీ ఇచ్చారు. కానీ రిటైర్ అయ్యాక కూడా బాకీ తీర్చకుండా ఇద్దరూ కలిసి నన్ను మోసం చేస్తున్నారు.

మార్కాపురం జిల్లా పామూరుకు చెందిన మహబూబ్ యాసీన్ వినతి... నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం వేంపాడు పంచాయతీ పరిధిలోని సర్వే నెం. 17-2లో మా తండ్రి పేరిట 82 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. దానికి సంబంధించి అన్ని రకాల ప్రభుత్వ రికార్డులు సక్రమంగా ఉన్నాయి. నా వద్ద చెల్లుబాటు అయ్యే పాస్ బుక్ ఉంది. రెవెన్యూ వెబ్‌సైట్‌లో ఈ భూమి ఆన్‌లైన్ చేయబడి ఉంది. అడంగల్‌లో కూడా స్పష్టంగా నా తండ్రి పేరే నమోదై ఉంది. ఈ భూమి దశాబ్దాలుగా మా ఆధీనంలోనే ఉంది. మేము పంటలు పండించుకుంటూ దానిపై క్రాప్ లోన్ (పంట రుణం) కూడా పొందుతున్నాము. ఇన్ని ఆధారాలు ఉన్నప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల లేదా పొరపాటున మా భూమిని "22(ఎ)" నిషేధిత భూముల జాబితా లో చేర్చారు. దీనివల్ల భూమిపై మాకున్న పూర్తి హక్కులకు ఆటంకం కలుగుతోంది. అవసరమైన సమయంలో భూమిని అమ్ముకోవడానికి లేదా ఇతర అవసరాలకు వినియోగించుకోవడానికి వీలు పడటం లేదు.

అనంతపురానికి చెందిన ఉమా అర్జీ... నాకు దేరంగుల ఆంజనేయులుతో 21 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. నలుగురు సంతానం. గత 17 ఏళ్ల వరకు మా సంసారం సజావుగానే సాగింది. గత నాలుగు సంవత్సరాలుగా నా భర్త ప్రవర్తనలో మార్పు వచ్చింది. అతను పత్తెనపల్లికి చెందిన వేముల శ్రీదేవి అనే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని తనను మానసిక, శారీరక ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. నేను దాచుకున్న 10 లక్షల రూపాయలను నా భర్త బలవంతంగా వేముల శ్రీదేవికి వడ్డీకి ఇప్పించాడు. అందుకు ప్రతిగా ఆమె నాకు ప్రామిసరీ నోట్లు, చెక్కులు ఇచ్చింది. ఇప్పుడు నా డబ్బులు కావాలని అడిగితే నా భర్త నన్ను కొడుతూ నాపై లేనిపోని నిందలు వేస్తున్నాడు. నా నలుగురు బిడ్డల్లో ముగ్గురిని నా నుంచి దూరం చేశాడు. ప్రస్తుతం ఒక చిన్న పాప మాత్రమే నా వద్ద ఉంది. ఆ పాపతో కలిసి మా అమ్మగారి ఇంట్లో ఉంటున్నాను. భర్త, ఆ మహిళ కలిసి నన్ను చంపడానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు వారి నుంచి తృటిలో తప్పించుకున్నాను.

వైఎస్సార్ కడప జిల్లా లింగాల మండలం గుణకనపల్లె గ్రామానికి చెందిన మంజుల లక్ష్మీదేవి వినతి... మా గ్రామ పరిధిలోని సర్వే నెం.216లో సుమారు 12 ఎకరాల బంజరు భూమి ఉంది. దానిని మేము 20-30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. దశాబ్దాలుగా ఈ భూమే మా కుటుంబానికి ప్రధాన జీవనాధారం. ఏళ్ల తరబడి కాయకష్టం నమ్ముకుని సాగు చేసుకుంటున్న ఈ పేద రైతు కుటుంబానికి న్యాయం చేయాలని, 12 ఎకరాల భూమిని తాన పేరుపై మంజుల దీప్తి, మంజుల శివశంకర్ పేర్ల మీద ఆన్‌లైన్ చేసి, పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు.

మార్కాపురం జిల్లా కొమరోలు మండలం ఇడమకల్లుకి చెందిన రమణయ్య వినతి... మా గ్రామంలో మెయిన్ రోడ్డు నుంచి చర్చి సెంటరు వరకు గల సర్వే నెం.465, 466/2, 466/3ల్లో సుమారు 0.28 సెంట్ల 'కళ్లం పోరంబోకు' భూమి ఉంది. ఇది ప్రభుత్వ రికార్డుల (వెబ్ ల్యాండ్) ప్రకారం స్పష్టంగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న స్థలం. ఇందులో గ్రామం ఏర్పడినప్పటి నుంచి పార్వేట, కోలాటం వంటి దేవుని ఊరేగింపు కార్యక్రమాలు జరుగుతుంటాయి. గ్రామ కాపురస్తులైన సలిజామల వెంకటయ్య, దూబగుంట్ల నడిపి వెంకటయ్య (మాజీ సైనికోద్యోగి), సలిజామల గీతాంజలి అనే వ్యక్తులు ఈ ప్రభుత్వ భూమిని కాజేసేందుకు పూనుకున్నారు. అనుమతి లేకుండా శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారు. అక్రమంగా బోరుబావి వేసి, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. దేవుని ఊరేగింపు జరిగే దారికి అడ్డంగా కంపలు వేసి, ప్రశ్నించిన వారిని చంపుతామని బెదిరిస్తున్నారు. మాజీ సైనికోద్యోగి అయిన దూబగుంట్ల వెంకటయ్యకు గ్రామంలో ఇప్పటికే సొంత ఇల్లు, ఖాళీ స్థలం ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వ భూమిపై 2002లో పట్టా ఇచ్చారని తప్పుడు సమాచారంతో కోర్టును, ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు.

వైఎస్సార్ కడప జిల్లా సింహాద్రిపురానికి చెందిన భవిత అర్జీ... మా గ్రామానికి చెందిన పెద్ద మల్లప్పగారి అమరనాథ్‌రెడ్డి, నేను రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నాము. పెళ్లి చేసుకోమ ని అడిగిన ప్రతిసారీ నా చెల్లెలు పెళ్లి అయ్యే వరకు ఆగాలని నమ్మించాడు. 2024 డిసెంబరు 21న అమరనాథ్ రెడ్డి నన్ను పెళ్లి చేసుకున్నాడు. అయితే అతడి చెల్లెలి పెళ్లి వరకు ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని నాతో ఒట్టు వేయించుకున్నాడు. అతడిని నమ్మి ఈ విషయాన్ని రహస్యంగా ఉంచాను. కానీ ఇప్పుడు అతను నన్ను భార్యగా అంగీకరించనని పెళ్లి చేసుకోనని ముఖం చాటేస్తున్నాడు. ఈ మోసంపై 08-12-2025న కడప 'స్పందన'లో ఫిర్యాదు చేశాను. అక్కడి స్థానిక రాజకీయ నాయకులు వారి పలుకుబడిని ఉపయోగించి కేసు నమోదు కాకుండా అడ్డుకున్నారు. ఆ తర్వాత 20-01-2026న గౌరవ మంత్రిని కలిసి నా బాధ చెప్పుకోగా, వారు స్పందించి కేసు నమోదు చేసి విచారణ చేయమని పోలీసులను ఆదేశించారు. కానీ రెండు నెలలుగా విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారు తప్ప ఆ వ్యక్తిపై ఎటువంటి చర్యలూ తీసుకోవట్లేదు. నా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ, రాజకీయ ఒత్తిడికి తలొగ్గి పోలీసులు నాకు అన్యాయం చేస్తున్నారు.

కృష్ణా జిల్లా బాపులపాడు మండలం బందారుగూడేనికి చెందిన పావులూరి సుబ్బారావు వినతి... 1980లో ప్రభుత్వం నాకు కేటాయించిన సర్వే నెం.39-1లోని 0.59 సెంట్ల భూమి విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోంది. స్థానిక బలవంతులు, కొందరు రెవెన్యూ అధికారుల కుమ్మక్కుతో రికార్డులు తారుమారు అయ్యాయి. గతంలో అడంగల్‌లో నా పేరు స్పష్టంగా ఉంది. గుడివాడ ఆర్డీవో 06-02-2026న ఇచ్చిన ఎండార్స్‌మెంట్ ప్రకారం ఇప్పటికీ అడంగల్‌లో నేనే అనుభవదారుడిగా ఉన్నాను. కానీ బాపులపాడు డిప్యూటీ తహసీల్దారు 26-12-2025న ఇచ్చిన సమాధానంలో నా పేరును అనుభవదారుడి జాబితా నుంచి తొలగించారు. స్థానిక రాజకీయ బలవంతుడు వింతా శంకర రెడ్డి (అలియాస్ నాగిరెడ్డి) ఆయన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి, అధికారులతో కుమ్మక్కై ఈ భూమిని ఆక్రమించా రు. గుంటక బసివిరెడ్డి అనే వ్యక్తి స్వాధీనంలో ఉన్నట్లు రికార్డులు సృష్టించి, ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్టు తప్పుడు నివేదికలు ఇచ్చారు.

పై వాటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా... మరికొందరు ఉద్యోగాల కోసం రెజ్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.



చైతన్యరథం

# గంజాయి, డ్రగ్స్ వాడకాన్ని ఉక్కుపాదంతో అణచివేయండి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్



అమరావతి (చైతన్యరథం): సమాజానికి చేటు చేకూర్చే గంజాయి, డ్రగ్స్ వాడకాన్ని రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉక్కు పాదంతో అణచి వేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ఆదేశించారు. బుధవారం సచివాలయంలో నార్కోటిక్స్ కోఆర్డినేషన్-2026 ఏడాదికి మొదటి త్రైమాసిక సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ సమాజానికి చేటుగా పరిణమిస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల సేవనాన్ని పూర్తిస్థాయిలో నివారించాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఈగల్ చీఫ్ రవి కృష్ణను ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్ ఒక శాఖో రెండు శాఖలకో సంబంధించిన సమస్య కాదని ఇదొక సామాజిక సమస్య అని కావున వీటి నియంత్రణ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించగలిగితేనే వీటిని పూర్తిస్థాయిలో నివారించ గలుగుతామన్నారు. అందువల్ల అన్ని శాఖలు ఈ విషయంలో మరింత సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. వీటి బారి నుంచి సమాజాన్ని, మన పిల్లలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. గంజాయి సాగు, రవాణా నియంత్రణపై సమన్వయం చేసుకునేందుకు వీలుగా ఒడిసా సీఎస్‌కు డీవో లేఖ రాస్తానని సాయి ప్రసాద్ పేర్కొన్నారు.

డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా వివిధ మత్తు పదార్థాలు (డ్రగ్స్) అమ్మకాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సాయిప్రసాద్ స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి హోల్‌సేల్ డీలర్లు , వివిధ డ్రగ్స్‌ను ఎంత మొత్తంలో కొనుగోలు చేసి రిటైల్ అమ్మకాలు చేస్తున్న వివరాలను డ్రగ్స్ రకం, బ్యాచ్ తదితర వివరాలను ముందుగానే ఆన్లైన్ ద్వారా ఈగల్ కార్యాలయానికి తెలియజేసేలా ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్టు చెప్పారు. ఆ విధంగా చేయడం వల్ల ఎన్డిఎంఏ, కొకైన్ వంటి డ్రగ్స్ వినియోగాన్ని నియంత్రణ చేయవచ్చని సీఎస్ పేర్కొన్నారు.

గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల సేవనంతో కలిగే అనర్థాలపై ప్రజల్లో ముఖ్యంగా యువత, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన సదస్సులను మరింత చేయాలని ఈగల్ చీఫ్ రవికృష్ణను సీఎస్ సాయిప్రసాద్ ఆదేశించారు. పాఠశాల నుంచి కళాశాల స్థాయి వరకు విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక పాఠ్యాంశాలను ప్రవేశపెట్టేందుకు కృషి జరుగుతోందన్నారు. ఎక్సైజ్ శాఖ వద్ద 200 ఎన్డీపీఎస్ కేసులు పెండింగులో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆ శాఖ అధికారులను సీఎస్ ఆదేశించారు.

ఈగల్ చీఫ్ ఐజీ ఎ.రవికృష్ణ ఆపరేషన్లకు సంబంధించిన ప్రగతిని వివరించారు. ఇప్పటివరకు 54వేల 416కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, 2153 కేసులు రిజిస్టర్ చేసి 5548 మంది నిందితులను అరెస్టు చేసి 917 వాహనాలను స్వాధీనపరుచుకున్నట్టు వివరించారు. ఇతర డ్రగ్స్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఆపరేషన్ వజ్ర పహార్ పేరిట రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టి పెద్దఎత్తున గంజాయి, గంజాయి చాక్లెట్లు వంటివి స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశామని చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి జీరో కల్టివేషన్‌కు ఆపరేషన్ చైతన్యం పేరుతో డ్రోన్స్ సర్వేలెన్స్ చేపట్టి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని లక్షా 66వేల కిలోల గంజాయిని నాశనం చేశామన్నారు. గిరిజనులకు ప్రత్యామ్నాయ పంటల సాగుకు పండ్ల మొక్కలను అందించినట్టు చెప్పారు.

త్వరలో ముఖ్యమంత్రి చేతులమీదుగా ఈగల్ వెబ్‌సైట్‌ను ప్రారంభింప చేసేందుకు కృషి చేస్తున్నట్టు ఐజీ రవికృష్ణ వెల్లడించారు. 1972 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్, రిహాబిలిటేషన్ ఇకోసిస్టమ్‌కు 2024 నవంబరు నుంచి మార్చి వరకు 16,078 కాల్స్ వచ్చాయని... వాటిలో 863 ఎన్డీపీఎస్ సంబంధిత అంశాలకు చెందినవి కాగా వాటిపై చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 6 నుంచి 12వ తరగతి వరకు గంజాయి, ఇతర మత్తు పదార్థాల సేవనంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక పాఠ్యాంశాలను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యా సంస్థల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు డ్రగ్స్ వద్దు బ్రో పేరిట యువత, విద్యార్థుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈగల్ కార్యకలాపాలకు సంబంధించిన పలు కార్యక్రమాలు సాధించిన ప్రగతి తదితర వివరాలను ఐజీ రవికృష్ణ వివరించారు.

సమావేశంలో విజయవాడ డీఆర్ఐ డీడీ సాహస్ సౌర్య, ఆర్‌పీఎఫ్ ఎస్డీఎస్‌సీ షణ్ముఖ వడివేల్, విశాఖపట్నం నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో జోనల్ డైరెక్టర్ పంకజ్ ద్వివేది పాల్గొనగా వర్చువల్‌గా డీజీపీ హరీష్‌కుమార్ గుప్త, వైద్య-ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, విశాఖపట్నం ఐజీ గోపీనాథ్ జెట్టి, పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

---

# వైసీపీ రాక్షస బుద్ధిని శాశ్వతంగా భూస్థాపితం చేయాలి

## మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్న వైసీపీపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. బుధవారం పాలకొల్లు నియోజకవర్గం లో మండుటెండను సైతం లెక్కచేయకుండా బైక్‌పై పర్యటించిన ఆయన, జగన్ మోహన్ రెడ్డి అరాచక రాజకీయాలపై ధ్వజమెత్తారు.

పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రూ. 4.16 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. అనంతరం ఐదు గ్రామాల్లో పర్యటించి స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సాధారణ కార్యకర్తలా మంత్రి బైక్‌పై తిరుగుతూ జనంలోకి వెళ్లడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

అనంతరం మంత్రి మాట్లాడుతూ... కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేని జగన్‌మోహన్ రెడ్డి, రాష్ట్రంలో విధ్వంసకర రాజకీయాలు చేయడమే తన పార్టీ ఎజెండాగా మార్చుకున్నారని మంత్రి విమర్శించారు. రాష్ట్రానికి పట్టిన 'జగన్' అనే భూతాన్ని మళ్ళీ అధికారంలోకి రాకుండా తరిమికొట్టాలని, ఆయన్ను శాశ్వతంగా బెంగుళూరు ప్యాలెస్‌కే అంకితం చేయాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. అధికారం కోల్పోయిన కక్షతో వైసీపీ నేతలు మళ్ళీ రప్పా రప్పా నరుకుతాం, రాజధానిని మార్చేస్తాం అంటూ తమ రాక్షస బుద్ధిని బయటపెడుతున్నారని మండిపడ్డారు. "జనాల ఆకలి తీర్చడం, యువతకు ఉపాధి కల్పించడం మా అజెండా కాదు.. గొడ్డళ్ళతో నరకడమే మా అజెండా" అన్నట్టుగా వైసీపీ నాయకుల తీరు ఉందని మంత్రి దుయ్యబట్టారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, అభివృద్ధి కోసం అడ్డుపడే వైసీపీని ప్రజలే రాజకీయంగా భూస్థాపితం చేయాలని కోరారు.

---

# నాదెండ్ల మృతికి మంత్రుల సంతాపం

అమరావతి(చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మృతికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సహచర మంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, కందుల దుర్గేష్, ఆనం రామనారా యణరెడ్డి ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ రాజకీయాల్లో ఆయన పాత్రను గుర్తుచేసుకున్నారు.

# దేవీపట్నంలో ఘోర రోడ్డు ప్రమాదం

- **'108' సిబ్బంది సకాలంలో స్పందన**
- **ఏడుగురు క్షతగాత్రులకు ప్రాణదానం**

పోలవరం(చైతన్యరథం): దేవీపట్నం మండల పరిధిలో బుధవారం జరిగిన ఒక భారీ రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏడుగురు వ్యక్తులకు '108' అత్యవసర సేవల సిబ్బంది ప్రాణాపాయం నుంచి తప్పించారు. ఒక ఆటో, ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనగా ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే '108' వాహనాలు మెరుపు వేగంతో ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రమాద స్థలంలోనే క్షతగాత్రులకు అత్యవసర ప్రాథమిక చికిత్స అందించారు. సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి తీవ్ర రక్తస్రావంతో ఉన్న బాధితులను ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడేలా చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అత్యంత వేగంగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారందరూ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందు తున్నారు. ఆపత్కాలంలో తక్షణమే స్పందించి ఏడుగురి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బందిపై స్థానికులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.



చైతన్యరథం

## రాంబిల్లిలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటన

### రెన్యూ ఎనర్జీ శంకుస్థాపన ఏర్పాట్ల పరిశీలన



అనకాపల్లి(చైతన్యరథం): అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లిలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. రాంబిల్లిలో రేపు శంకుస్థాపన చేయనున్న రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సోలార్ ప్రాజెక్టు శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జీలు, అధికారులతో సమీక్షించారు. శాఖల వారీగా ఏర్పాట్లను గురించి అడిగి తెలుసుకుని ఏర్పాట్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సుమారు రూ.5400 కోట్ల వ్యయంతో 6 గిగా వాట్ల ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపనపై హర్షం వ్యక్తం చేశారు. అనకాపల్లి అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని తెలిపారు. పరిశ్రమలు, పెట్టుబడులకు అనకాపల్లి కేంద్రంగా మారడం శుభపరిణామమన్నారు. ట్రాఫిక్, ఆహారం, మంచినీరు, మజ్జిగ గ్యాలరీలో సదుపాయాలపై ఆరా తీశారు. వేసవి దృష్ట్యా మంచినీరు, మజ్జిగ సరఫరా, తిరిగి వెళ్లేటప్పుడు ఎక్కువ దూరం ఎండలో వెళ్లకుండా చూడాలని ఆదేశించారు.

# లేపాక్షి భూములపై 'సాక్షి' విషప్రచారం..

## వైఎస్సార్ కాలపు పాపాన్ని కూటమికి అంటగడతారా?

దశాబ్దాల క్రితం నాటి భూ దోపిడీని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వైసీపీ రోత పత్రిక 'సాక్షి' అబద్ధాల పునాదులపై కథనాలు అల్లుతోంది. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి కేటాయించిన వేలాది ఎకరాల భూములను గత వైఎస్సార్ హయాంలో సొంత ప్రయోజనాల కోసం ఏ విధంగా ధారాదత్తం చేశారో, నేడు కూటమి ప్రభుత్వం వాటిని ఎలా సంరక్షిస్తోందో వివరిస్తూ ప్రభుత్వం పక్కా ఆధారాలతో స్పష్టత ఇచ్చింది. 'సాక్షి' పత్రికలో లేపాక్షి నాలెడ్జ్ హబ్ (లాఖ) భూములపై వచ్చిన కథనం పూర్తిగా రాజకీయ దుర్బుద్ధితో, వాస్తవాలను వక్రీకరిస్తూ రాసింది మాత్రమే తప్ప అందులో వాస్తవాలు ఏకోశానా లేవు. నాటి వైఎస్సార్ పాలనలో జరిగిన అతిపెద్ద భూ కుంభకోణాన్ని నేడు కూటమి ప్రభుత్వానికి అంటగట్టడం "దొంగే దొంగ అన్నట్టు" ఉంది. అంతేకాక వైసీపీ తన కాలం నాటి 'క్విడ్ ప్రోకో' అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే ఇటువంటి దుష్ప్రచారానికి ఒడిగడటం అత్యంత హేయమైన చర్య.

### వైఎస్సార్ హయాంలో 'క్విడ్ ప్రోకో' బాగోతం

లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూముల వివాదానికి మూలబీజం 2008-09 కాలంలో వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో జరిగిన భారీ భూ దోపిడీలోనే నిక్షిప్తమై ఉంది. అప్పట్లో అనంతపురం జిల్లాలో ఏరోస్పేస్, డిఫెన్స్, ఐటీ, టెక్స్‌టైల్ వంటి బహుళ రంగాల పార్కులను నిర్మిస్తామని... తద్వారా లక్షలాది మందికి ఉద్యోగాలిస్తామని నమ్మబలికి 'ఇందూ ప్రాజెక్ట్స్'కు చెందిన ఇందుకూరి శ్యామ్‌ప్రసాద్ రెడ్డికి ఏకంగా 8,844 ఎకరాల ప్రభుత్వ, పట్టా భూములను ధారాదత్తం చేశారు. ఆ సమయంలో బహిరంగ మార్కెట్ విలువ ఎకరాకు రూ.1.5 లక్షల నుంచి రూ. 12 లక్షల వరకు పలుకుతుంటే పాలకుల అండదండలతో కేవలం రూ.50వేల నుంచి రూ.1.75 లక్షలకే అత్యంత చౌకగా అప్పగించి ప్రభుత్వ ఖజానాకు గండికొట్టారు. ఈ అసంబద్ధ కేటాయింపుల వల్ల ప్రభుత్వానికి కనీసం రూ..37.91 కోట్ల మేర ప్రత్యక్ష నష్టం వాటిల్లిందని 'కాగ్' నివేదిక గణాంకాలతో సహా బట్టబయలు చేసింది. ఈ మొత్తం వ్యవహారంలో అత్యంత విచారకరమైన, విస్తుపోయే నిజం ఏమిటంటే... ఈ భూముల కేటాయింపునకు ప్రతిఫలంగా ఇందూ గ్రూప్ రూ.50 కోట్లను నాటి ముఖ్యమంత్రి కుమారుడు జగన్మోహన్ రెడ్డికి చెందిన జగతి పబ్లికేషన్స్ వంటి సూట్‌కేస్ కంపెనీల్లో పెట్టుబడిగా పెట్టింది. ఇది పక్కాగా ప్రణాళికాబద్ధంగా జరిగిన 'క్విడ్ ప్రోకో' (అంటే మీరు నాకు భూములివ్వండి-నేను మీ కంపెనీల్లో పెట్టుబడులు పెడతాను) రాజకీయమని, ప్రజల ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టి అందుకు ప్రతిఫలంగా లంచాలు పొందారని సీబీఐ తన 11వ ఛార్జిషీట్‌లో సవివరంగా పేర్కొంది. ఏపీఐఐసీ అధికారుల సహకారంతో జరిగిన ఈ కుంభకోణంతో వేలాది మంది రైతులు తమ జీవనాధారమైన భూములను కోల్పోగా, లబ్ధిదారులు మాత్రం వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేశారని విచారణ సంస్థలు నిర్ధారించాయి.




### బ్యాంకులను మోసం చేసి వేల కోట్ల దోపిడీ

ప్రాజెక్టు పేరుతో వేలాది ఎకరాల భూములు పొందిన ఇందూ గ్రూప్ అక్కడ ఒక్క పరిశ్రమ కూడా పెట్టకుండానే దేశంలోని ప్రముఖ బ్యాంకులను నిలువునా ముంచింది. ఏపీఐఐసీ అధికారుల అండదండలతో సుమారు 4,397 ఎకరాలను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రూ.790 కోట్ల భారీ రుణాలను పొందింది. ఐడీబీఐ, ఎస్‌బీహెచ్, కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను సైతం తప్పుదోవ పట్టించి, ఆ నిధులను ప్రాజెక్టు అవసరాలకు కాకుండా ఇతర వ్యాపారాలకు మరియు వ్యక్తిగత ప్రయోజనాల కోసం మళ్లించినట్లు విచారణలో వెల్లడైంది. నిబంధనలకు విరుద్ధంగా సేల్ డీడ్ సృష్టించి, మార్ట్‌గేజ్‌కు అనుమతించడం ద్వారా ప్రభుత్వం ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.874 కోట్లకు పైగా నష్టపోయేలా చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 1.5 లక్షల మందికి ఉద్యోగాలిస్తామని వైఎస్సార్ హయాంలో ఆర్భాటంగా ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఒక్క పారిశ్రామిక యూనిట్ కూడా ఏర్పాటు కాకపోవడంతో వేలాది మంది రైతులు ఉపాధి కోల్పోయి రోడ్డునపడ్డారు. చివరకు ఇందూ గ్రూప్ అప్పులు రూ.4వేల కోట్లకు పెరిగిపోవడంతో సంస్థ దివాలా తీసి ఈ భూములు ఎన్‌సీఎల్‌టీ (లిజా) పరిధిలోకి వెళ్లి వేలం దశకు చేరుకున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం ఈ వేలం ప్రక్రియపై మౌనం వహించి తమ బినామీలకు మేలు చేయాలని చూస్తే.... నేడు కూటమి ప్రభుత్వం ఆ భూములను చట్టబద్ధంగా రక్షించి తిరిగి ప్రభుత్వ హక్కుల్లోకి తీసుకువచ్చేం దుకు గట్టి చర్యలు తీసుకుంటోంది.

### చంద్రబాబునాయుడు పారదర్శక చర్యలు: భూముల రక్షణే లక్ష్యం

వైసీపీ హయాంలో ఈ భూములపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉండి తమ బినామీలకు కట్టబెట్టాలని చూశారని కూటమి ప్రభుత్వం ఆరోపించింది. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆ భూములను రక్షించి, అభివృద్ధి పథంలో నడిపించేందుకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు.

1. 22-ఎ జాబితా నుంచి తొలగింపు-ప్రభుత్వ ఆస్తిగా గుర్తింపు: ఏపీఐఐసీకి చెందిన 66,157 ఎకరాల భూములను 22-ఎ (నిషేధిత జాబితా) నుంచి తొలగిస్తూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇది ఎవరికో అమ్మడానికి కాదు. భూములను ఏపీఐఐసీ పేరుతో రిజిస్టర్ చేసి ప్రభుత్వ ఆస్తిగా పూర్తిస్థాయిలో రక్షించడానికే. దీనిని 'బినామీ గ్రబ్' అని సాక్షి ప్రచారం చేయడం దుర్మార్గం.

2. లేపాక్షి ఇండస్ట్రియల్ పార్క్ ప్రణాళిక: లేపాక్షిలో 23వేల ఎకరాల విస్తీర్ణంలో ఒక భారీ ఇండస్ట్రియల్ పార్క్ లేదా సిటీ నిర్మించాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. తద్వారా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి అనంతపురం జిల్లాను పారిశ్రామిక హబ్‌గా మార్చాలని పట్టుదలతో ఉంది.

3. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అమలు: భూ కబ్జాదారుల పీచమణిచేందుకు చంద్రబాబునాయుడు 'ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్-2024'ను అమలులోకి తెచ్చారు. దీని ప్రకారం భూ కబ్జాలకు పాల్పడే వారికి 10 నుంచి 14 ఏళ్ల వరకు జైలు శిక్ష పడేలా కఠిన నిబంధనలు రూపొందించారు.

4. రీ-సర్వే 2.0: వైసీపీ హయాంలో హడావిడిగా అవకతవకలతో జరిగిన భూ సర్వేను నిలిపివేసి శాస్త్రీయ పద్ధతిలో 223 రోజుల సమయం కేటాయించి నాణ్యమైన రీ-సర్వేను కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇప్పటికే 7,926 గ్రామాల్లో సర్వే పూర్తయింది.

### వైసీపీ చేసిన భూ దోపిడీలు

గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ భూ పరిపాలన వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైందని, 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2024' పేరుతో ప్రజల ప్రైవేటు ఆస్తులను సైతం హస్తగతం చేసుకునేలా ఒక ప్రమాదకరమైన కుట్రకు తెరలేపారని కూటమి ప్రభుత్వం తీవ్రంగా ధ్వజమెత్తింది. ప్రజల భూములపై హక్కులను కాలరాసే ఈ నల్ల చట్టాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసి యజమానులకు భరోసా కల్పించింది. జగన్ తన వ్యక్తిగత విలాసాల కోసం, తన హెలిప్యాడ్ నిర్మాణం నిమిత్తం ఉండవల్లిలో ఒక నిరుపేద రైతుకు చెందిన 10 ఎకరాల భూమిని అక్రమంగా '22-ఎ' (నిషేధిత జాబితా)లో పెట్టించి కబ్జా చేశారని ప్రభుత్వం ఆధారాలతో ఎండగట్టింది. కేవలం ప్రచారం కోసం సర్వే రాళ్లపై తన ఫొటోలు చెక్కించుకోవడానికి రూ.700 కోట్లు, భూ హక్కు పత్రాలపై ఫొటోల ముద్రణ కోసం మరో రూ. 13కోట్లు చొప్పున మొత్తం వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు.

అంతే కాకుండా వైసీపీ హయాంలో సుమారు 4.21 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమయ్యాయని రెవెన్యూ శాఖ నిర్ధారించింది. నిబంధనలకు విరుద్ధంగా 4.21 లక్షల ఎకరాలను 22-ఎ జాబితా నుంచి తొలగించి తమ బినామీలకు దోచిపెట్టారు. గత ఐదేళ్లలో జరిగిన మొత్తం 13.59 లక్షల ఎకరాల ఫ్రీహోల్డ్ ప్రక్రియలో సుమారు 5.74 లక్షల ఎకరాల్లో భారీ అవకతవకలు జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

### నిజం నిలకడమీద తెలుస్తుంది

"దోచింది జగన్ వర్గీయులు-రక్షిస్తోంది కూటమి ప్రభుత్వం" అంటూ ముందుకు వెళ్తున్న చంద్రబాబునాయుడు ప్రభుత్వం అనంతపురం జిల్లా రైతుల ప్రయోజనాలే పరమావధిగా అడుగులు వేస్తోంది. వైఎస్సార్ హయాంలో అభివృద్ధి పేరుతో వేలాది మంది రైతుల నోళ్లు కొట్టి వారిని భూమిలేని కూలీలుగా మార్చిన వైసీపీ, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని నీతులు చెప్తోందని కూటమి మండిపడుతోంది. నాడు దోపిడీకి పాల్పడిన వారు నేడు 'సాక్షి' పత్రిక సాక్షిగా అబద్ధపు రాతలతో ప్రజలను పక్కదారి పట్టించాలని చూడటం వారి నైజానికి నిదర్శనం. గత ఐదేళ్ల పాలనలో ఈ భూముల సమస్యను పరిష్కరించకుండా ఎన్‌సీఎల్‌టీ వేలం ప్రక్రియను అడ్డుకోకుండా మౌనంగా ఉండి తమ బినామీలకు మేలు చేయాలని చూసిన జగన్‌రెడ్డికి... ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న పారదర్శక ప్రక్షాళన చూసి ఓర్వలేక కడుపుమంట మొదలైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదల, పారదర్శక విధానాలతో ఇప్పుడు లేపాక్షి భూములు ప్రభుత్వపరమై మళ్లీ ప్రజల ఆస్తిగా మారుతున్నాయి. అక్కడ 23వేల ఎకరాల్లో భారీ ఇండస్ట్రియల్ పార్కు నిర్మించి వేలాది మంది యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది.

వైసీపీ సృష్టించిన ఈ దశాబ్ద కాలపు భూ చిక్కుముడులను విప్పి అనంతపురం జిల్లాను పారిశ్రామిక హబ్‌గా మార్చడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి ఈ భూములు కీలక మైలురాయిగా మారుతాయని ప్రభుత్వం గట్టిగా విశ్వసిస్తోంది. నిజం ఎప్పుడూ నిలకడమీదే తెలుస్తుంది. జగన్ వర్గీయుల భూ దోపిడీని తుడిచివేసి అక్కడ పరిశ్రమల కోట నిర్మిస్తామని కూటమి ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

- బి.నిర్మలాజ్యోతి, అనలిస్ట్
టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# తూర్పు తీరానికి కార్గో రైల్ టెర్మినల్

- రామాయపట్నం పోర్టు సమీపంలో
- ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి
- రైలు రవాణా 45 శాతానికి పెంపే లక్ష్యం
- మొత్తం నాలుగు దశల్లో అభివృద్ధి
- 2027 నాటికి మొదటి దశ పూర్తి
- మూడురాష్ట్రాలకు అందనున్న రవాణా సేవలు
- ఏటా 10 కోట్ల టన్నుల వరకు అవకాశం
- రైలు-రోడ్డు మార్గాల అనుసంధానంతో
- సరకు రవాణా సులభతరం



అమరావతి(చైతన్యరథం): రామాయపట్నం పోర్టుకు అను సంధానంగా రూ.1615 కోట్లతో కార్గో రైల్ టెర్మినల్ ఏర్పాటు కానుంది. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా తెట్టు సమీపంలో చేవూరు, మోచర్ల గ్రామాల పరిధిలో దీన్ని ఏర్పాటు చేస్తారు. రామాయపట్నం కార్గో రిసెప్షన్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పేరిట పోర్టు సమీపంలో ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది. దీనిద్వారా రైలు-రోడ్డు మార్గాలు అనుసంధానమై సరకు రవాణా సులభమవుతుంది. 2027 జనవరి నాటికి ప్రాజెక్టు మొదటిదశ పనులు పూర్తిచేయాలన్నది లక్ష్యం. 2028 డిసెంబరు నాటికి మిగిలిన మూడు దశలు పూర్తవుతాయి. దీనిద్వారా 1300 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా.

**తూర్పుతీరంలో సరకు రవాణాకు డిమాండ్**

రామాయపట్నం, కృష్ణపట్నం, విశాఖపట్నం పోర్టులు.. విశాఖ -చెన్నై, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడాల అభివృద్ధి తో తూర్పుతీరంలో సరకు రవాణాకు డిమాండ్ పెరుగు తుందని అందనా. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, కర్ణాటక. మహారాష్ట్రలోని పలు ప్రాంతాలకు సరకు రవాణా సేవలు అందనున్నాయి. ప్రాజెక్టులో భాగంగా బల్క్ హ్యాండ్లింగ్, వేర్ హౌసింగ్ సౌకర్యాలు, కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలు, ఆటోమొబైల్, లాజిస్టిక్స్ యార్డు, రసాయనాల నిర్వహణకు ప్రత్యేక జోన్‌లతో ఆధునిక మల్టీమోడల్ కార్గో రైల్ టెర్మినల్ అందుబాటులోకి వస్తుంది.

**429 ఎకరాల్లో అభివృద్ధి**

ఈ ప్రాజెక్టును 429 ఎకరాల్లో నాలుగు దశల్లో సంస్థ అభివృద్ధి చేయనుంది. మొదటి దశలో చేవూరులోని 153.77 ఎకరాల్లో లాజిస్టిక్ మౌలిక సదుపాయాలు కల్పిస్తుంది. తదుపరి మూడు దశల్లో 275 ఎకరాల్లో మిగతా సౌకర్యాలు సమకూరుస్తుంది. రెండోదశలో రూ.325 కోట్లు, మూడోదశలో రూ.500 కోట్లు, నాలుగో దశలో రూ. 555 కోట్లు సంస్థ పెట్టుబడిగా పెట్టనుంది. ఈ ప్రాంతంలో రేక్ నిర్వహణ పాదుర్యం ప్రస్తుతం నెలకు 18 రేక్‌లుగా ఉంది. దీన్ని 135 రేక్‌లకు పెంచేలా ప్రాజెక్టును రూపొందించారు. 2030 నాటికి రైలు రవాణాను 27 శాతం నుంచి 45 శాతానికి పెంచాలన్నదే కేంద్రం ఆలోచన. తద్వారా సరకు రవాణా వ్యయాన్ని తగ్గించాలన్నది లక్ష్యం. ప్రస్తుతం రోడ్డు మార్గంలో సుమారు 65% వరకు రవాణా అవుతోంది.

**ఏటా 10 కోట్ల టన్నుల వరకు రవాణా**

కార్గో రైల్ టెర్మినల్ ద్వారా బొగ్గు, ఇనుప ఖనిజం, సిమెంటు, ఇతర ఉత్పత్తులు కలిపి ఏటా సుమారు 100 మిలియన్(10 కోట్ల) టన్నుల వరకు సరకు రవాణాకు అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఏటా గరిష్ఠంగా 40 ఎంటీల బొగ్గు రవాణాకు అవకాశం ఉంటుంది. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల్లోని పారిశ్రామిక అవసరాలకు బొగ్గు రవాణాకు అవకాశం ఏర్పడుతుంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, దక్షిణ భారతదేశంలోని మైనింగ్, స్టీల్ క్లస్టర్లకు ఇనుప ఖనిజం, ఉక్కు కార్గో ద్వారా ఏటా గరిష్ఠంగా 25 ఎంటీల వరకు రవాణాకు అవకాశం ఏర్పడుతుంది. దక్షిణ ప్రాంతంలో పట్టణీకరణ, మౌలిక సదుపాయాల వృద్ధి కారణంగా సిమెంట్, క్లింకర్ నిర్మాణ సామగ్రి, గరిష్ఠంగా 15 ఎంటీల మేరకు రవాణాకు అంచనా. వ్యవసాయ, శుద్ధి, ప్రాసెసింగ్ పరిశ్రమల నుంచి వచ్చే ఎరువులు, పెట్రోలి యం, రసాయనాలు, ఖనిజాలు సుమారు 20 ఎంటీల రవాణాకు అవకాశం ఉంటుంది. కంటెయినరైజ్..త్వరగా పాడయ్యే కార్గో.. వ్యవసాయ, సముద్ర ఉత్పత్తులు సుమారు 8 ఎంటీల వరకు ఉంటాయని అంచనా వేస్తున్నారు.

# దళిత ద్రోహి జగన్‌రెడ్డి.. హంతకులకు రెడ్ కార్పెట్

- సుబ్రహ్మణ్యం హత్యకేసు నిందితులకు కొమ్ముకాస్తున్నారు
- కాకినాడ వైసీపీ ఆఫీస్ ఎదుట దళిత సంఘాల భగ్గు
- సాక్షులను బెదిరిస్తున్న అనంతబాబు అరెస్టుకు డిమాండ్
- ద్వారంపూడి కాపాడే యత్నం చేస్తున్నారని ఆగ్రహం
- అమలాపురంలోనూ పెద్దఎత్తున నిరసన కార్యక్రమం




కాకినాడ, అమలాపురం(చైతన్యరథం): దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసు వ్యవహారం కాకినాడలో మరోసారి తీవ్ర దుమారం రేపుతోంది. ప్రధాన నిందితుడైన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు సాక్షులను తీవ్రస్థాయిలో భయభ్రాంతులకు గురిచేయ డాన్ని నిరసిస్తూ కాకినాడలో దళిత సంఘాలు కదం తొక్కాయి. వారికి మద్దతుగా టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కాకినాడజిల్లా వైసీపీ పార్టీ కార్యాలయం ఎదురుగా ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దళిత నాయకులు "జగన్‌రెడ్డి దళిత ద్రోహి" అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. దళితుడిని చంపిన హంతకులకు జగన్ అడుగడుగునా కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. "గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో దళితుల రక్తం పీల్చుకు తాగాడు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం దళితులుకావాలి.కానీ మాప్రాణాలు తీసిన హంతకులకు మాత్రం రెడ్‌కార్పెట్ పరుస్తారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని దారుణంగా కొట్టి చంపి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన అనంత బాబుతో జగన్ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నారు. దళితుల పట్ల జగన్‌రెడ్డికి ఉన్న కపట ప్రేమకు, ఆయన దళిత ద్రోహి అనడానికి ఇదే నిదర్శనమని ధ్వజమెత్తారు.

**"సాక్ష్యాల తారుమారు వెన్నతో పెట్టిన విద్య**

సాక్ష్యాలను తారుమారు చేయడం వైసీపీ నేతలకు వెన్నతో పెట్టిన విద్య. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా వీరికి బుద్ధి రాలే దు. సాక్షులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున అడ్వాన్స్ ఇచ్చి మొత్తం 3 లక్షలు డబ్బు ఆశ చూపడం, తమకు అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే 'వివేకా కేసులా మీ శవాలు కూడా దొరకవు' అని బెదిరించడం వారి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డా రు. కూటమి ప్రభుత్వంలో సిట్ దర్యాప్తులో సుబ్రహ్మణ్యం శరీ రంపై 31 గాయాలు ఉన్నాయని, గత ప్రభుత్వంలో పోలీసులతో కుమ్మక్కై సీసీ టీవీ ఫుటేజీలు మాయం చేశారని వాస్తవాలు వెలుగులోకి రావడంతో వైసీపీ నేతల్లో వణుకు పుట్టింది. అందుకే సాక్షులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దళిత నేతలు ఆరోపించారు. కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తీరుపైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతబాబుతో పాటు, ఆయన భార్యను కూడా ఈ కేసు నుంచి తప్పించడానికి ద్వారంపూడి అన్ని విధాలా తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వారిని రక్షించేందుకు వత్తాసు పలక డం ఆయన దళిత వ్యతిరేక విధానాలకు అద్దం పడుతోందని మండిపడ్డారు. హంతకులకు సహకరిస్తున్న ద్వారంపూడికి దళిత సమాజం తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

**సాక్షులకు రక్షణ కల్పించాలి**

తక్షణమే ఈ కేసులోని సాక్షులకు పోలీసు రక్షణ కల్పించాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని బెదిరింపులకు పాల్పడుతున్న అనం తబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, కాకినా డ సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంబటి చిన్న, వీరితో పాటు దళిత సంఘాలు, నాయకులు సీకోటి అప్పలకొండ, పలివెల రవి, కంచి కట్ల నాగభూషణం, దూల సత్యనారాయణ, కాదా నాగేశ్వరరావు, పోలేపల్లి జగన్, నాగరాజు, పెదపాటి కుమార్, బండి గబ్బర్, మంగారావు, నాని, సుందరపల్లి తేజ, డోకుబుర్ర రాజు, సామంతుల నాగేంద్ర తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

**అమలాపురంలోనూ గళమెత్తిన దళిత సంఘాలు**

అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఎమ్మెల్సీ అనంత బాబుకు వ్యతిరేకంగా గళమెత్తిన దళిత సంఘాలు ఆందోళన నిర్వహించాయి. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడైన అనంతబాబును తక్షణమే అరెస్ట్ చేయాలని నినాదాలు చేశారు. రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన నిర్వహించారు. సుప్రీం కోర్టు ఆదేశించిన నిందితుడిని అరెస్ట్ చేయకపోవడంపై దళిత నాయకుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షులను బెదిరిస్తూ డబ్బు ఆశ చూపి కేసును నీరుగార్చేందుకు అనంతబా బు ప్రయ త్నిస్తున్నారని ఆరోపించారు. బాధితుడి కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అనంతబా బుతో పాటు ఈ హత్యలో సహకరించిన వారిని కూడా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.




# వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును అరెస్టు చేయాలని
# రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాల నిరసనలు

- సాక్షులను ప్రలోభపెట్టి కేసును నీరుగార్చే ప్రయత్నం
- అంబేద్కర్ విగ్రహాల ఎదుట పెద్దఎత్తున ఆందోళనలు

అమరావతి(చైతన్యరథం): దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడైన ఎమ్మెల్సీ అనంతబాబు తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. సాక్షులను బెదిరిస్తూ, డబ్బు ఆశ చూపించి కేసును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారని నిరసనలు చేపట్టారు. అనంతబాబుకు అనుకూలంగా కోర్టులో సాక్ష్యం చెప్పేందుకు సాక్షులకు ఒక్కొక్కరికి రూ.3 లక్షలు బలవంతంగా సుపారీ ఇవ్వడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమలాపురంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టి అనంతబాబును తక్షణమే అరెస్ట్ చేయాలని నినాదాలు చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరా టం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కాకినాడలో వైసీపీ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసనలో దళిత సంఘాలు ఘాటుగా స్పందించాయి. దళితుడిని హత్య చేసిన నిందితుడికి రాజకీయంగా జగన్ అండ లభిస్తోందని, సాక్షులను బెదిరించడం ప్రజాస్వామ్యానికి ముప్పని పేర్కొన్నారు. ఈ కేసులో సాక్షులకు తక్షణ పోలీసు రక్షణ కల్పించి, నిందితులపై కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.

### రాజమండ్రిలో నిరసన కార్యక్రమం

రాజమహేంద్రవరం నగరంలోని గోకవరం బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో భారీఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్‌కుమార్ నాయకత్వంలో పలువురు దళిత నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాక్షుల ను బెదిరిస్తూ డబ్బు ఆశ చూపించి కేసును ప్రభావితం చేసే ప్రయ త్నాలు తాడేపల్లి ప్యాలెస్ నేతృత్వంలో జరుగుతున్నాయని ఆందోళ న వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేసులో పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి నిజాలను వెలుగులోకి తేవాలని, బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సాక్షులకు తక్షణ పోలీసు రక్షణ కల్పించా లని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ హత్యలో పాల్గొన్న వారందరినీ చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని, దళితులపై జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిగణించాలని దళిత నాయకు లు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఈ ఆందోళనలు బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆగవని స్పష్టం చేశారు.




# కుల విద్వేషాలను రెచ్చగొట్టేలా సాక్షి ప్రసారాలు

**యాజమాన్యంపై కాపు సంఘాల ఆగ్రహం**

**కాకినాడ, కోనసీమ జిల్లాల ఎస్పీలకు ఫిర్యాదు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని వినతి**

**రాజమండ్రి స్టేషన్‌లోనూ ఫిర్యాదు, కేసు నమోదు**

కాకినాడ/అమలాపురం(చైతన్యరథం): కాపు, కమ్మ సామాజిక వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సాక్షి టీవీ ప్రసారం చేసిన కార్యక్రమంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు చెందిన కాపు సంఘాల నాయకులు సంబంధి త ఎస్పీలకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఇటీవల సాక్షి టీవీ లో ప్రసారమైన "కాపులను నరికేస్తాం! టీడీపీస్ బుచ్చయ్య చౌదరి" అనే శీర్షికతో కూడిన వీడియోలో ఉద్దేశపూర్వకంగా కాపు సామా జిక వర్గాన్ని రెచ్చగొట్టేలా కమ్మ-కాపు వర్గాల మధ్య వైరం పెంచేలా వ్యాఖ్యానాలు ప్రసారం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రాజకీయ విమర్శల హద్దులు దాటి సమాజంలో కులాల మధ్య ఉద్రిక్తతలు సృష్టించేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఈ ప్రసారం ఉందని తెలిపారు. ప్రత్యేకంగా "స్వీయ రక్షణ", "ప్రత్యక్ష పోరాటం" వంటి పదజాలాన్ని ప్రోత్సహించేలా ప్రసారం చేయడం ద్వారా ప్రజలను హింస వైపు ప్రేరేపించే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రసా రాలు మీడియా నైతిక విలువలకు విరుద్ధమే కాక, సమాజంలో సామరస్యాన్ని దెబ్బతీసే చర్యలుగా వారు అభివర్ణించారు. ఈ నేప థ్యంలో సాక్షి యాజమాన్యం, సంబంధిత బాధ్యులపై చట్టప్రకారం కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, కుల విద్వేషాలను రెచ్చగొట్టే ఆ వీడియోను తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకో వాలని ఎస్పీని కోరారు. సమాజంలో శాంతి, సామరస్యాలను కాపాడటం ప్రతి మీడియా సంస్థ బాధ్యత అని, బాధ్యతాయుత జర్నలిజాన్ని పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు. కాపు సంఘాల నాయకులు ముమ్మిడి కోటేశ్వర్‌రావు, కొండమూరు మెహర్ గంగాధర్, తొర్రేటి లక్ష్మీ నారాయణ, మునగాల చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



### కోనసీమ ఎస్పీకి కాపు యువత ఫిర్యాదు

సాక్షి మీడియాలో వచ్చిన తప్పుడు కథనాలపై కాపు యువత అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనాకు ఫిర్యాదు చేశారు. సాక్షి మీడియాలో వచ్చిన కథనాలపై కాపు యువత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుచ్చ య్య చౌదరిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ.. కులాల మధ్య విభేదాలు సృష్టించేలా సాక్షి మీడియా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా కులాల మధ్య శత్రుత్వాన్ని ప్రేరేపించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే కంటెంట్‌ను ప్రసారం చేసినందుకు సాక్షి టీవీ యాజమాన్యం, ఎడిటోరియల్ విభాగంపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కేవలం కాపు సమాజాన్నే లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్నట్టు చిత్రీకరించడం హేయమైన చర్య పేర్కొన్నారు. కాపులపై కక్షతో సాక్షి మీడియా కథనాలు ప్రసారం చేయడం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. సాక్షి టీవీపై నిషేధం విధించాలని డిమాండ్ చేశారు.

### రాజమండ్రి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

కులమత విద్వేషాలను రెచ్చగొట్టేలా సాక్షి పత్రికలో వచ్చిన కథనాలపై సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి రాజ మండ్రి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.





చైతన్యరథం

# అనకాపల్లికి సౌర కళ!

## రెన్యూ భారీ సోలార్ ప్రాజెక్ట్‌కు నేడు శంకుస్థాపన

అనకాపల్లి జిల్లా
రాంబిల్లిలో
**సోలార్**
**ఇంగోట్-వేఫర్**
తయారీ కేంద్రం

**రూ.5400**
**కోట్ల**
పెట్టుబడి పెడుతున్న
రీన్యూ ఎనర్జీ గ్లోబల్
(RENEW) సంస్థ

**2,100**
మందికి
పైగా ప్రత్యక్ష
మరియు పరోక్ష
ఉపాధి
అవకాశాలు



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్

- ఎల్.కోట క్యాంప్ కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కోళ్ల



ఎల్.కోట (చైతన్యరథం): ఎల్.కోట క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో భాగంగా నియోజకవర్గ ప్రజల నుంచి ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే నా బాధ్యతగా భావిస్తూ, వచ్చిన ప్రతి వినతిపై సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ప్రజాదర్బార్‌లో మొత్తం 46 వినతులు రాగా.. అందులో ప్రధానంగా పెన్షన్లకు సంబంధించి 26 మరియు ఇళ్ల స్థలాల కోసం 13 అభ్యర్థనలు అందాయి. అర్హులైన వారి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తూ, ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యాటకానికి సరికొత్త చిరునామాగా త్రిశూల్

- నిర్మాణ పనులను పరిశీలించిన వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం (చైతన్యరథం): పర్యాటకానికి సరికొత్త చిరునామాగా కైలాసగిరిపై నూతనంగా నిర్మించిన త్రిశూల్ ప్రాజెక్ట్ మారనుందని వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ అన్నారు. బుధవారం సాయంత్రం కైలాసగిరిపై నిర్మాణంలో ఉన్న త్రిశూల్ పనులను ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు. సుమారు 65 అడుగుల ఎత్తున దమరుకంతో కూడిన త్రిశూల్ పరిసరాలు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా పచ్చదనం పెంపొందించాలని ఆదేశించారు. త్రిశూలం సమీపంలో డెకరేటెడ్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చెయ్యాలని సూచించారు. నిరంతరం త్రిశూల్ పరిసరాలు ఆధ్యాత్మికత వాతావరణం ఉట్టిపడేలా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ఓంకార నాదం వినిపించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. సందర్శకులు సేదతీరే విధంగా బెంచీలను ఏర్పాటు చేయాలన్నారు. వచ్చే వారంలో త్రిశూల్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్రిశూల్ ప్రాజెక్టు గురించి విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి ప్రధాన ఇంజినీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ భవానిశంకర్, కార్యనిర్వాహక ఇంజనీర్ JCP సింగ్, డి.ఎఫ్.ఓ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై అవగాహన సదస్సు



కురుపాం (చైతన్యరథం): మహిళల భద్రతపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోందని పాలకొండ డీఎస్పీ రాంబాబు అన్నారు. బుధవారం కురుపాం మండలం ఉదయపురం బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలు, వేధింపుల నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలి, హెల్ప్ లైన్ నంబర్ల వినియోగం తదితర అంశాలను వివరించారు. అనంతరం సైబర్ నేరాలు, ఓటీపీ, బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోకూడదని, అపరిచిత ఫోన్ కాల్స్, సోషల్ మీడియాలో జరుగుతున్న మోసాలపై జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ సదస్సులో ఎల్విన్ పేట సీఐ బి.హరి, ఎస్సై నీలకంఠరావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలంతా హత్యా రాజకీయాలు చేస్తున్నారు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): వైసీపీ నాయకులు అరాచకవాదులుగా మారారని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్ర విమర్శలు చేశారు. జగన్ సహా ఆ పార్టీ నేతలంతా హత్యా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజమహేంద్రవరంలో గోరంట్ల మీడియాతో మాట్లాడారు. "నేను ఓ వర్గాన్ని విమర్శించినట్లు సాక్షి మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా వ్యాఖ్యలను వక్రీకరించి రాస్తున్నారు. కులాలు, మతాల మధ్య వైషమ్యాలు సృష్టించొద్దని కోరుతున్నా. తప్పుడు రాతలపై క్షమాపణలు చెప్పాలి.. లేకుంటే పరువు నష్టం దావా వేస్తా. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించడమే జగన్ లక్ష్యంగా మారింది" అని గోరంట్ల మండిపడ్డారు.

## అనకాపల్లిలో మరో రూ.5400 కోట్లతో భారీ పరిశ్రమ

- నేడు శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబునాయుడు
- 2100 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



అనకాపల్లి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రానుంది. అనకాపల్లి జిల్లా పేరు పారిశ్రామిక రంగంలో మరోసారి మార్మోగనుంది. అనకాపల్లి జిల్లాలో ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగిన సంగతి తెలిసిందే. తాజాగా అనకాపల్లి జిల్లాకు మరో భారీ పెట్టుబడి వస్తోంది. అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లిలో రూ.5,400 కోట్ల పెట్టుబడితో సోలార్ ఇంగోట్ వేఫర్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఈ సోలార్ ఇంగోట్ వేఫర్ యూనిట్ ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు (ఏప్రిల్ 23) శంకుస్థాపన చేయనున్నారు. ఈ విషయాన్ని ఏపీ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రాజెక్టులో భాగంగా 4,200 కోట్ల రూపాయలతో 6 గిగావాట్ల సామర్థ్యంతో కూడిన సోలార్ ఇంగోట్ వేఫర్ తయారీ ప్లాంట్ నెలకొల్పుతారు. మరో 1200 కోట్ల రూపాయలతో హైబ్రిడ్ క్యాప్టివ్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 2,100 మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రెండు సంవత్సరాలలోపు ఈ ప్రాజెక్టులు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు సోలార్ సెల్స్, సోలార్ పీవీ మాడ్యూల్స్ తయారీలో ఇంగోట్స్, వేఫర్స్ కీలకం. ఈ నేపథ్యంలో వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయటం ద్వారా.. దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే గురువారం సీఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. అమరావతి నుంచి ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు బయల్దేరనున్న సీఎం చంద్రబాబునాయుడు.. 11:10 గంటలకు శంకుస్థాపన వేదిక వద్దకు చేరుకుంటారు. కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని మధ్యాహ్నం 02:35 గంటలకు అమరావతి చేరుకుంటారు. అనకాపల్లి జిల్లాకు తరలివస్తున్న పెట్టుబడులు మరోవైపు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా.. అనకాపల్లి జిల్లాకు పెట్టుబడులు తరలివస్తున్నాయి. ముఖ్యంగా గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. రాంబిల్లి మండలంలోనే రూ.8,175 కోట్లతో లిథియం అయాన్ బ్యాటరీ గిగా ఫ్యాక్టరీని ఏర్పాటుకు ప్రణాళికలు రచిస్తున్నారు. అలాగే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి పునాది పడింది. నక్కపల్లిలో డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయనున్నారు. ఈ పెట్టుబడుల ద్వారా అనకాపల్లి జిల్లాలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు చెప్తున్నారు. అలాగే అనకాపల్లి జిల్లా ఉత్తరాంధ్ర ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధికి కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీ శ్రీ భరత్ అన్నారు. పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 62,63 వార్డుల్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పశ్చిమ ఎమ్మెల్యే పి. గణబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. సుమారుగా రూ.90 లక్షల ప్రజాధనంతో నిర్మించిన పబ్లిక్ పార్క్, మూడు సామాజిక భవనాలను ప్రారంభించారు. అనంతరం 40వ వార్డు గాంధీ గ్రామ్ కార్మిక ప్రభుత్వ బీమా ఆసుపత్రి (ఈఎస్ఐ)ను సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. కార్మికులకు అందించే వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫణింద్రకు సూచించారు. ఆసుపత్రికి కేటాయించిన కొత్త అంబులెన్సు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో జోనల్ జీవీఎంసీ కమిషనర్ హేమావతి, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నీలాపు జోగి, సీనియర్ రాష్ట్ర నాయకురాలు తోట రత్నం, 40, 62వ వార్డు అధ్యక్షులు రమణ, మాలినాయుడు, 63వ వార్డు మాజీ కార్పొరేటర్ గల్లా చిన్నా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవి సెలవులపై విద్యాశాఖ కీలక ఉత్తర్వులు

- ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు 48 రోజులు పాటు వేసవి సెలవులు... జూన్ 1 నుంచి ఇంటర్ తరగతులు



అమరావతి (చైతన్యరథం): వేసవి సెలవుల ప్రారంభం వేళ ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది. గతం కంటే భిన్నంగా ఈ సారి సెలవుల పైన ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అన్ని జిల్లాల విద్యా శాఖ అధికారులు ఈ మేరకు మార్గదర్శకాలు అమలు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మే 2 లేదా 3వ తేదీల్లో పదో తరగతి ఫలితాల విడుదలకు వీలుగా విద్యా శాఖ కసరత్తు చేస్తోంది. ఇదే సమయంలో తిరిగి విద్యా సంవత్సరం ప్రారంభం.. తీసుకోవాల్సిన చర్యల పైనా ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది. ఏపీ విద్యా శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులను విద్యాశాఖ ఖరారు చేసింది. దాదాపు 48 రోజులు విద్యార్థులకు సెలవులుగా నిర్ధారించింది. ఈ నెల 23వ తేదీ స్కూళ్లకు చివరి వర్కింగ్ డే. ఇక వేసవి సెలవుల్లో విద్యార్థులు బయట తిరగడం, ఎండలో ఇబ్బందులకు గురి కాకుండా పాఠశాల విద్యాశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్ ఫలితాలను ప్రకటించారు. పది ఫలితాల పైన తుది కసరత్తు జరుగుతోంది. మే తొలి వారంలో పది ఫలితాలు వెల్లడి కానున్నాయి. అదే విధంగా వేసవి సెలవుల ప్రారంభం వేళ ప్రభుత్వం జిల్లాల విద్యా శాఖ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసింది. జూన్ 1 నుంచి ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ తరగతులు రాష్ట్ర వ్యాప్తంగా మొదలవుతాయి. ఇక.. పాఠశాలలకు జూన్ 12 నుంచి తిరిగి తరగతులు ప్రారంభం కానున్నాయి. కాగా.. ఈ సారి వేసవి సెలవుల్లో విద్యార్థుల దినచర్యపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. సముద్రం, నదులు, సరస్సులు, చెరువులు, కుంటల వద్దకు విద్యార్థులు స్నానానికి వెళ్లని వ్వవద్దని అధికారులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నారు. వేసవి తాపం ఎక్కువగా ఉన్నందున, బయట ఆడుకునే సమయంలో విద్యార్థులు ఎక్కువగా నీళ్లు తాగేలా చూడాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేస్తున్నారు. టీవీలు, సెల్‌ఫోన్ల ముందు ఎక్కువ సమయం గడపకుండా వారిని నియంత్రించాలని సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పాఠశాలల్లో విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది. అన్ని స్కూళ్లల్లో ఈ కౌన్సిలింగ్ తప్పనిసరి అని స్పష్టం చేసింది. తగినంత నీరు తాగాలని, తేలికపాటి దుస్తులు ధరించాలని విద్యాశాఖ సూచించింది. సెలవులు ప్రారంభం అయ్యేలోపు విద్యార్థుల కౌన్సిలింగ్ సెషన్లన్నీ పూర్తి చేయాలని నిర్దేశించింది.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# సాక్షి మీడియా కథనాలపై కాకినాడ ఎస్పీకి ఫిర్యాదు



కాకినాడ (చైతన్యరథం): సాక్షి టీవీ ప్రసారాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ కాకినాడ మరియు అమలాపురం జిల్లాలకు చెందిన కాపుసంఘం నాయకులు, జిల్లా ఎస్పీకి అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఇటీవల సాక్షి టీవీలో ప్రసారమైన "కాపులను నరికేస్తాం! । TDP"బుచ్చయ్య చౌదరి అనే టైటిల్‌తో ఉన్న వీడియోలో కాపు మరియు కమ్మ కులాల మధ్య ఉద్రిక్తతలను పెంచే విధంగా వ్యాఖ్యలు ఉన్నాయని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ ప్రసారం రాజకీయ విమర్శల పరిమితిని దాటి, కులాల మధ్య వైరం పెంచేలా మరియు ప్రజల్లో భయం, అస్థిరత సృష్టించేలా ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా "స్వీయ రక్షణ", "ప్రత్యక్ష పోరాటం" వంటి వ్యాఖ్యలు ప్రజలను హింస వైపు దారి తీసే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, చట్టప్రకారం కేసు నమోదు చేసి, సాక్షి టీవీకు సంబంధించిన బాధ్యులపై తక్షణమే దర్యాప్తు చేపట్టాలని, అలాగే ఆ వీడియోను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు. సమాజంలో శాంతి, సామరస్యాలను కాపాడడం అత్యంత ముఖ్యమని, మీడియా బాధ్యతాయుతముగా వ్యవహరించాలని కోరారు.

# ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారించేలా చర్యలు : ఎమ్మెల్యే భాష్యం



పెదకూరపాడు (చైతన్యరథం): నియోజకవర్గంలోని క్రోసూరు మండలం గాదెవారిపాలెం గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. 68వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని క్రోసూరు మండలం గాదెవారిపాలెంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో అమరావతి మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ నియోజవర్గంగా గన్నవరం... తీర్చిదిద్దడమే నా లక్ష్యం



హనుమాన్ జంక్షన్ (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. గ్రామంలోని పీవీ & ఏకేఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. అలాగే గ్రామంలో సుమారు రూ.1.5 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో వేలేరు గ్రామంలో ఈ రోడ్డు చాలా దారుణంగా ఉండేదని, వర్షం పడితే విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడేవారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేశామని తెలిపారు. ఈ క్రమంలో చీం-16 నుండి ఎస్సీ కాలనీ వరకు రూ.80 లక్షలు, హైస్కూల్ రోడ్డుకు రూ.21 లక్షలు, బీసీ కాలనీ నుండి ఎస్టీ కాలనీ వరకు రూ.40 లక్షలు, కొత్త వేలేరు సీసీ రోడ్డుకు రూ.11 లక్షలతో పనులు చేపట్టి పూర్తి చేసినట్లు వివరించారు. పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందించిన దాతలను ఆయన అభినందించారు. చదివిన పాఠశాలకు సహాయం చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి స్కూల్ డ్రాపౌట్స్ తగ్గించి, ప్రతి విద్యార్థికి మంచి విద్య అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# మహిళలను ఆర్థిక శక్తిగా మారుస్తాం : ఎమ్మెల్యే నసీర్

**●శిక్షణ పూర్తి చేసున్న వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేసిన ఎమ్మెల్యే**



గుంటూరు (చైతన్యరథం): సమాజంలో మహిళలు ఇంటి బాధ్యత, పిల్లల సంరక్షణ, కుటుంబ సంక్షేమాన్ని సరిదిద్దుకుంటూనే స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక అంజుమన్ ఇస్లామియా పాఠశాలలో అంజుమన్ ఇస్లామియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లో 90 రోజులపాటు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 37 మంది మహిళలకు బుధవారం సర్టిఫికెట్ల ప్రదానోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కుట్టు శిక్షణ మహిళల పట్టుదల, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తుందని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్ ఇచ్చిన ఈ అవకాశం, మహిళల జీవితాన్ని మార్చే శక్తిగా మారుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా ఎందరో మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటుగా నిలుస్తున్నారని చెప్పారు. మహిళ ఒక అడుగు ముందుకు వేస్తే, కుటుంబం ముందుకు సాగుతుందని తెలిపారు. కుటుంబం ముందుకు వెళితే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ రోజు మహిళలు పొందిన సర్టిఫికెట్ కేవలం ఒక కాగితం కాదని, వారికి కృషికి గుర్తింపు అని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి మహిళా ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంజుమన్ ఇస్లామియా ఆధ్వర్యంలో మరికొంత మహిళలు ఉచిత కుట్టుశిక్షణ పొందుతున్నారని చెప్పారు. ఇప్పటికే జాబ్ మేళా ద్వారా ఎందరో నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపామని, ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.

# దయనీయ స్థితిలో మెరక వీధి స్కూల్.. సిఎస్‌ఆర్‌తో మార్పులు

**●దాతల సహకారంతో స్కూల్ అభివృద్ధికి శ్రీకారం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): పేపర్ మిల్లు సిఎస్ఆర్ నిధులతో 24వ డివిజన్ మెరక వీధి మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో చేస్తున్న అభివృద్ధి పనులను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడారు. మెరక వీధి మున్సిపల్ స్కూల్‌కు గొప్ప చరిత్ర ఉన్నప్పటికీ, ప్రస్తుతం భవనం దయనీయ స్థితిలో ఉందని ఆయన తెలిపారు. 30 ఏళ్లకు పైగా నాటి నిర్మాణంలో స్లాబ్ లీకేజీలు, చెద పట్టిన కిటికీలు, బీటలు వారిన ప్రహరీ గోడ వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో 'నాడు-నేడు' పథకం కింద రూ.14 లక్షలు ఖర్చు చేశామని చెప్పుకున్నా, ఆ పనులు ఎక్కడ జరిగాయో కనిపించడం లేదని విమర్శించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో సిఎస్ఆర్ నిధులను వినియోగిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే చెద పట్టిన వుడెన్ కిటికీలను మార్చడం, ప్రహరీ గోడను పునర్నిర్మించడం, లీకేజీ ఉన్న స్లాబ్‌కు మరమ్మత్తులు చేయడం వంటి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ నిధులు వచ్చే వరకు వేచి చూడకుండా, ముందుగా పిల్లల భద్రత, సౌకర్యాలపై దృష్టి పెట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఇంకా మిగిలిన చిన్నపాటి సమస్యలను పరిష్కరించేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఒక దాత ముందుకు వచ్చి విద్యార్థుల కోసం షెడ్డు, వంటశాల నిర్మాణానికి సహకరించనున్నట్లు తెలిపారు. గతం ప్రభుత్వ హయాంలో అపోహల కారణంగా దాతలు ముందుకు రాలేదని, ప్రస్తుతం పారదర్శకతతో సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తున్నందున సహకారం పెరిగిందన్నారు. గత రెండు సంవత్సరాల్లో ఈ నియోజకవర్గానికి రూ.7 కోట్లకు పైగా సిఎస్ఆర్ నిధులు వచ్చినట్లు వెల్లడించారు.

అలాగే నగరంలో ప్రజలకు ఉపయోగకరంగా లేని విధంగా ఏర్పాటు చేసిన సచివాలయాలను సరిచేస్తున్నామని, ప్రజలకు అందుబాటులో ఉండేలా మార్పులు చేస్తున్నామని తెలిపారు. కమ్యూనిటీ హాల్స్‌ను మళ్లీ ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పాఠశాల అభివృద్ధి పనులు పూర్తయ్యాక విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక కమిటీ సభ్యులు, పెద్దలు ఆయన వెంట ఉన్నారు.

# కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు

**● టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్**



ఉయ్యూరు (చైతన్యరథం): ఇటీవల నూతనంగా తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన కమిటీలలో తెదేపా జాతీయ ఉపాధ్యక్షులుగా రాజేంద్రప్రసాద్‌ని నియమించడంతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... కూటమి పరిపాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని, గత ప్రభుత్వ పాలనలో జగన్మోహన్ రెడ్డి అరాచకాలకు భయభ్రాంతులకు గురై బిక్కు బిక్కు మంటూ జీవించారని, రాష్ట్ర భవిష్యత్తే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు బ్రాహ్మణ సంఘం నాయకులు చోడవరపు బాపిరాజు, గంట పుల్లేశ్వరరావు, వేమూరి పూర్ణచంద్రరావు, గోవిందరాజు వేణుమాధవ్, చోడవరపు దుర్గాప్రసాద్, ఘంటసాల వెంకటేశ్వరరావు, కొలసాని సీతారామయ్య పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నాయకుడికి దేగల నివాళి



గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు సాధినేని శ్రీనివాసరావు (చౌదరి శ్రీను) అకాల మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సాధినేని శ్రీనివాసరావు తమ రాజకీయ జీవితంలో ప్రజలకు అంకితభావంతో సేవలందించారు. పార్టీ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి వారు చేసిన కృషి చిరస్మరణీయం. వారి నాయకత్వం, సేవాభావం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ మార్గదర్శకం. వారి భౌతిక దేహానికి ఘన నివాళులు అర్పిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము. ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# నూతన ఆర్టీసీ సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర



పొన్నూరు (చైతన్యరథం): పొన్నూరు పరిసర ప్రాంత ప్రజల దీర్ఘకాల స్వప్నానికి నేడు రూపం లభించింది. పొన్నూరు నుండి హైదరాబాద్‌కు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఇంద్ర ఏసీ బస్సు సర్వీసులను పొన్నూరు డిపోలో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ... ప్రజల అవసరాలను గుర్తించి ఈ సర్వీసులను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ బస్సుల ద్వారా పొన్నూరు ప్రాంతం నుండి హైదరాబాద్‌కు ప్రయాణించే వారికి ఇకపై సౌకర్యవంతమైన, సురక్షితమైన మరియు సమయపాలనతో కూడిన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలకు ఈ సేవలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రజల ప్రయాణ సౌకర్యాల మెరుగుదల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఈ ఇంద్ర ఏసీ సర్వీసులు ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అన్నారు. ప్రాంతీయ అభివృద్ధికి ఈ సర్వీసులు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నాణ్యతతో మధ్యాహ్న భోజనం పథకం అములతో విద్యార్థుల సంతృప్తి

● మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



మైలవరం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, రుచి శుచితో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం దేవుని చెరువులో ఎంపీపీ పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. స్థానిక నేతలకు సమాచారం లేకుండా లోనికి ఎవ్వరినీ రానీయకుండా నేరుగా భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లారు. ప్రతిరోజూ భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను ప్రశ్నించారు. వారానికి ఎన్నిసార్లు గుడ్లు పెడుతున్నారని, చిక్కీలు రోజూ ఇస్తున్నారా.. అని అడిగారు. దీనికి విద్యార్థులు సమాధానం ఇస్తూ ప్రతిరోజు భోజనం బాగుంటుందని, వారానికి ఐదుసార్లు గుడ్లు ఇస్తున్నారని, చిక్కీలు ప్రతిరోజు పెడుతున్నారని సమాధానం ఇచ్చారు. నిజం చెబుతున్నారా..? లేదా ఊరికే భోజనం బాగుంటుందని చెబుతున్నారా..? అని మరోసారి ప్రశ్నించగా, నిజమే చెబుతున్నామని చిన్నారులు ముక్తకంఠంతో చెప్పారు. విద్యార్థులతో మమేకమై వారితో మాట్లాడి కుశల ప్రశ్నలు వేశారు. వారి కుటుంబ నేపథ్యంతో పాటు తల్లిదండ్రులు ఏం పనులు చేస్తున్నారు..? అందరూ బాగానే ఉంటున్నారా..? అని ప్రశ్నించారు. ఇద్దరు బాలికలు తండ్రి ఆదరణ లేకుండా దూరంగా ఉంటున్న వైనాన్ని గుర్తించి వారి వివరాలు నోట్ చేసుకోవాలని వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. వారికి చేయూతనివ్వాలని నిర్ణయించారు. మైలవరం దేవుని చెరువులో మొత్తం సిమెంట్ రోడ్లు నిర్మించాలని ఓ విద్యార్థి ఎమ్మెల్యేకి చెప్పి కృతజ్ఞతలు తెలిపాడు. ఇతనికి సామాజిక స్పృహ బాగుందని, భవిష్యత్తులో నాయకునిగా ఎదుగుతాడని పేర్కొన్నారు. విద్యార్థుల హాజరు పట్టీని పరిశీలించారు. 25 శాతం మంది విద్యార్థులు హాజరు కాలేదన్న విషయాన్ని గుర్తించి ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉందని ఉపాధ్యాయులు సమాధానం ఇచ్చారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. నమోదు చేసిన వివరాలు ప్రకారం గుడ్లు, బియ్యం, చిక్కీల నిల్వలు ఖచ్చితంగా ఉన్నాయి. మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వ లక్ష్యాల మేరకు అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

# గన్నవరం బస్టాప్‌లలో బస్సులు ఆగకపోవడంపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సీరియస్

●ప్రతి బస్టాప్‌లో బస్సులు తప్పనిసరిగా ఆపాలని, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు ఆదేశం



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం శాంతి థియేటర్ సమీపంలో బస్సు షెల్టర్ లేకపోవడం, అలాగే బస్సులు నిర్దిష్ట బస్టాప్‌లలో ఆగకపోవడం వల్ల ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తక్షణమే స్పందించారు. ఇటీవల వచ్చిన వార్త కథనాలను పరిగణనలోకి తీసుకున్న ఆయన, అన్ని బస్టాప్‌లలో బస్సులు తప్పనిసరిగా ఆగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గన్నవరం డిపో మేనేజర్ శివాజీ ప్రతిరోజూ డ్రైవర్లు, కండక్టర్లకు గేట్ మీటింగ్‌లు నిర్వహిస్తూ ప్రతి బస్టాప్‌లో బస్సులు ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవాలని, వారు కోరిన స్టాప్‌లలో దింపాలని, ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఫిర్యాదులు వచ్చిన డ్రైవర్లు, కండక్టర్లను ప్రత్యేక శిక్షణకు పంపిస్తూ, అవసరమైతే వ్యక్తిగతంగా పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రతిరోజు రూట్లలో పర్యటిస్తూ అన్ని స్టేజీలలో బస్సులు ఆగేలా పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు డిపో మేనేజర్ శివాజీ వెల్లడించారు. ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# గ్రామ సంఘాల అభివృద్ధికి స్మార్ట్ అడుగు : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




నందిగామ (చైతన్యరథం): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ సంఘాల సహాయకులకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నాడు నందిగామ పట్టణంలోని రైతుపేట ఓసీ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరై కూటమి నేతలతో కలిసి స్మార్ట్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో సేవల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సాంకేతికత ఎంతో కీలకమని పేర్కొన్నారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా గ్రామ సంఘాల కార్యకలాపాలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగుతాయని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో VOA పాత్ర ముఖ్యమని, వారికి అందిస్తున్న ఈ సౌకర్యాలు గ్రామీణాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న VOA\T సంతోషం వ్యక్తం చేస్తూ, తమ పనితీరును మరింత మెరుగుపర్చేందుకు ఈ స్మార్ట్ ఫోన్లు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు కందుల కల్పన, మండల సమైక్య అధ్యక్షులు, మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కొగంటి వెంకట సత్యనారాయణ బాబు, స్థానిక కూటమి నాయకులు, అధికారులు, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలో చేరికల జోరు



విజయవాడ/గోపాలపురం (చైతన్యరథం): విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ఆదేశానుసారం ఫోకస్ బూత్ అబ్జర్వర్ కొరగంటి ప్రవీణ ఆధ్వర్యంలో 58వ డివిజన్‌లోని 21 బూత్‌ల్లో వైసీపీ, ఇతర పార్టీల నుంచి 14 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిలో పాలపర్తి కోటేశ్వరరావు, దొండపాటి ఈశ్వర్, పెదపూడి లోకేష్, పేర్నగట్ల కేశవ, పిరియా భార్గవ్, గార్లపాటి రాజా, ఎస్‌కే హుస్సేన్, కె.భరణి, ఎం. పూర్ణ, వెంకట్రావు, కాకి మణి తదితరులు వున్నారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆదేశానుసారం ఫోకస్ బూత్ అబ్జర్వర్ నవనీతం సాంబశివరావు ఆధ్వర్యంలో 188వ బూత్‌లో పలువురు టీడీపీలో చేరారు. వారిలో ఇల్లప్రోలు నాగరాజు, పునుగోటి నారాయణరెడ్డి, సానికమ్మ వెలుగొండ రెడ్డి, సొంగ నాగ ఫణీంద్ర, టంగుటూరి శ్రీనివాసరావు తదితరులు వున్నారు.

గోపాలపురం నియోజకవర్గ పరిధిలోని ద్వారకా తిరుమల మండలం కొమ్మర గ్రామంలో ఫోకస్ బూత్-187లో వైసీపీకి చెందిన సర్పంచ్‌తో పాటు 50 మంది ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.



# ప్రతి సమస్యను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని టిడిపి నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం 17వ డివిజన్ రాణిగారితోట ప్రాంతంలో గద్దె క్రాంతికుమార్ పర్యటించి స్థానిక ప్రజల అడిగి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కారానికి చర్యలు చూపారు. అనంతరం పార్టీ కార్యకర్త షేక్.సునాబీకి కృత్రిమ కాలు ఏర్పాటు కోసం రూ.16,000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే గత ప్రభుత్వంలో పెన్షన్ కోరినందుకు రమీజా కుటుంబాన్ని వైకాపా వారు ఇబ్బందులకు గురిచేయగా సదరు కుటుంబానికి అండగా నిలుస్తూ, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తమ సొంత నిధులతో ప్రతి నెల రూ.3,000 పింఛన్ అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పెన్షన్‌ను రూ.4,000కు పెంచిన నేపథ్యంలో అదనంగా రూ.12,000 ఆర్థిక సహాయం కూడా ఈ రోజు గద్దె క్రాంతి కుమార్ అందజేశారు.

# పదవుల కంటే ఇది ఒక పవిత్రమైన బాధ్యతగా భావించాలి : ఎమ్మెల్యే గళ్ళా



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు ఆర్. అగ్రహారంలోని శ్రీ గంగా భ్రమరాంబా సమేత మల్లేశ్వరస్వామి వారి ప్రాచీన దేవస్థానం ధర్మకర్తల ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యులు గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత దేవాలయ బ్రహ్మోత్సవాలకు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పదవుల కంటే ఇది ఒక పవిత్రమైన బాధ్యతగా భావించి, భగవంతుని సేవలో నిమగ్నమవ్వాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం ఎనిమిది మంది సభ్యులు ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... దేవస్థానం వైభవం, ప్రతిష్టను మరింతగా పెంచేందుకు సమిష్టిగా కృషి చేయాలని, మరిన్ని ధార్మిక కార్యక్రమాలు చేపట్టి భక్తులను ఆధ్యాత్మికత వైపు తీసుకురావాలని సూచించారు. తమ హయాంలో ఈ దేవాలయం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని, దేవస్థానం అభివృద్ధి ద్వారా ప్రజలకు మరింత ఉపయోగపడేలా పనిచేయాలని

# మహిళలను ఆర్థికంగా బలోపేతమే చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## •స్వయం సహాయక సంఘాల విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు 5జి స్మార్ట్ ఫోన్ల అందజేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కోవూరు (చైతన్యరథం): రాష్ట్రంలో మహిళా సాధికారతకు ఆద్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడున్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి. కోవూరు పట్టణంలోని పివిఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు 5జి మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. మహిళలకు స్ఫూర్తినిచ్చే వెలుగు ప్రార్థనా గీతంతో మొదలైన ఈ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 185 మంది వివోఎలకు అధునాతన 5+ స్మార్ట్‌ఫోన్లను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... నాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు వేసిన డ్వాక్రా అనే బీజం నేడు మహావృక్షమై రాష్ట్రంలోని కోట్లాది మంది ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపుతోందని కొనియాడారు. కుటుంబ నిర్వహణ మరియు పొదుపు చేయడంలో మహిళల నేర్పు ఓర్పుల గురించి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వివరించారు. మహిళలను ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని కొడవలూరు, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం మండలాలలో 5 వేల 885 స్వయం సహాయక సంఘాల్లోని 59 వేల 460 మంది మహిళా సభ్యులను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజీ మరియు CIF వంటి వివిధ పథకాల ద్వారా నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 291




కోట్ల 7 లక్షల రుణ సహాయాన్ని అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి కోవూరు నియోజకవర్గ ప్రజానీకం తరుపున ధన్యవాదాలు తెలియచేసారు. చంద్రబాబునాయుడు డిజిటల్ విజన్‌లో భాగంగానే ఈరోజు వీఓఏలకు 5+ మొబైల్స్ అందజేస్తున్నామని దీనివల్ల క్షేత్రస్థాయిలో విప్లవాత్మక మార్పులు వస్తాయని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు.

# రూ.317 కోట్ల టర్నోవర్‌లో సర్వేపల్లి పొదుపు సంఘాలు

## •ప్రతి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించడమే లక్ష్యం : ఎమ్మెల్యే సోమిరెడ్డి

సర్వేపల్లి (చైతన్యరథం): పొదుపు సంఘాలను ప్రోత్సహించడంలో సీఎం చంద్రబాబునాయుడు రోల్ మోడల్‌గా నిలుస్తున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో విపక్షాలు కుప్పకూల్చాయని, ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ బిల్లును పెట్టి వచ్చే ఎన్నికల లోపు మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తుందనే నమ్మకం తమకుందన్నారు. ముత్తుకూరులో పొదుపు వీఓఏలకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటిగా బ్రాహ్మణవీధిలో రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... నియోజకవర్గంలోని 175 మంది వీఓఏలకు రూ.15 వేలు విలువజేసే మొబైల్ ఫోన్ల పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా 1073 మందికి 1.61 కోట్లతో సామ్ సంగ్ ఫోన్ల పంపిణీ చేయడం జరిగిందని, పొదుపు గ్రూపులను ప్రోత్సహించడంలో 1994-2004 మధ్య దేశంలోనే చంద్రబాబునాయుడు రోల్ మోడల్‌గా నిలిచారని, సర్వేపల్లిలో 190 గ్రామ సమాఖ్యలు ఉన్నాయని, 6109



స్వయం సహాయక సంఘాల్లో 48681 మంది సభ్యులుగా ఉన్నారు. 4979 మంది 11 శాతం వడ్డీతో రూ.43.47 కోట్లు స్త్రీనిధి రుణాలు పొందారు. ఉన్నతి పథకంలో 161 మంది రూ.1.05 కోట్లు వడ్డీ లేని రుణాలు తీసుకున్నారు. 1886 మంది 12 శాతం వడ్డీతో రూ.271.43 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకున్నారు. సామాజిక పెట్టుబడి నిధి కింద 203 మంది 11 శాతం వడ్డీతో రూ.1.50 కోట్ల రుణం పొందారని అన్నారు. మొత్తంగా రూ.317.45 కోట్లు రుణాలు తీసుకుని టర్నోవర్ చేరుకోవడం జరిగిందన్నారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నా, అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణపట్నంలో మహిళల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నడుస్తోందన్నారు. ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వడంతో పాటు మిషన్లు కూడా అందిస్తున్నారని, త్వరలోనే కంప్యూటర్ శిక్షణ కూడా ప్రారంభించబోతున్నామని తెలిపారు.

# నెల్లూరు నగరంలో కొనసాగుతున్న నారాయణ నేత్ర జ్యోతి సేవలు

## •మంత్రి నారాయణ ఆధ్వర్యంలో పలువురు పేదలకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు

నెల్లూరు సిటీ (చైతన్యరథం): నెల్లూరు వ్యాప్తంగా మంత్రి పొంగూరు నారాయణ దాతృత్వంతో కొనసాగుతున్న "నారాయణ నేత్ర జ్యోతి" కార్యక్రమం ప్రజలకు విస్తృతంగా ఉపయోగపడుతోంది. ఈ కార్యక్రమం ద్వారా ఉచిత కంటి పరీక్షలు, కళ్లజోళ్లు, క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు అందిస్తూ సేవాస్ఫూర్తిని చాటుతున్నారు. నెల్లూరు సిటీ 47వ డివిజన్‌లో ఈ కార్యక్రమాన్ని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 73 మందికి ఉచిత కళ్లద్దాలను కంటి నిపుణులు సుధా చేతుల మీదుగా ధర్మవరం సుబ్బారావు అందజేశారు. మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాత రావు, డివిజన్ ఇన్‌ఛార్జ్ గణేష్ కుమార్, అధ్యక్షులు చెంగయ్య చారి, ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్ పర్యవేక్షణలో పంపిణీ జరిగింది. అదనంగా 35 మందికి క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో, కూటమి పాలనలో ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ సూచనలతో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో కూడా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు చేరేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... అమరావతి అభివృద్ధి పనులతో పాటు నెల్లూరు సిటీలో ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. వారి సేవాస్ఫూర్తితో నారాయణ నేత్ర జ్యోతి వంటి కార్యక్రమాలు నిరంతరం ప్రజలకు లాభదాయకంగా మారుతున్నాయని చెప్పారు. ఉచిత కంటి



సేవలు పేదలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శక్తి అలేఖ్య, సారిక, రబియా, రత్నమ్మ, సుహాసిని, జిల్లెల్ల లక్ష్మీదేవి పాల్గొన్నారు. బూత్ ఇన్‌చార్జిలు సిద్ద కళాచారి, వీరమల్లు చంద్రశేఖర్, నాగార్జున, కంచి కృష్ణ, నీలకంఠం మునికృష్ణ, కంచి రాధాకృష్ణతో పాటు భవాని, అశోక్, కల్వకుంట సుధా, కంచి కిరణ్, మురళి రెడ్డి, చిన్నబ్బాయి పాల్గొన్నారు.

# ఏపీలో నాణ్యమైన విద్యుత్ సరఫరా

## • రేణిగుంట మండలంలో 132/33 కే.వి విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

శ్రీకాళహస్తి (చైతన్యరథం): ఛార్జీలు పెంచకుండా ఏపీలో నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యాఖ్యానించారు. బుధవారం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రేణిగుంట మండలం, తూకివాకం గ్రామంలో సుమారు రూ.76.89 కోట్ల వ్యయంతో నిర్మించిన 132/33 కే.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు మరియు కంపెనీలు ఉన్న నేపథ్యంలో, లో-వోల్టేజ్ సమస్యలు లేకుండా విద్యుత్ సరఫరా మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని, ఇందులో భాగంగా, శ్రీకాళహస్తి నియోజకవర్గానికి మరిన్ని సబ్-స్టేషన్లు మరియు విద్యుత్ కేంద్రాలను



మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి కోరారు. ఈ సబ్-స్టేషన్ అందుబాటులోకి రావడం వల్ల రైతులకు, పరిశ్రమలకు మరియు సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో మన నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమన్నారు. అభివృద్ధి పనుల కోసం నిరంతరం సహకరిస్తున్న మంత్రులకు మరియు అధికారులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ విద్యకు అయ్యే ఖర్చు భరించేందుకు బోర్డ్ అంగీకారం

## •అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 14వ వక్ఫ్ బోర్డ్ సమావేశం

విజయవాడ (చైతన్యరథం): విజయవాడలోని కాళేశ్వరరావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 14వ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన అజెండాలపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పలు మ్యానేజింగ్ కమిటీలు, పలు ముతవల్లీలను నియమించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ... ఏపీ వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా 500 మంది ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత కార్పొరేట్ విద్యను అందించేందుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ ద్వారా ఎంపిక చేసిన విద్యార్థులకు ఉచిత ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ విద్య అందించేందుకు దానికి అయ్యే ఖర్చును పూర్తిగా వక్ఫ్ బోర్డు భరించే విధంగా బోర్డు సమావేశంలో తీర్మానించామని తెలిపారు. ప్రత్యేకంగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ద్వారా ఎంపికైన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుందని నిర్ణయించారు. ఇంటర్మీడియట్ విద్యతో పాటు జే ఈ ఈ మైన్స్, నీట్ కొరకు శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ చర్యతో ముస్లిం విద్యార్థుల ఉన్నత విద్యకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. మొదటి ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి గాను 250 మందికి ఉచిత రెసిడెన్షియల్ కార్పొరేట్ విద్యను అందిస్తామని రెండవ ఏడాది నుంచి ఏటా 500 మందికి ఉచిత విద్యను అందిస్తామని తెలిపారు. పదవ తరగతి ఫలితాలు విడుదలైన అనంతరం వచ్చే నెలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించి పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.



ఇప్పటికే తాలీం ఏ హునర్ పేరుతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు నిర్వహిస్తున్నామని అదే పేరుతో విద్యా పథకం కూడా కొనసాగుతుందని తెలిపారు. సమావేశంలో బోర్డ్ సభ్యులైన శాసనమండలి సభ్యులు మొహమ్మద్ రుహుల్లా, శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్, ఖాజా, అక్రమ్, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, దావూద్ భాషా బఖావి, బేపారి జాకీర్ అహమద్ సీఈఓ యాఖుబ్ ఖాజీ, వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు.

## 5జీ స్మార్ట్ మొబైల ఫోన్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య

చీరాల (చైతన్యరథం): మండల నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో చీరాల మరియు వేటపాలెం మండల వివోఏలకు 5జీ స్మార్ట్ మొబైల్ ఫోన్స్ పంపిణీ కార్యక్రమం మద్దులూరి మాల కొండయ్య చేతుల మీదగా చీరాల మండలంకు 56 మంది వి.ఓ.ఏలకు, వేటపాలెం మండలకు 48 మంది వి.ఓ.ఏలకు మొత్తం 104 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. సంఘాల పటిష్టత కోసం ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం వి.ఓ.ఏలకు మొబైల్ ఫోన్స్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి చీరాల మండల ఏపీఎం కడెం మధు సూధనరావు, వేటపాలెం మండల ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలు నేర్పించాలి



కర్నూలు (చైతన్యరథం): విద్యార్థులకు చదువులతో పాటు సంస్కృతి సంప్రదాయాలు నేర్పించాలని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కోరారు. కర్నూలులోని సర్వేపల్లి విద్యాసంస్థల ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే, పేరెంట్స్ డే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రస్తుతం పోటీతత్వం ఎక్కువగా ఉన్నందున విద్యార్థులు గెలుపుతోపాటు ఓటమిని తట్టుకునే ధైర్యం అలవరచుకోవాలన్నారు. భారతదేశం గొప్పతనాన్ని వివరిస్తూ దేశం కోసం ఏదైనా చేయాలన్న కోరిక చిన్నతనం నుంచే అలవరచుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేకంగా చొరవ చూపాలి

**●రైతులు ఏళ్ల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు**

**●అధికారులకు సూచించిన ధర్మవరం టీడీపీ ఇన్ఛార్జి పరిటాల శ్రీరామ్**



ధర్మవరం (చైతన్యరథం): దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యలతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని.. వాటి పరిష్కారంలో ప్రత్యేకంగా చొరవ చూపాలని రెవెన్యూ అధికారులకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ మౌర భరద్వాజ్‌తో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాలకు సంబంధించి నిర్వహించిన ఈ రెవెన్యూ క్లినిక్ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. పరిటాల శ్రీరామ్‌తో పాటు జాయింట్ కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించాలని శ్రీరామ్ జాయింట్ కలెక్టర్‌ని కోరగా.. ఆయన ఆ దిశగా ఆదేశాలు జారీ చేశారు. మరికొన్ని సమస్యలకు నిర్దేశిత సమయంలో పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. రామగిరి నుంచి 100, కనగానపల్లి నుంచి 40, చెన్నేకొత్తపల్లి నుంచి 14అర్జీలు ఈ కార్యక్రమంలో స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ భూసమస్యలపై ఎంతో మంది రైతులు సుదీర్ఘ కాలం పాటు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఇందులో కొందరు అధికారులు సరిగా పట్టించుకోకపోవడం ఒక కారణమైతే.. మరికొన్ని చోట్ల రైతులు పంతానికి పోవడం మరో సమస్యగా ఉందన్నారు. కేవలం కొంత భూమి విషయంలో ఏర్పడిన వివాదానికి మొత్తం భూమిని సాగు చేయకుండా వదిలేసిన సంఘటనలు కూడా చూస్తున్నామన్నారు. కొంత మేర రాజీ మార్గంలో వెళ్తే.. చాలా సమస్యలకు పరిష్కారం ఉంటుందన్నారు. మరికొన్నింటికి రీ సర్వే చేయాల్సిన అవసరం ఉందని.. అధికారుల పరంగా చర్యలు తీసుకోవాల్సినవి ఉన్నాయని.. అందుకే ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేసిందన్నారు. ఇక్కడికి వచ్చిన అర్జీలకు కచ్చితమైన పరిష్కారం చూపిస్తారని.. అలా చూపని పక్షంలో ఎందుకు సమస్య పెండింగ్‌లో ఉందన్నది కూడా వివరణ ఇస్తారని స్పష్టం చేశారు.

## 140 మందికి మొబైల్ ఫోన్లను పంపిణీ చేసిన టీడీపీ నేత ఎన్.రాఘవేంద్రరెడ్డి



మంత్రాలయం (చైతన్యరథం): నియోజకవర్గంలో బుక్ కీపర్లకు 140 మొబైల్ ఫోన్లను నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎన్. రాఘవేంద్రరెడ్డి అందజేశారు. డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో ఎన్.రాఘవేంద్రరెడ్డి 140 మొబైల్ ఫోన్లను ఘనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ స్థాయిలో సేవల అందజేతలో బుక్ కీపర్ల పాత్ర ఎంతో కీలకమని, ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చి వారి పనితీరును మరింత వేగవంతం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా ప్రతి విభాగంలో డిజిటల్ వినియోగాన్ని ప్రోత్సహించడంలో తాము ముందుంటామని పేర్కొన్నారు. ఈ చర్యతో గ్రామ స్థాయిలో పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, బుక్ కీపర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మత్స్యకార భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధం



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే మత్స్యకార సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. ఏటా సముద్రంలో చేపల వేటపై విధించే నిషేధ సమయంలో మత్స్యకారులు ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అందించే 'మత్స్యకార భరోసా' నిధుల విడుదలకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. త్వరలోనే ఈ నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసేందుకు అవసరమైన కసరత్తు పూర్తయిందని, దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సాధారణంగా చేపల పునరుత్పత్తి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, సముద్ర సంపదను కాపాడటానికి ప్రతి ఏటా ఏప్రిల్ 15వ తేదీ నుండి జూన్ 14వ తేదీ వరకు మొత్తం 61 రోజుల పాటు సముద్రంలో వేటను నిషేధిస్తారు. ఈ రెండు నెలల కాలంలో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లడానికి అనుమతి ఉండదు, తద్వారా వారి జీవనోపాధి తాత్కాలికంగా ఆగిపోతుంది. ఇలాంటి క్లిష్ట సమయంలో వారి కుటుంబాలు ఆకలితో అలమటించకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతి ఏటా అందించే ఆర్థిక సాయాన్ని ఈసారి కూడా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే (నగదు బదిలీ పద్ధతిలో) జమ చేయనుంది. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఈ పథకం కింద కేవలం రూ. 10,000 మాత్రమే ఆర్థిక సాయంగా అందేది. అయితే, గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు ఈ మొత్తాన్ని రెట్టింపు చేసింది. ప్రస్తుతం ఈ ఆర్థిక సాయాన్ని రూ. 20,000లకు పెంచి, వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు పెద్ద ఊరట కల్పించింది. పెరిగిన ధరలు, అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. ఈ పథకం కింద నిధుల పంపిణీలో ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని అనుసరిస్తోంది. లైసెన్స్ కలిగి ఉన్న ప్రతి బోటు యజమానితో పాటు మరో ఇద్దరు సహాయకులకు, అలాగే ఇంజిన్ బోటు యజమానితో పాటు పనిచేసే మరో ఐదుగురు సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 20,000 చొప్పున ఆర్థిక సాయం అందుతుంది. గత ఏడాది గణాంకాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.30 లక్షల మత్స్యకార కుటుంబాలకు మొత్తం రూ. 260 కోట్ల సాయాన్ని ప్రభుత్వం అందించింది. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో లబ్ధిదారులను గుర్తించి సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఆర్థిక సాయంతో పాటుగా, మత్స్యకారులకు ప్రభుత్వం ఇతర ప్రయోజనాలను కూడా కల్పిస్తోంది. వేట కొనసాగించే సమయంలో వారు ఎదుర్కొనే ఇంధన భార తగ్గించడానికి డీజిల్‌పై అదనపు సబ్సిడీని కూడా కూటమి సర్కార్ అందిస్తోంది. సముద్రంలో వేట నిషేధించిన సమయంలో కేవలం నగదు సాయమే కాకుండా, వారి వృత్తిని మెరుగుపరిచేందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం ద్వారా గంగపుత్రుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఈ నిధుల విడుదల తేదీపై మత్స్యకారుల్లో ఎంతో ఉత్కంఠ నెలకొంది. దీనిపై ప్రభుత్వం ఒక ప్రత్యేక వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేస్తూ, మత్స్యకారుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని భరోసా ఇచ్చింది. త్వరలోనే ముఖ్యమంత్రి లేదా సంబంధిత శాఖా మంత్రి నిధుల విడుదల తేదీని అధికారికంగా వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో తీరప్రాంతాల్లోని మత్స్యకార గ్రామాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## నాదెండ్ల మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట (చైతన్యరథం): "కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు అనారోగ్యంతో మరణించడం మిక్కిలి బాధాకరం. ఆయన మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్త చేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. భాస్కరరావు కుటుంబసభ్యులు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో భాస్కరరావు అనేక కీలక పదవులు చేపట్టారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా ఆయన ప్రజలకు, రాష్ట్రానికి విలువైన సేవలు అందించారు. భాస్కరరావు రాజకీయ వారసుడిగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు సోదర సమానులు నాదెండ్ల మనోహర్. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న మనోహర్.. ఉమ్మడి ఏపీ రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేశారు. తండ్రికి తగ్గ వారసుడిగా మనోహర్ భాస్కరరావు పేరుప్రతిష్ఠల్ని నిలబెట్టడం అభినందనీయం." అని శాసనసభ్యులు ప్రత్తిపాటి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామ సంఘం సహాయకులకు సెల్‌ఫోన్‌లు పంపిణీ

కదిరి (చైతన్యరథం): గ్రామ సంఘం సహాయకులకు నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సెల్‌ఫోన్‌లు పంపిణీ చేశారు. పట్టణంలోని కోనేరు వద్ద ఆకాష్ ఫంక్షన్ హాల్ నందు డి.ఆర్.డి.ఏ వెలుగు ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామ సంఘం సహాయకులకు రాష్ట్ర ప్రభుత్వం అందించుచున్న 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని యానిమేటర్లకు 5జీ స్మార్ట్ ఫోన్లను అందజేశారు. గ్రామీణ స్థాయిలో మహిళా సాధికారతను ప్రోత్సహించడం, పరిపాలనలో డిజిటల్ సాంకేతికతను భాగం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సాంకేతికతను సద్వినియోగం చేసుకుని, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సేవలను మరింత వేగవంతం, పారదర్శకంగా ప్రజలకు చేరువ చేయాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ, వెలుగు సంస్థ , మహిళా సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## తిమ్మమ్మ మర్రిమాను పర్యాటక అభివృద్ధి అడుగులు

(చైతన్యరథం): ప్రపంచ పర్యాటక కేంద్రమైన తిమ్మమ్మ మర్రిమాను వద్ద పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. జిల్లా ఫారెస్ట్ అధికారి చక్రపాణి ఢిల్లీకి చెందిన కేపీఎంజీ కన్సల్టెన్సీ సభ్యులు ప్రశాంత్ చతుర్వేది, తహసీల్దార్ దేవేంద్ర, నాయకులు.. తిమ్మమ్మ మర్రిమాను పరిసర ప్రాంతాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సహకారంతో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తిమ్మమ్మ మర్రిమాను అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా ఢిల్లీకి చెందిన కేపీఎంజీ కన్సల్టెన్సీ సభ్యులు జిల్లా అటవీ శాఖ అధికారి మర్రిమాను ప్రాంతంలో ప్రస్తుతం మౌలిక వసతులను పరిశీలించారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు ప్రశాంత్ చతుర్వేది తెలిపారు. ఈ అభివృద్ధి పనులను పూర్తి చేస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వారి వెంట ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, నారాయనస్వామి, మనోహర్ తదితరులు ఉన్నారు.



ప్రవాసాంధ్ర

చైతన్యరథం

# ఖండాంతరాల్లో హోరెత్తిన సంబరాలు



## జర్మనీలో జయహో చంద్రబాబు

### బర్త్‌డే వేడుకలకు హాజరైన మంత్రి టీజీ భరత్

**ఫ్రాంక్‌ఫర్ట్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలను ఎన్ఆర్ఐ టీడీపీ జర్మనీ ఆధ్వర్యంలో ఫ్రాంక్‌ఫర్ట్ నగరంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అభిమానుల ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జై సీబీఎన్, జై తెలుగుదేశం అంటూ అభిమానులు నినాదాలతో హోరెత్తించారు. మంత్రి రాకతో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్యంతో 125 ఏళ్లు జీవించాలని, పార్టీని, రాష్ట్రాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. బిజినెస్ పని మీద జర్మనీ వచ్చిన తనకు చంద్రబాబు జన్మదినం మిస్ అవకుండా చేసినందుకు టీడీపీ జర్మనీ టీమ్‌ని అభినందించారు. టీడీపీ జర్మనీ ప్రెసిడెంట్ పవన్ కుర్ర, వైస్ ప్రెసిడెంట్ శివ, జనరల్ సెక్రటరీ సుమంత్ కొర్రపాటి మాట్లాడుతూ 76ఏళ్ల వయసులోనూ చంద్రబాబు నేటి తరాన్ని ఇన్‌స్పైర్ చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ కుడితిపూడి, దినేష్ కోవి, వంశీ ఉండవల్లి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

### ఉగాండాలో ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యాన

## చంద్రబాబు జన్మదినోత్సవం

**కంపాలా (ఉగాండా):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదినోత్సవం సందర్భంగా ఉగాండాలోని కంపాలా నగరంలో ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్తలు కేక్ కట్ చేశారు. ముఖ్య కార్యకర్తలు చిన్నా చౌదరి గరికపాటి, దొడ్డ శేషుబాబు, భాను, కళ్యాణ్, మురళి, గడిపర్తి శేషు, పొన్నం కిరణ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై ప్రశంసల జల్లు కురిపించారు. చంద్రబాబు విజన్, విజ్ఞానంతో రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలూ శ్రమిస్తున్నారని, ఆయన నాయకత్వం తమకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన తీసుకుంటున్న ప్రతి నిర్ణయం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. నవ్యాంధ్ర నిర్మాణంలో ఆయన పాత్ర అపారమన్నారు. డిజిటల్ అభివృద్ధి, పారదర్శక పాలనలో చంద్రబాబు చూపిన మార్గం ఆదర్శప్రాయమని, యువతకు అవకాశాలు సృష్టిస్తూ భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు. ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబు చేస్తున్న కృషికి ఎన్ఆర్ఐల సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఆయన నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.





### యూకే మిడిల్స్‌బ్రోలో

## సీబీఎన్ జన్మదిన వేడుకలు

**మిడిల్స్‌బ్రో (యూకే):** యునైటెడ్ కింగ్‌డమ్‌లోని మిడిల్స్‌బ్రో పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా హాజరైన టీడీపీ ఎన్ఆర్ఐ సెల్ వైస్ ప్రెసిడెంట్ చక్రి మొవ్వ, స్పోక్స్‌పర్సన్ ప్రభాకర్ అమిరినేని, జాయింట్ సెక్రటరీ నరేష్ మల్లినేని, యూకే జనరల్ సెక్రటరీ నాగ రమ్యకాంత్ నమనా మాట్లాడుతూ... "సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమని నిరూపించిన నాయకుడు చంద్రబాబు. టెక్నాలజీ, అభివృద్ధి, పరిపాలన అనే మూడు పదాలకు ఆయన నిలువెత్తు రూపం" అని కొనియాడారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటుచేసిన కేక్ కటింగ్, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. "హ్యాపీ బర్త్‌డే సీబీఎన్" నినాదాలతో మిడిల్స్‌బ్రో నగరం ప్రతిధ్వనించింది. "మేము విదేశాల్లో ఉన్నా.. మా మనసు మాత్రం ఎప్పుడూ తెలుగుదేశానిదే" అంటూ ప్రవాసాం ధ్రులు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ధరణ్ ముప్పిడి, గోపి సుమన్‌చౌదరి, దేవేందర్ భూమా, మధు బెతినా, ఆదిత్య, 'కూటమి బాయ్స్' సభ్యులు కీలక పాత్ర పోషించారు. సుమారు 200 మందికి పైగా తెలుగు ప్రజలు పాల్గొన్నారు.








## ఉగ్రవాదానికి ఎన్నటికీ తలొగ్గం

### పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది.. ప్రధాని మోదీ ట్వీట్..

ఢిల్లీ: జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయి నేటికి సరిగ్గా ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. 2025 ఏప్రిల్ 22న ఉగ్రవాదుల చేతిలో మృతిచెందిన వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు దేశంఅండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఉగ్రవాదానికి భారతదేశం ఎన్నటికీ తలొగ్గదని హెచ్చరించారు. ఇలాంటి హేయమైన కుట్రలు ఎన్నటికీ సఫలం కావని స్పష్టంచేశారు. 'గతేడాది ఇదే రోజున జరిగిన దారుణమైన పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులను స్మరించుకుంటున్నా. వారిని ఎన్నటికీ మరచిపోలేము. ఈ నష్టం నుంచి కోలుకుంటున్న మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. ఒక దేశంగా మనం దుఃఖంలోనూ, సంకల్పంలోనూ ఐక్యంగా నిలబడ్డాం. భారతదేశం ఏ రూపంలో నూ ఉగ్రవాదానికి తలొగ్గద్దని ట్వీట్ చేశారు. గతేడాది ఏప్రిల్ 22న దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఓ స్థానికుడు సహా 25 మందిని దారుణంగా కాల్చి చంపేశారు. ఈ ఘటన ప్రపంచదేశాలను ఉలిక్కిపడేలా చేసింది. దీంతో మే 7న భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. సర్జికల్ స్ట్రైక్స్ నిర్వ హించి పాకిస్థాన్‌కి గట్టి జవాబు ఇచ్చింది. 100మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఆపరేషన్ మహదేవ్ పేరుతో మరో ఆపరేషన్ చేపట్టి ఈ కాల్పులకు తెగపడిన ఉగ్రవాదులను పాకిస్థాన్ చేరుకోక ముందే హతమార్చింది.



## మీ చర్య ప్రజాస్వామ్యానికే ప్రమాదం

### మమతాబెనర్జీని తప్పుపట్టిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: ఈ ఏడాది ప్రారంభంలో కోల్‌కతాలోని పొలిటికల్ కన్సల్టెన్సీ ఐ-ప్యాక్ సంస్థపై ఈడీ దాడుల సమయంలో ముఖ్యమంత్రి మమతాబెనర్జీ జోక్యం చేసుకోవడంపై సుప్రీం కోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. దర్యాప్తు మధ్యలోకి ముఖ్యమంత్రి చొరబడి ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టడం సరికాదని వ్యాఖ్యానించింది. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్ బుధవారంనాడు జరుగనున్న తరుణంలో సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మనీ లాండరింగ్ దర్యాప్తులో భాగంగా గత జనవరిలో ఐ-ప్యాక్ సంస్థ కార్యాలయంపై ఈడీ దాడులు జరిపింది. విషయం తెలిసిన మమతా బెనర్జీ అక్కడకు చేరుకుని ఈ దాడులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ప్రతీక్ జైన్ నివాసం నుంచి ఒక ల్యాప్‌టాప్, ఫోన్, పలు ఫైళ్లు తీసుకుని వెళ్లిపోవడంతో హైడ్రామా చోటుచేసుకుంది. ఈడీ దాడులు రాజ్యాంగ విరుద్ధ మని మమతా బెనర్జీ తప్పుపట్టారు. రాజకీయ దురుద్దేశంతో ఈదాడులు జరిపించారని, అసెంబ్లీ ఎన్నికల వేళ తమ పార్టీ రాజకీయ వ్యూహం, అభ్యర్థుల జాబితా,రహస్య సమాచారాన్ని తెలుసుకునేందుకే దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. టీఎంసీ పార్టీ హార్డ్ డిస్క్‌ను తీసుకునేందుకు ఈడీ అధికారులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. మమతా బెనర్జీ చర్యలను ఈడీ తప్పుపట్టింది. ముఖ్యమంత్రి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. మమతాబెనర్జీ, ఇతర అధికారులపై సీబీఐ దర్యాప్తునకుఆదేశించాలని కోరుతూ సుప్రీం కోర్టును అశ్రయించింది. దీనిపై న్యాయమూర్తులు పీకే మిశ్రా, ఎన్‌వీ అంజారియాతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తాజాగా విచారణ జరుపుతోంది. మమతా బెనర్జీ చర్య ఆమోదయోగ్యం కాదని ధర్మాసనం పేర్కొంది. 'ఇది రాష్ట్రం,కేంద్రం మధ్య వివాదం కాదు. ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా సరే విచారణ మధ్యలో జోక్యం చేసుకుని ప్రజ్వాస్వామ్యాన్ని ప్రమాదంలో నెట్టకూడదు. దీనిని కేంద్ర, రాష్ట్ర వివాదంగా చిత్రీకరించే ప్రయత్నం సరికాదు'అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఒక సిట్టింగ్ ముఖ్యమంత్రి విచారణ మధ్యలోకి చొరబడే పరిస్థితి ఈదేశంలో వస్తుందని హెచ్‌ఎం సీర్వాయి, బీఆర్ అంబేడ్కర్ వంటి న్యాయకోవిదులు కూడా ఊహించి ఉండరని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# బెంగాల్‌లో బాబ్రీ మసీదు కట్టనీయం: అమిత్‌షా

పశ్చిమబెంగాల్: మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మరోసారి ఘాటు విమర్శలు చేశారు. మమతా దీదీ ఎంత బలంగా కోరుకున్నా, ఎన్ని గట్టి ప్రయత్నాలు చేసినా బెంగాల్‌లో బాబ్రీ మసీదును బీజేపీ కట్టనీయదని స్పష్టం చేశారు. టీఎంసీ సిండికేట్ ముఠాలను బెంగాల్ నుంచి పారిపోయేలా చేస్తామన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్ ఈనెల 23న జరుగనుండగా, రెండో విడత ప్రచారంలో భాగంగా నార్త్ 24 పరగణాల జిల్లాలోని డుమ్ డుమ్ ఉత్తర్ ఏరియాలో బుధవారంనాడు జరిగిన ర్యాలీలో అమిత్‌షా పాల్గొన్నారు. 'ఇవాళ బెంగాల్ మొత్తం సిండికేట్లమయంగా మారింది. సిమెంట్, ఇసుక, ఇటుకలు ఏమి కావాలన్నా మీరు సిండికేట్లకు డబ్బులు చెల్లించాలి. డుమ్ డుమ్ ప్రజలకు నేను ఒకటే చెప్పదలచుకున్నాను. ఈనెల 5వ తేదీ తర్వాత ఈ సిండికేట్ సభ్యులు తట్టాబుట్టా సద్దుకుని బెంగాల్ నుంచి పారిపోవడమో, వసలపోవడమో జరుగుతుంది' అని అమిత్‌షా అన్నారు. హుమయూన్ కబీర్ పేరుతో బాబ్రీ మసీదు నిర్మించాలని మమతాబెనర్జీ కోరుకుంటున్నారని అమిత్‌షా విమర్శించారు. 'ఎవరూ ఆందోళన చెందవద్దు. మమతా దీదీ ఎంత గట్టిగా కోరుకున్నప్పటికీ బెంగాల్‌లో బాబ్రీ మసీదు నిర్మాణాన్ని బీజేపీ అనుమతించే ప్రసక్తే లేదు' అని అన్నారు. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ, దుర్గాపూర్ మెడికల్ కాలేజీ, సౌత్ కోల్‌కతా లా కాలేజీలో ఘటనలు చూస్తే రాష్ట్రంలో శంతిభద్రతలు ఎంత దయనీయంగా ఉన్నాయో అర్థమవుతుందన్నారు. రాత్రివేళల్లో మహిళల సంచారంపై మమతాబెనర్జీ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని విమర్శించారు. మే 5 తర్వాత ఆ పరిస్థితి ఉండదని, చిన్నారి ఆడ పిల్లలు కూడా ధైర్యంగా స్కూటరుపై బయటకు వస్తే ఏ దుండగుడు అడ్డుకునే పరిస్థితి ఉండదని చెప్పారు. 'బంగారు బంగ్లా' కలను బీజేపీ సాకారం చేస్తుందని,బెంగాల్ సంస్కృతి,వారసత్వాన్ని తిరిగి సుసంపన్న చేస్తుందని అన్నారు.



### కాంగ్రెస్ ఖాతా కూడా తెరవదు..

కాంగ్రెస్ పార్టీ తమిళనాడు, పుదుచ్చేరిలో రెండంకెల స్థాయిలో కూడా సీట్లు తెచ్చుకోలేదని, బెంగాల్‌లో ఆపార్టీ ఖాతాతెరిచే పరిస్థితి కూడా లేదని అమిత్‌షా అన్నారు. చొరబాటుదారుల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించే వారికే ప్రజలు ఓటు వేయాలని, ఈ ఎన్నికలు ఒక ఎమ్మెల్యేనో, ప్రభుత్వాన్నో ఎన్నుకోవడానికే సంబంధించి ఎన్నికలు కావని, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలని చెప్పారు. 294 అసెంబ్లీ స్థానాలున్న బెంగాల్‌లో తొలివిడత 152 నియోజకవర్గాల్లో ఈనెల 23న పోలింగ్ జరగనుండగా, తక్కిన స్థానాల్లో ఈనెల 29న పోలింగ్ జరుగుతుంది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

# ఈసీకి బీజేపీ ప్రతినిధి బృందం ఫిర్యాదు

### ఖర్గే వ్యాఖ్యలపై సీరియస్

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి 'టెర్రరిస్టు' అంటూ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ప్రతినిధి బృందం ఎన్నికల కమిషన్ (ఈసీ)ను కలిసింది. ఖర్గే వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ఇది అత్యంత వివాదాస్పదమైన, వ్యక్తిగత దూషణగా బీజేపీ ప్రతినిధులు ఈసీకి ఫిర్యాదుచేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని, బహిరంగ క్షమా పణలు చెప్పించాలని కోరారు. ఈసీఐని కలిసిన ప్రతినిధి బృందంలో నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు.అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కిరణ్ రిజిజు మాట్లాడుతూ, ఈసీఐని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కలిసినట్టు చెప్పారు. ఎంతో బాధ, ఆగ్రహంతో తాము ఇక్కడకు వచ్చామన్నారు.ప్రధానమంత్రి మోదీని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అవమానించిన తీరే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించ డమేనని పేర్కొన్నారు. దీనికి ముందు ఖర్గే వ్యాఖ్యల వివాదంపై ఎన్నికల కమిషన్‌కు బీజేపీ మంగళవారం ఒక లేఖ రాసింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం కిందకు వస్తుందని పేర్కొంది. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని సెక్షన్ 175కింద ఇది నేరమని, పరువునష్టం కేసు వేసేందుకు అవసరమైన ప్రాథమిక సాక్ష్యంగా ఆయన వ్యాఖ్యలు నిలబడతాయని తెలిపింది. కాంగ్రెస్ అధ్యక్షుడి చేత బహిరంగ క్షమాపణ చెప్పించాలని ఈసీని కోరింది.



### ఖర్గే వివరణ

అన్నాడీఎంకే, బీజేపీ పొత్తుపై ఖర్గే తమిళనాడు ఎన్నికల ప్రచారంలో ప్రశ్నిస్తూ ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందని ప్రశ్నించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడ మంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని విమర్శించారు.ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించడంతో ఆయన తిరిగి వివరణ ఇచ్చారు. మోదీని తాను ఎప్పుడూ ఉగ్రవాది అని అనలేదని, ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు.

# పహల్గామ్ ఉగ్రదాడికి ఏడాది..

## భారత్‌కు అంతర్జాతీయ సమాజం బాసట

న్యూఢిల్లీ: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన భయంక రమైన ఉగ్రదాడి జరిగి నేటికి ఏడాది పూర్తయింది. ఈ సందర్భం గా భారత్‌లోని వివిధ దేశాల రాయబారులు, అంతర్జాతీయ ప్రతినిధులు భారత్‌కు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. మృతులకు ఘన నివాళులర్పిస్తూ, ఉగ్రవాద నిర్మూలనకు ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు.

**ముఖ్య రాయబారుల స్పందన:**

***ఇజ్రాయెల్ రాయబారి: రూవెన్ అజార్***

ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఒక వీడియో సందేశం ద్వారా పహల్గామ్ బాధితులకు నివాళులర్పించారు. ఉగ్రవాదానికి సరిహద్దులు లేవని, 26 మంది అమాయక ప్రాణాలు బలిగొన్న ఆ దాడి అమానుషమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై జరిగిన దాడులను గుర్తుచేస్తూ, ఈ బాధ మాకు బాగా తెలుసునని ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవడంలో న్యూఢిల్లీ, జెరూసలేం కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు.

***అర్జెంటీనా రాయబారి: మరియానో కాసినో***

అర్జెంటీనా రాయబారి మరియానో కాసినో, పహల్గామ్ మృతుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొంటూ, అన్ని రూపాల్లోని ఉగ్రవాదాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. బాధితులను భారతదేశం ఎన్నటికీ మరచిపోదని ఆయన పేర్కొన్నారు.

***ఆస్ట్రేలియా హైకమిషనర్: ఫిలిప్ గ్రీన్***

ఆస్ట్రేలియా అన్నిరకాల ఉగ్రవాదానికి వ్యతిరేకమని ఫిలిప్ గ్రీన్ స్పష్టం చేశారు. ఈ కష్టకాలంలో ఆస్ట్రేలియా తన భారతీయ మిత్రుల పక్కన నిలబడుతుందని ధైర్యం చెప్పారు.

***దక్షిణ కొరియా ప్రతినిధి: క్యుంగ్‌హూన్ కిమ్***

కొరియా ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధి కిమ్ మాట్లాడుతూ, ఉగ్రవాదానికి ఆర్థిక సహాయం అందించే వారిని, ప్లాన్ చేసే వారిని వెంటనే న్యాయస్థానం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. 'ఇండియా-ఆర్‌ఓకె' భాగస్వామ్యం ద్వారా ఉగ్రవాద సురక్షిత స్థావరాలను నిర్మూలిస్తామని తెలిపారు.



# కాల్పుల విరమణ మరోసారి పొడిగింపు: ట్రంప్



అమెరికా: ఇరాన్-అమెరికా మధ్య మరోసారి కాల్పుల విరమణ పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ముగింపు దశకు చేరుకోవడంతో కొన్ని గంటల ముందు ఆయన ఈ ప్రకటన చేశారు. బుధవారంతో ఇరు దేశాల మధ్య గతంలో ప్రకటించిన రెండు వారాల గడువు కాల్పుల విరమణ ఒప్పందం ముగియనున్న ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగిసిన తర్వాత ఇరాన్‌తో యుద్ధానికి సిద్ధమవుతామని ప్రకటించారు. మళ్లీ 'కాల్పుల విరమణ గడువు ముగిసేలోగా ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌తో తిరిగి యుద్ధానికి వెళ్లడానికి మేం సిద్ధంగా ఉన్నాం' అని ట్రంప్ ప్రకటించారు. మంగళ వారం ఇస్లామాబాద్‌లో ఇరాన్, అమెరికా ప్రతినిధుల మధ్య రెండో దఫా శాంతి చర్చలు జరగాల్సి ఉంది. అయితే బెదిరింపుల నీడలో నూ అమెరికా నావికా దిగ్బంధనం కొనసాగుతున్న నేపథ్యంలోనూ చర్చలు జరపబోమని టెహ్రాన్ స్పష్టం చేసింది. ముందుగా అమెరి కా తన చర్యలను ఆపాలని డిమాండ్ చేసింది. కాగా, ఇరాన్‌తో తమతో శాంతి ఒప్పందం కుదుర్చుకునే వరకు నౌకా దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. డీల్ ద్వారానే శాంతి, భద్రత, రక్షణ చేకూరుతాయని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ కోసం మంచి డీల్ సిద్ధం చేస్తున్నామని, తమ డీల్ చూసి ప్రపంచమే గర్వపడుతుందని అన్నారు. ఇరాన్ పోర్టుల దిగ్బంధనం అమెరికా సాధించిన విజయమని పేర్కొన్నారు.

# కంటైనర్ నౌకపై ఇరాన్ ఐఆర్‌జీసీ దాడి




ఒమన్: పశ్చిమాసియాలో సముద్ర భద్రతపై ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇవాళ ఒమన్‌కు ఈశాన్యంగా 15 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న ఒక కంటైనర్ నౌకపై ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ దాడికి పాల్పడింది.ఈ ఘటనలో నౌక బ్రిడ్జ్ భాగం తీవ్రంగా దెబ్బతిన్నట్లు సమాచారం. యూకే ఎంటీవో నివేదిక ప్రకారం ఒక ఐఆర్‌జీసీ గన్‌బోట్ కంటైనర్ నౌకను సమీపించింది. సాధారణంగా అనుసరించే రేడియో హెచ్చరికలు ఏవీ జారీ చేయకుండానే, సదరు గన్‌బోట్ నేరుగా నౌకపై కాల్పులు ప్రారం భించింది. ఈ దాడిలో నౌక పైభాగం (బ్రిడ్జ్) భారీగా దెబ్బతిన్నప్పటికీ, నౌకలో మంటలు చెలరేగలేదు. అదృష్టవశాత్తూ, నౌకలోని సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నారని నౌక కెప్టెన్ (మాస్టర్) నివేదించారు.అమెరికా విధిస్తున్న నౌకాదళ దిగ్బంధం..కాల్పుల విరమణ నిబంధనలను ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ ఇరాన్ ఇటీవల హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. ఏప్రిల్ 20న ఇరాన్ వాణిజ్య నౌకపై దాడి జరిగిన నేపథ్యంలో అమెరికా యుద్ధనౌకలపైకి ఇరాన్ డ్రోన్‌లను ప్రయోగించింది. దీనికి కొనసాగింపుగానే తాజా దాడులు జరుగుతున్నట్లు భావిస్తున్నారు. కాగా, అమెరికా 'సముద్ర చౌర్యానికి' పాల్పడుతోందని ఇరాన్ సైనిక ప్రధాన కార్యాలయం ఆరోపించింది. ముఖ్యంగా ఇరాన్ నౌక 'టూస్కా'ను అమెరికా అడ్డుకోవడంతో ఈ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ ప్రాంతంలో సముద్ర భద్రత క్లిష్టంగా మారడంతో ప్రయాణించే అన్ని నౌకలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని యూకేఎంటీవో సూచించింది. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే నివేదించాలని కోరింది.

# ఉద్రిక్తతలకు చైనా మరింత ఆజ్యం

## అక్కడి నుంచే నౌక వచ్చింది

### రిపబ్లికన్ పార్టీ సభ్యురాలి వ్యాఖ్యలు

అమెరికా: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇరాన్-అమెరికా, ఇజ్రా యెల్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇరాన్‌కు చైనా రహస్యంగా సాయమందిస్తున్నట్లు ఇప్పటికే అనేక కథనాలు వెలువడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ పార్టీ సభ్యురాలు, భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సంచలన వ్యాఖ్యలు చేశారు. హోర్ముజ్ జలసంధిని అమెరికా దిగ్బంధనం చేశాక.. యూఎస్ నౌకాదళం స్వాధీనం చేసుకున్న నౌక ఒకటి చైనా నుంచి వచ్చిం దని.. అందులో క్షిపణి తయారీకి వినియోగించే రసాయనాలున్నాయని ఆమె పేర్కొన్నారు. కాగా.. దిగ్బంధనం అనంతరం అమెరికా నౌకాదళం హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ జెండాతో ప్రయాణిస్తున్న 'టౌస్కా' అనే ఓ కంటైనర్ నౌకను స్వాధీనం చేసుకుంది.

అది ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ షిప్పింగ్ లైన్స్‌కు చెందినది.ఇరాన్ తయారు చేసే క్షిపణు లకు కావల్సిన వస్తువులను సరఫరా చేస్తుందనే ఆరోపణలతో 2019లోనే వీటిపై ఆంక్షలు విధించింది అమెరికా. ఈ క్రమంలో ఇదే నౌక చైనా నుంచి ఇరాన్‌కు క్షిపణుల తయారీకి అవసరమైన కెమికల్స్‌ను తీసుకెళ్తోందని నిక్కీ హేలీ ఆరోపిం చారు. ఈ నౌకలను ఆపాలన్న అమెరికా ఆదేశాలను ఇరాన్ పెడచెవిన పెట్టిందని ఆమె వ్యాఖ్యానించారు. దీంతో యుద్ధంలో ఇరాన్‌కు చైనా సాయమందిస్తోందనే విషయం బహిర్గతమైందని, అది విస్మరించలేని వాస్తవమని నిక్కీ చెప్పుకొచ్చారు. నిక్కీ వ్యాఖ్యలు నిజమైతే.. చైనా అడ్డంగా బుక్కైనట్టే! దీంతో ఇరాన్‌తో పాటు చైనాను కూడా అమెరికా టార్గెట్ చేసే అవకాశముందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### స్పందించిన ఇరాన్.. అది సాయుధ దోపిడీ

ఇదిలా ఉండగా నిక్కీ ఆరోపణలపై ఇరాన్ గట్టిగా స్పందించింది. నౌక విషయంలో అమెరికా చర్యను సాయుధ దోపిడీగా అభివర్ణిం చింది. ఆ నౌక చైనా నుంచి ప్రయాణిస్తోందని ఇరాన్ సైన్యం పేర్కొంది. ఆ సమయంలో అమెరికా బలగాలను ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నప్పటికీ.. నౌకలో సిబ్బంది కుటుంబ సభ్యులు ఉన్నందున తక్షణమే ప్రతిస్పందించలేక పోయామంది. ఏది ఏమైనా.. 'టౌస్కా' నౌక స్వాధీనం అమెరికా-ఇరాన్-చైనాల మధ్య ఉద్రిక్తతలకు మరింత ఆజ్యం పోసినట్లయింది. దీంతో చైనా-అమెరికా సంబంధాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశముంది. అమెరికా ఆంక్షలు కఠినతరం కావడం సహా.. చైనాపై మరిన్ని ఆంక్షలు విధించే ఛాన్స్ ఉన్నట్టు తెలుస్తోంది. ఇది ఇరుదేశాల మధ్య ఉన్న వాణిజ్య యుద్ధాన్ని మరింత కఠినతరం చేయనున్నట్టు సమాచారం.



# ఇరాన్‌తో చర్చలు ఇప్పట్లో లేనట్టేనా..

### పాక్ పర్యటనపై వైట్‌హౌస్ కీలక ప్రకటన

అమెరికా: అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, పాకిస్థాన్ పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ ప్రకటించింది. చర్చలకు సంబంధించి ఇరాన్ నుంచి స్పష్టమైన సమాచారం లేకపోవడంతోనే ఈపరిణామం చోటు చేసుకుంది.కాగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్..ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం గడువును పొడిగించిన సంగతి తెలిసిందే.కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగియడానికి ముందేశాంతి చర్చల కోసం వాన్స్ బృందం పాకిస్థాన్‌లో సమావేశం నిర్వహించాల్సి ఉంది. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు జేడీ వాన్స్ బృందం సిద్ధమైంది. అయితే తమ నౌకా రవాణాపై విధించిన దిగ్బంధనాన్ని ఎత్తి వేస్తేనే చర్చలకు వస్తామని ఇరాన్ స్పష్టం చేసింది.ఈక్రమంలో జేడీ వాన్స్ బృందం పాక్ పర్యటన వాయిదా పడింది. అయితే ఈ పర్యటన పూర్తిగా రద్దుకాలేదని, వాయిదా పడిందని వైట్ హౌస్ వర్గాలు తెలిపాయి. ట్రంప్ ప్రకటించిన కాల్పుల విరమణ పొడిగింపు కారణంగా తక్షణ చర్చల అవసరం తగ్గింది. కాగా, ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించినప్పటికీ, హోర్ముజ్ వద్ద తమ దిగ్బంధనం మాత్రం కొనసాగుతుందని ట్రంప్ తెలిపారు.



# భారతీయ వీసా దరఖాస్తుదారులకు గుడ్‌న్యూస్

### ప్రాసెసింగ్ సమయం తగ్గిస్తూ కెనడా నిర్ణయం




కెనడా: కెనడా వెళ్లాలనుకునే భారతీయులకు శుభవార్త. తాజాగా కెనడా ప్రభుత్వం తాత్కాలిక నివాస దరఖాస్తులతోపాటు విజిటర్స్ వీసా, స్టడీ పర్మిట్స్, సూపర్ వీసా ప్రాసెసింగ్ సమయాన్ని తగ్గించింది. వీసా ప్రాసెసింగ్ సమయాన్ని వేగవంతం చేయడంతో భారతీయ అభ్యర్థులకు వీసా త్వరగా లభిస్తోంది. ఈ మేరకు కెనడా ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ తాజాగా వివరాలు వెల్లడిం చింది. విజిటర్ వీసాల ప్రాసెసింగ్‌ను 37రోజుల నుంచి 23రోజులకు, స్టడీ పర్మిట్ వీసాను 4 వారాల నుంచి 3వారాల వరకు, సూపర్ వీసా ప్రాసెసింగ్‌ను 202రోజుల నుంచి 182రోజులకు తగ్గించింది.ప్రత్యేకంగా భారతీయ దరఖాస్తుదారులకు వెయిటింగ్ టైమ్ గణనీయంగా తగ్గింది. ఇతర దేశాలతో పోలిస్తే వేగంగా వీసా ప్రాసెసింగ్ జరగనుంది. తాత్కాలిక వీసా కేటగిరిల్లో మెరుగుదలను ఈ గణాంకాలు వెల్లడించాయి. దరఖాస్తుల సంఖ్య, రకం, పని భారాన్ని బట్టి ఈ ప్రాసెసింగ్ సమయంలో మార్పులు ఉంటాయని కెనడా అధికారులు వెల్లడించారు.

# ట్రంప్ సుంకాలు.. తిరిగి చెల్లింపులు!

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వసూలు చేసిన సుంకాల తిరిగి చెల్లింపు ప్రకి్రయ ప్రారంభమైంది. ఆయన విధించిన సుంకాలు చెల్లవని, అవి రాజ్యాంగ విరుద్ధమని అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో వివిధ సంస్థల నుంచి వసూలు చేసిన సుంకాల సొమ్మును తిరిగి చెల్లించే ప్రక్రియను మొదలుపెట్టారు. అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) విభాగం ఇందుకోసం కొత్తగా ఆన్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. సోమవారం ఉదయం నుంచి దిగుమతిదారులు, వారి బ్రోకర్లు రిఫండ్లకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చు. అమెరికా చరిత్రలో ఇది అతిపెద్ద రిఫండ్ ప్రక్రియగా నిలవనుంది. గత ఏడాది ట్రంప్ వివిధ దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. అయితే, 1977 నాటి అత్యవసర అధికారాల చట్టం కింద ట్రంప్ ఈ సుంకాలను విధించడం రాజ్యాంగ విరుద్ధమని ఈ ఏడాది ఫిబ్రవరి 20న సుప్రీంకోర్టు 6-3మెజారిటీతో తీర్పు ఇచ్చింది.పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉంటుందని స్పష్టం చేసింది. సుంకాలు చెల్లుబాటు కాకపోవడంతో ఆ మొత్తం రిఫండ్ చేయాలని కోర్టు ఆదేశించింది. సుంకాలను చెల్లించిన వ్యాపార సంస్థలు, దిగుమతిదారులు ఈ రిఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల అనంతరం 3.30 లక్షల మంది దిగుమతిదారులు దాదాపు 166 బిలియన్ డాలర్లను సుంకాల రూపంలో చెల్లించారు. ఇందులో 56,497 మంది దిగుమతిదారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారికి వడ్డీతో కలిపి సుమారు 127 బిలియన్ డాలర్లు ప్రస్తుతం వాపసు ఇవ్వడానికి ట్రంప్ సర్కారు సిద్ధమవుతోంది.

# అభిషేక్ శర్మ వీరవిహారం

## రోహిత్ రికార్డు బద్దలు... కోహ్లీ సరసన స్టార్ ఓపెనర్



సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ తన కెరీర్‌లో చిరస్మరణీయమైన ఇన్నింగ్స్‌తో చరిత్ర సృష్టించాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 68 బంతుల్లోనే 135 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 10 సిక్సర్లతో ఢిల్లీ బౌలర్లను చెడుగుడు ఆడుకున్నాడు. ఈ భారీ సెంచరీతో అభిషేక్ టీ20 క్రికెట్‌లో ఒకేసారి ఇద్దరు దిగ్గజాల రికార్డులను టచ్ చేశాడు. ఈ విధ్వంసకర ఆటతో సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 242 పరుగుల భారీ స్కోరు సాధించడమే కాకుండా ఢిల్లీపై ఘన విజయం సాధించింది. అభిషేక్ శర్మ ఈ సెంచరీతో టీ20 ఫార్మాట్‌లో ఎనిమిది సెంచరీలు చేసిన రోహిత్ శర్మ రికార్డును అధిగమించాడు. యువ ఆటగాడు అయినప్పటికీ అత్యంత తక్కువ సమయంలోనే ఎక్కువ సెంచరీలు బాదిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్‌ను వెనక్కి నెట్టడం విశేషం. ముఖ్యంగా పవర్ ప్లేలో అభిషేక్ చూపిస్తున్న దూకుడు సన్‌రైజర్స్‌కు పెద్ద ఎసెట్‌గా మారింది. ఈ సీజన్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు బాదిన అభిషేక్, ఆరెంజ్ క్యాప్ రేసులో కూడా 323 పరుగులతో దూసుకెళ్తున్నాడు. అత్యధిక టీ20 సెంచరీలు చేసిన భారత ఆటగాడిగా ఇప్పటివరకు విరాట్ కోహ్లీ అగ్ర స్థానంలో ఉన్నాడు. తాజా సెంచరీతో అభిషేక్ శర్మ కూడా తన కెరీర్‌లో 9వ టీ20 సెంచరీ పూర్తి చేసుకుని కోహ్లీ చేసిన 9 సెంచరీల సరసన నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో ఇది 5వ అత్యధిక వ్యక్తిగత స్కోరుగా నమోదైంది. ఒకప్పుడు కోహ్లీ, రోహిత్ మాత్రమే సాధ్యం అనుకున్న రికార్డులను ఇప్పుడు ఈ యువ సంచలనం బద్దలుకొట్టడం చూస్తుంటే... భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సెట్ చేస్తాడు అంటున్నారు ఫ్యాన్స్.

# నిజమైన సైనికుడు ధోనీ



న్యూఢిల్లీ: టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీకి భారత సైన్యం 2011లో గౌరవ లెఫ్టినెంట్ కర్నల్ పదవి ఇచ్చింది. అయితే అప్పట్లో ఈ నిర్ణయంపై కొందరు ఉన్నతాధికారుల్లో తీవ్ర అసహనం ఉండేదని, అందులో తాను కూడా ఒకడినని రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ వినోద్ భాటియా తాజాగా ఒక పోడ్‌కాస్ట్‌లో సంచలన విషయాలను వెల్లడించారు. వినోద్ భాటియా మాట్లాడుతూ.. "అప్పట్లో ఆర్మీ చీఫ్ వీకే సింగ్ ధోనీకి ఈ గౌరవ హోదా ఇవ్వాలని నిర్ణయించినప్పుడు నేను కొంత సంకోచించాను. ఎందుకంటే 'మెరూన్ బెరెట్' అనేది పారాట్రూపర్లకు అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవం. ఒక సాధారణ సైనికుడు పారాట్రూపర్ కావాలంటే ఆరు నెలల కఠినమైన ప్రొబేషన్ పూర్తి చేయాలి. ఇందులో ఎంపిక రేటు కేవలం 20 శాతం మాత్రమే ఉంటుంది. అభ్యర్థి మనోస్థైర్యాన్ని పరీక్షించే అంతటి కఠినమైన శిక్షణ లేకుండా, ఒక సెలబ్రిటీకి నేరుగా ఆ మెరూన్ బెరెట్ ఇవ్వడం వల్ల పారాట్రూపర్ల విలువ తగ్గుతుందని నేను భయపడ్డాను." అని వినోద్ నిజాయితీగా అంగీకరించారు.

"ధోనీ కేవలం హోదా కోసం ఆ యూనిఫామ్ వేసుకోలేదు. ఆయన ఒక సాధారణ సైనికుడిలాగే తన విధులను నిర్వర్తించారు. శిక్షణ సమయంలో ధోనీ నాతో ఒక విషయం చెప్పారు.. తనకు 'ఎత్తు అంటే భయం' అని. కానీ దేశం కోసం ఆ భయాన్ని జయించి, ఆకాశం నుంచి ఐదుసార్లు పారాచూట్ జంప్స్ విజయవంతంగా పూర్తి చేసి 'పారా వింగ్' చిహ్నాన్ని సంపాదించుకున్నారు." అని భాటియా కొనియాడారు.

కేవలం స్టేడియంలోనే కాదు, దేశ సరిహద్దుల్లో కూడా ధోనీ తన సత్తా చాటారు. 2019లో జమ్మూ కశ్మీర్‌లోని తన యూనిట్‌తో కలిసి ధోనీ విధులు నిర్వర్తించారు. నియంత్రణ రేఖ వరకు ప్రయాణించి సామాన్య సైనికులతో కలిసి పహారా కాశారు. "ఆయన ప్రవర్తన, నడక, గౌరవం అచ్చం ఒక వృత్తిపరమైన సైనికుడిలాగే ఉంటాయి. ఆయన హృదయం ఒక సైనికుడిది. అందుకే ఆయన్ను చూసి నేను గర్వపడుతున్నాను" అంటూ వినోద్ భాటియా ముగించారు.

# హార్దిక్‌తో గొడవలా? ముకుల్ చౌదరిపై స్లెడ్జింగా?

## వైరల్ వార్తలపై కృనాల్ పాండ్యా క్లారిటీ



ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ సమయంలో హార్దిక్ ఔటైన తర్వాత కృనాల్ పాండ్య పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నాడు. అతడిని చూస్తూ హార్దిక్ డగౌట్కు వెళ్లడం సోషల్ మీడియాలో వీడియోలు వైరల్గా మారాయి. దీంతో వీరిద్దరి మధ్య విభేదాలు వచ్చాయని కొత్త చర్చకు తెర లేపింది. అయితే వాటిపై వస్తున్న వార్తలను కృనాల్ కొట్టిపడేశాడు. ఈ వీడియోను ఆర్సీబీ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. డానిష్ ఏ మిస్టర్ నాగ్స్ అడుగుతూ..."మీ ఇద్దరి బంధం బాగుంది కదా? లేకపోతే ఏదైనా గొడవా?" అని ప్రశ్నించారు. అంతా బాగుందని కృనాల్ సమాధానం ఇచ్చాడు. ఇక లక్‌నవూ యువ ఆటగాడు ముకుల్ చౌదరిని స్లెడ్జ్ చేశాడంటూ వస్తున్న ఆరోపణలపైనా కృనాల్ స్పందించాడు. "ఓ కుర్రాడిని నేను స్లెడ్జ్ చేసినట్లు బయట నుంచి చాలా మంది విమర్శిస్తున్నారు. నేను అతడికి బౌలింగ్ చేశా. తొలి బంతికే ప్యాడ్స్ తాకిన వెంటనే ఔట్ కోసం అప్పీలు చేశా. ఆ తర్వాత.. 'ముకుల్ నువ్వు కుర్రాడివి. నా బౌలింగ్లో నువ్వు సిక్సు కొట్టగలవు. అయితే లాంగాఫ్ లేదా లాంగాన్ మీదుగా స్టాండ్స్‌కి పంపించు' అని మాత్రమే అన్నా. నేనెక్కడా స్లెడ్జింగ్ చేయలేదు. అతడు కూడా నవ్వేశాడు. అదంతా సరదాగా అన్నదే. నా స్టైల్ను చూసి.. నేను చాలా సీరియస్‌గా ఉంటానని, నాకు కోపమెక్కువని అనుకుంటారు. కానీ, నేను అలా ఉండను" అని కృనాల్ వెల్లడించాడు.

# శివ నర్వాల్ పసిడి గురి




కైరో: జూనియర్ షూటింగ్ వరల్డ్ కప్‌లో తొలిరోజు భారత షూటర్లు మూడు పతకాలతో మెరిశారు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో శివ నర్వాల్ స్వర్ణం సాధించగా చిరాగ్ శర్మ కాంస్యం దక్కించుకున్నాడు. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో పనా ఖుగ్రా రజతం కొల్లగొట్టింది.

# కోహ్లీ లాంటోడే కావాలి

## 'బిగ్ బాస్' బ్యూటీ సంచలన కామెంట్స్

టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌తో తాను డేటింగ్ చేస్తున్నట్టు వచ్చిన వార్తలపై బిగ్ బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ ప్రెజెంటర్ షెఫాలీ బగ్గా తీవ్రంగా స్పందించింది. ఇలాంటి వార్తలతో తాను విసిగిపోయానని ఆమె అసహనం వ్యక్తం చేసింది. ఒక చిన్నపాటి పార్టీలో కలిసి డిన్నర్ చేసినంత మాత్రాన డేటింగ్అంటూ ప్రచారాం చేస్తారా? అంటూ షెఫాలీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే సమయంలో కోహ్లీ పేరు ప్రస్తావిస్తూ షెఫాలీ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... 'చాహల్‌తో డిన్నర్ చేసిన విషయం మీరు అడుగుతారని నాకు తెలుసు. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలని నాకు అస్సలు లేదు. ఎందుకుంటే.. ఇలాంటి వార్తలు విని విసుగొచ్చింది. వాస్తవం ఏంటో నాకు, నా ఆత్మీయులకు తెలుసు. నాకు క్రికెటర్లతో డేటింగ్‌చేసే ఉద్దేశం లేదు. స్పోర్ట్స్ ప్రజెంటర్ అనేది నా వృత్తి. నా ప్రొఫెషన్, వ్యక్తిగత జీవితాన్ని కలిపే ఉద్దేశం అస్సలు లేదు. అందుకే క్రికెటర్లతో డేటింగ్ చేసే ఆలోచన నాకు లేదు' అని ఆమె పేర్కొంది.

'నేను విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీలకు అభిమానిని. వాళ్లకి పెళ్లైపోయింది.ఇక మిగిలినవాళ్లు బహుశా నాకంటే చిన్నవాళ్లు.పెళ్లి విషయంలో నాకు విరాట్ కోహ్లీ లాంటి భాగస్వామి కావాలి. అతను ఎంత





బిజీగా ఉన్నా అనుష్కపట్ల చూపించే ప్రేమ, అంకిత భావం, ఆరాధన నాకు బాగా నచ్చింది. నాకు వచ్చే భాగస్వామి కూడా కోహ్లీలా నాతో ఉన్నప్పుడు పూర్తిగా నాకే సమయం కేటాయించాలి. నా పార్ట్‌నర్‌కు లగ్జరీల కంటే ప్రేమించే మనసు, నన్ను జాగ్రత్తగా చేసుకునే గుణం ఉంటే చాలు. ప్రస్తుతానికి ప్రేమ, పెళ్లి లాంటి విషయాల కంటే నా కెరీర్‌కే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాను' అని షెఫాలీ తెలిపింది.

చైతన్య రథం
సినిమా
గురువారం 23 ఏప్రిల్ 2026 X


# పెద్ది క్లైమాక్స్ షూట్

## జూన్ రిలీజ్‌కు మెగా పవర్ స్టార్ సిద్ధం!



హైదరాబాద్: మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం 'పెద్ది' తుది దశకు చేరుకుంది. స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ మరో ఆరు రోజుల్లో పూర్తి కానుందని మేకర్స్ అధికారికంగా వెల్లడించారు.

ప్రస్తుతం చిత్ర బృందం చిత్రీకరణతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా సమాంతరంగా పూర్తి చేస్తోంది. తాజాగా షూటింగ్ సెట్స్ నుంచి విడుదలైన స్టిల్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా దర్శకుడు బుచ్చిబాబు సానాతో రామ్‌చరణ్ కలిసి ఉన్న ఫొటోలు సినిమాలోని పాజిటివ్ ఎనర్జీని ప్రతిబింబిస్తున్నాయి. ఈ చిత్రంలో రామ్‌చరణ్ మునుపెన్నడూ లేని విధంగా ఒక మాస్, ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. లాంగ్ హెయిర్, గడ్డం పాత్రలో ఇంటెన్సిటీని పెంచేలా ఉన్న చరణ్ రగ్గడ్ లుక్ ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తోంది. విడుదలైన రెండు గ్లింప్స్‌లలో చరణ్ చూపించిన వైవిధ్యం సినిమాపై అంచనాలను స్కై-హైకి తీసుకెళ్లాయి.

ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన స్వరాలు ఇప్పటికే చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. విడుదలైన రెండు పాటలు సంగీత ప్రియులను ఉర్రూతలూగిస్తున్నాయి. ఆర్.రత్నవేలు విజువల్స్, నవీన్ నూలి ఎడిటింగ్ ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలవనున్నాయి. అత్యున్నత నిర్మాణ విలువల కోసం ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా మేకర్స్ ఈ చిత్రాన్ని జూన్ నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. రామ్‌చరణ్ కెరీర్‌లోనే ఇది ఒక భారీ కమర్షియల్ హిట్‌గా నిలుస్తుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.

# 'మెగా' ఆశీస్సుల కోసం...

**బెల్లంకొండ వారబ్బాయి కళ్యాణ వైభోగం: ఏప్రిల్ 29న తిరుమలలో పెళ్లి!**



హైదరాబాద్: టాలీవుడ్ యంగ్ అండ్ డైనమిక్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఒక ఇంటివాడు కాబోతున్నారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త కుమార్తె కావ్యరెడ్డితో ఆయన వివాహం ఈనెల 29న అత్యంత వైభవంగా జరగనుంది. దీనికి సంబంధించి ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. కాగా సాయి శ్రీనివాస్ తన కాబోయే భార్య కావ్యతో కలిసి మెగాస్టార్ చిరంజీవి నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా చిరంజీవి నూతన జంటతో సరదాగా గడిపి ఆశీస్సులు అందజేశారు. మరోవైపు పెళ్లి పనుల మధ్యలోనే సాయి శ్రీనివాస్ తన వృత్తిపరమైన బాధ్యతలను కూడా వేగంగా పూర్తి చేస్తున్నారు. సాగర్ కె చంద్ర దర్శకత్వంలో రాబోతున్న 'టైసన్ నాయుడు' టీజర్ ఇప్పటికే సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'హైందవ' చిత్రం కూడా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. సాయి శ్రీనివాస్-కావ్య రెడ్డి జోడీ చూడముచ్చటగా ఉందంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. వీరిద్దరి కొత్త ప్రయాణం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిద్దాం.

# నన్ను క్షమించండి

## నకిలీ మీసంపై అక్షయ్‌కుమార్ స్పందన

ముంబై: బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ తన గత చిత్రం 'సామ్రాట్ పృథ్వీరాజ్' (2022)లోని తన లుక్‌పై వస్తున్న విమర్శలపై స్పందించారు. ఈ చిత్రంలో అక్షయ్ వాడిన నకిలీ మీసం సహజంగా లేదని, అది పాత్రకు సెట్ కాలేదని నెటిజన్లతో పాటు నటుడు ముఖేష్ ఖన్నా కూడా విమర్శించారు. "నేను ఒకే సమయంలో అనేక ప్రాజెక్టులు చేస్తుంటాను. పృథ్వీరాజ్ చౌహాన్ పాత్రకోసం ప్రత్యేకమైన మీసంపెంచడం నాకుసాధ్యం కాలేదు... అందుకే నకిలీ మీసం వాడాను. అది ప్రేక్షకులకు నచ్చలేదు. ఈ విషయంలో నన్ను క్షమించండి" అంటూ అక్షయ్ బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. అదే సమయంలో అక్షయ్ కుమార్‌కు సంబంధించిన మరో ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతోంది. కార్తికేయ-2 ఫేమ్ దర్శకుడు చందు మొండేటి దర్శకత్వంలో అక్షయ్‌కుమార్, రానా దగ్గుబాటి కలిసి ఒక భారీ పాన్ ఇండియా సినిమా చేయనున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ నిర్మించనున్నారని... ఇది ఉజ్జయిని నేపథ్యంలో సాగే కథ అని తెలుస్తోంది.



# గోదారి గట్టుపైన...



యంగ్ హీరో సుమంత్ ప్రభాస్... రూరల్ లవ్, ఫ్యామిలీ డ్రామా 'గోదారి గట్టుపైన'తో అలరించబోతున్నారు. సుభాష్‌చంద్ర దర్శకత్వంలో రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించింది. నిధి ప్రదీప్ ఈ చిత్రంలో కథానాయికగా నటించగా జగపతిబాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. టీజర్, సాంగ్స్‌కు ఇప్పటికే అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ 'గోదారి గట్టుపైన' నుంచి 'నేను నా పల్లెటూరు' పాటను విడుదల చేశారు. దాన్ని వినగానే అందమైన పల్లె జ్ఞాపకాల్లోకి తీసుకెళ్తుంది. నాగ వంశీకృష్ణ స్వరపరిచిన ఈ మెలోడీ పల్లెటూరి మట్టి వాసన, గోదావరి తీరాల అందాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది.రామజోగయ్య శాస్త్రి రాసిన పదాలు పల్లెటూరి ఆత్మని హత్తుకునేలా చూపిస్తున్నాయి. ఎంఎల్ఆర్ కార్తికేయ వోకల్స్ ఈ పాటకు మరింత ప్రాణం పోసింది. ఈ సాంగ్‌లో సుమంత్ ప్రభాస్ తన ఫ్రెండ్స్‌తో గడిపే సరదా క్షణాలని, పల్లెటూరి సింపుల్ లైఫ్‌ను ఎంతో సహజంగా చూపించారు. ఆ సన్నివేశాలు అందరికీ కనెక్ట్ అవుతున్నాయి. ఈ పాట విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో ఇన్‌స్టంట్ హిట్టయి అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రం మే 8న వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది.

# "గేదెల రాజు" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్

రఘు కుంచె టైటిల్ పాత్ర పోషిస్తున్న చిత్రం 'గేదెల రాజు'. కాకినాడ తాలుకా సినిమా ట్యాగ్‌లైన్. రఘుతో పాటు రామచంద్రం పుణ్యమూర్తుల, వికాస్, టీనా శ్వావ్య, మౌనిక, రవి చిన్నిబిల్లి తదితరులు నటించిన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు విడుదలై మంచి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మోటూరి టాకీస్ పతాకంపై రఘు కుంచె సమర్పిస్తున్న ఈ చిత్రానికి చైతన్య మోటూరి దర్శకత్వం వహించారు. వాణి రవి కుమార్ మోటూరి నిర్మిస్తున్నారు.ఈ సినిమా ఈనెల 24న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ దర్శకులు వీవీ వినాయక్, వీఎన్ ఆదిత్య, నిర్మాత, రైటర్ కోన వెంకట్ పాల్గొన్నారు.






# శ్రీలీల... అనార్కలీ!

టాలీవుడ్ హ్యాపెనింగ్ బ్యూటీ శ్రీలీల గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించిన శ్రీలీల ఓ వైపు సినిమాలు చేస్తూనే, మరోవైపు చదువు పూర్తి చేసింది. వీటితో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు తన రెగ్యులర్ అప్డేట్స్‌ను ఫ్యాన్స్‌కు షేర్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగానే తాజాగా శ్రీలీల బేజ్ కలర్ అనార్కలీ డ్రెస్‌లో మెరిసింది. సిల్క్ ఫ్యాబ్రిక్‌తో చేసినీ డ్రెస్‌పై ఉన్న వర్క్ చాలా ఎలిగెంట్‌గా ఉండగా ఆమె అందాన్ని రెట్టింపు చేసింది. ఈ ఫొటోలు చూసి నెటిజన్లు వాటికి లైకులు కొడుతూ, నెట్టింట వైరల్ చేస్తున్నారు.